బనశంకరి: బెంగళూరులోని ఓ హోటల్‌లో విదేశీ మహిళ హత్యకు గురయ్యారు. శేషాద్రిపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం రాత్రి వెలుగుచూసింది. ఉజ్బెకిస్తాన్‌కు చెందిన జరీనా (37) వ్యాపార వీసాపై నాలుగు రోజుల క్రితం బెంగళూరుకు వచ్చారు. బుధవారం మధ్యాహ్నం శేషాద్రిపురంలో ఓ హోటల్ రెండో అంతస్తు గదిలో బస చేశారు. బుధవారం రాత్రి 10:30 గంటలైనా ఆమె బయటకు రాలేదు. అనుమానం వచ్చిన హోటల్ సిబ్బంది మాస్టర్ కీ ద్వారా తెలుపు తెరిచారు. లోపల చూడగా జరీనా విగతజీవిగా కనిపించారు. వారిచ్చిన సమాచారంతో పోలీసులు ఆధారాలు సేకరించి, సీసీ ఫుటేజీ, సెల్ కాల్‌డేటా ఆధారంగా దర్యాప్తు చేపట్టారు. ఎవరో గొంతు నులిమి చంపి ఉంటారని అనుమానం వ్యక్తం చేశారు.

యుద్ధ ట్యాంక్‌ను నడిపిన కిమ్

సియోల్: ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జొంగ్ ఉన్ స్వయంగా ట్యాంకును నడిపారు. బుధవారం ఆయన దేశ సైనిక దళాల శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించారు. యుద్ధానికి సిద్ధం అయ్యేందుకు పెద్ద ప్రయత్నాలు చేయాలని సేనలకు పిలుపునిచ్చారు. అధికార వార్తా సంస్థ(కేసీఎన్ఏ) గురువారం ఈ విషయం వెల్లడించింది. పొరుగుదేశం దక్షిణ కొరియా, అమెరికా 11 రోజులుగా కొనసాగిస్తున్న భారీ సైనిక విన్యాసాలు గురువారంతో ముగియనున్నాయి. అందుకు బదులుగా అన్నట్లు కిమ్ యుద్ధ ట్యాంకుల పోరాట సన్నద్ధతను పరిశీలించారు.

అమెరికాలోకి అక్రమంగా ప్రవేశిస్తూ.. పట్టుబడ్డ భారతీయులు

వాషింగ్టన్: కెనడా నుంచి అమెరికాలోకి అక్రమంగా ప్రవేశించేందుకు ప్రయత్నించిన ముగ్గురు భారతీయులు సహా నలుగురు అక్కడి అధికారులకు పట్టుబడ్డారు. కెనడాలో గూడ్స్ రైలెక్కిన వీరు ఈ నెల 12న సరిహద్దులు దాటాక బఫెలో నగరంలోని ఇంటర్నేషనల్ రైల్‌రోడ్ బ్రిడ్జి వద్ద కదులుతున్న రైలు నుంచి కిందికి దూకారు. ఆ క్రమంలో నలుగురిలో ఒక మహిళ గాయపడింది. ఆమెతోపాటు మిగతా ముగ్గురినీ అనంతరం సరిహద్దు గస్తీ సిబ్బంది పట్టుకున్నారు. వీరు ఎలాంటి పత్రాలు లేని అమెరికాయేతర పౌరులని చెప్పారు. ఇందులో మహిళ, మరో ఇద్దరు వ్యక్తులు భారతీయ పౌరులు కాగా, నాలుగో వ్యక్తిని డొమినికల్ రిపబ్లిక్ దేశస్థుడిగా గుర్తించామన్నారు.

ఎమ్మెల్సీలుగా నితీశ్, రబ్డీ దేవి ఏకగ్రీవం

పట్నా: బిహార్ శాసనమండలి సభ్యులుగా సీఎం నితీశ్ కుమార్, మాజీ సీఎం రబ్డీ దేవి సహా 10 మంది ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆర్జేడీకి చెందిన రబ్డీ దేవి శాసనమండలిలో ప్రతిపక్ష నేతగా ఉన్నారు. కేబినెట్ మంత్రి సంతోష్ సుమన్ కూడా మండలికి ఏకగ్రీవంగా ఎన్నికైన వారిలో ఉన్నారు. జేడీయూ చీఫ్ కూడా అయిన నితీశ్ కుమార్ గురువారం పార్టీ నాయకులతో శాసనమండలి సెక్రటేరియట్‌కు చేరుకుని ఎన్నిక ధ్రువీకరణ పత్రం అందుకున్నారు.

పంజాబ్‌లో 8 మందితో ఆప్ తొలి జాబితా

చండీగఢ్: రానున్న లోక్‌సభ ఎన్నికలకు గాను పంజాబ్‌కు సంబంధించి ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్) 8 మంది అభ్యర్థుల పేర్లతో కూడిన మొదటి జాబితాను గురువారం ప్రకటించింది. వీరిలో అయిదుగురు కేబినెట్ మంత్రులు కావడం గమనార్హం. ఇటీవలే కాంగ్రెస్ నుంచి ఆప్‌లో చేరిన మాజీ ఎమ్మెల్యే, పంజాబీ నటుడు బస్సీ పఠానా గుర్‌ప్రీత్ సింగ్ కూడా ఉన్నారు. ప్రతిపక్ష ఇండియా కూటమిలో ఆప్ భాగస్వామి అయినప్పటికీ పంజాబ్‌లో మాత్రం ఒంటరిగానే పోటీ చేస్తోంది. ప్రస్తుత లోక్‌సభలో పంజాబ్ నుంచి ఆప్‌కు 13 మంది సభ్యులున్నారు.

ఆస్పత్రిలో చేరిన ప్రతిభా పాటిల్

పుణె: మాజీ రాష్ట్రపతి ప్రతిభా పాటిల్(89) అనారోగ్యంతో ఆస్పత్రిలో చేరారు. జ్వరం, ఛాతీలో ఇన్ఫెక్షన్ కారణంగా ఆమె బుధవారం పుణెలోని భారతి ఆస్పత్రిలో చేరారు. ఆమె ఆరోగ్య నిలకడగా ఉందని ఆస్పత్రి వర్గాలు గురువారం వెల్లడించాయి. ఆమెకు చికిత్స అందిస్తున్నామని, వైద్య నిపుణులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారని తెలిపాయి. దేశ మొట్టమొదటి మహిళా రాష్ట్రపతిగా ప్రతిభా పాటిల్ 2007 నుంచి 2012 సంవత్సరాల మధ్య పనిచేశారు.

బీజేపీలో చేరిన పంజాబ్ మాజీ సీఎం భార్య

న్యూఢిల్లీ: పంజాబ్ మాజీ సీఎం అమరీందర్ సింగ్ భార్య, ఎంపీ ప్రణీత్ కౌర్ గురువారం బీజేపీలో చేరారు. పంజాబ్‌లోని పటియాలా స్థానం నుంచి నాలుగు పర్యాయాలు ఎంపీగా ఎన్నికైన ఆమె కేంద్ర మంత్రిగానూ పనిచేశారు. అమరీందర్ కాంగ్రెస్‌ను వీడి బీజేపీలో చేరాక.. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారంటూ ప్రణీత్ కౌర్‌ను గత ఏడాది ఫిబ్రవరిలో కాంగ్రెస్ పార్టీ సస్పెండ్ చేసింది. గురువారం ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో బీజేపీ నేతల సమక్షంలో ఆమె కాషాయ కండువా కప్పుకున్నారు. ప్రధాని మోదీ నాయకత్వం, పదేళ్లుగా మోదీ ప్రభుత్వం చేస్తున్న పనులు నచ్చి బీజేపీలో చేరినట్లు చెప్పుకున్నారు. బీజేపీలో చేరడం ఎంతో ఆనందంగా ఉందని మీడియాతో ప్రణీత్ కౌర్ అన్నారు.

శరద్ పవార్ పేరును వాడుకోరాదు

ఎన్సీపీ అజిత్ పవార్ వర్గానికి సుప్రీం నోటీసు

న్యూఢిల్లీ: ఎన్సీపీ వ్యవస్థాపకుడు శరద్ పవార్ పేరును, ఆయన ఫొటోలను రాజకీయ ప్రయోజనాల కోసం అజిత్ పవార్ వర్గం వాడుకోరాదని సుప్రీంకోర్టు పేర్కొంది. తనకున్న పలుకుబడిని ఎన్సీపీ అజిత్ పవార్ వర్గం దుర్వినియోగం చేస్తోందంటూ శరద్ పవార్ వేసిన పిటిషన్‌పై గురువారం అత్యున్నత న్యాయస్థానం విచారణ చేపట్టింది. శరద్ పవార్ తరఫున సీనియర్ లాయర్ అభిషేక్ సింఘ్వి చేసిన వాదనలపై స్పందించిన న్యాయస్థానం పైవిధంగా వ్యాఖ్యానించింది. వేరుగా ఉండాలనుకున్నప్పుడు సొంత గుర్తింపును మాత్రమే వాడుకోవాలని ధర్మాసనం అజిత్ పవార్ వర్గానికి స్పష్టం చేసింది. ఈ విషయమై తగు సమాధానం ఇవ్వాలని అజిత్ వర్గాన్ని ఆదేశిస్తూ తదుపరి విచారణను 19వ తేదీకి వాయిదా వేసింది.



ఈలి నానికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న సీఎం వైఎస్ జగన్

వైఎస్సార్‌సీపీలోకి టీడీపీ సీనియర్ నేత ఈలి నాని

సాక్షి, అమరావతి: పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెం టీడీపీ సీనియర్ నేత ఈలి నాని (ఈలి వెంకట మధుసూదనరావు) వైఎస్సార్‌సీపీలో చేరారు. తాడేపల్లిలోని సీఎం నివాసంలో గురువారం సీఎం జగన్ సమక్షంలో ఆయన పార్టీలో చేరారు. గతంలో ఈలి నాని ప్రజారాజ్యం పార్టీ నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2019లో టీడీపీ నుంచి పోటీ చేసి ఓటమి చెందారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రీజనల్ కోఆర్డినేటర్ పీవీ మిథున్ రెడ్డి పాల్గొన్నారు.

అధికారులపై టీడీపీ నేత కొల్లు దౌర్జన్యం

కృష్ణా జిల్లా మచిలీపట్నం తహశీల్దార్ కార్యాలయంలోకి చొరబాటు



రెవెన్యూ అధికారితో టీడీపీ నేత కొల్లు రవీంద్ర వాగ్వాదం

సాక్షి, మచిలీపట్నం: తెలుగుదేశం పార్టీ నేత, మాజీ మంత్రి కొల్లు రవీంద్ర గురువారం రాత్రి కృష్ణా జిల్లా మచిలీపట్నం తహశీల్దార్ కార్యాలయంలోకి చొరబడి రెవెన్యూ అధికారులపై దౌర్జన్యానికి దిగారు. పేదల ఇళ్ల పట్టాల పంపిణీకి సమయం లేకపోవడంతో తహశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ అధికారులు గురువారం రాత్రి కూడా పనిచేస్తున్నారు. వారు పేదల ఇళ్ల పట్టాల తయారీలో నిమగ్నమై ఉండగా రాత్రి 9:30 గంటల సమయంలో కొల్లు రవీంద్ర తన అనుచరులతో అక్కడికి చేరుకున్నారు. కార్యాలయంలోకి చొరబడ్డారు. రాత్రి వేళ రెవెన్యూ కార్యాలయంలో ఏదో చేస్తున్నారంటూ తహశీల్దార్, ఇతర అధికారులు, సిబ్బంది విధులకు ఆటంకం కలిగించారు. ఏం చేస్తున్నారంటూ వాగ్వాదానికి దిగారు. వారు చేస్తున్న పనిని ఫొటోలు, వీడియోలు తీయాలంటూ అరుపులు, కేకలతో గందరగోళం సృష్టించారు. నకిలీ పట్టాలు, కన్వేయన్స్ డీడ్‌లు తయారు చేస్తున్నారంటూ అధికారులపై దౌర్జన్యానికి దిగారు. వారి చేతుల్లోని ఫైళ్లు లాక్కొని పరిశీలించారు. కార్యాలయం ఆవరణలో నినాదాలు చేశారు.

కలెక్టర్ దృష్టికి కొల్లు దౌర్జన్యం

తహసీల్దార్ కార్యాలయంలోకి కొల్లు రవీంద్ర, ఆయన అనుచరుల చొరబాటు, అధికారుల విధులకు ఆటంకం కల్పించడంపై తహసీల్దార్ పి. సతీష్ జిల్లా కలెక్టర్ పి. రాజాబాబుకు ఫిర్యాదు చేశారు. దీనిపై ఆయన స్పందించి జాయింట్ కలెక్టర్‌ను విచారణకు ఆదేశించారు. దీనిపై జాయిట్ కలెక్టర్ విచారించి.. విధుల నిర్వహణ సక్రమంగానే ఉందని, సమయం తక్కువ ఉండటంవల్లే అధికారులు రాత్రి వరకు విధులు నిర్వర్తిస్తున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.ఈ మొత్తం వ్యవహారంపై గురువారం రాత్రి తహశీల్దార్ పి. సతీష్ ఓ ప్రకటన విడుదల చేశారు. తమ కార్యాలయ సిబ్బంది కొత్తగా వచ్చిన కన్వేయన్స్ డీడ్‌లు సచివాలయాలు, గ్రామాల వారీగా వేరు చేస్తుండగా కొల్లు రవీంద్ర 30 మందితో కార్యాలయంలోకి వచ్చారని, ఫోటోలు, వీడియోలు తీసి తన వివరణ కోరారని తెలిపారు. మచిలీపట్టణం మండలంలోని అర్బన్, రూరల్‌లో 18,119 నివాస స్థలాల ఎస్‌పీఐ కన్వేయన్స్ డీడ్‌లు ప్రింట్ చేశామని, ఇంకా 2,829 డీడ్‌లను పరిశీలన చేస్తున్నట్లు వివరించామని పేర్కొన్నారు.

నాలుగైదు సార్లుగా టీడీపీ ఓడిన సీట్లు బీజేపీకా!

- ఈ సీట్లపై పునరాలోచన జరగాలి
- బీజేపీ జాతీయ నాయకత్వానికి రాష్ట్ర నాయకుల లేఖ
- రాష్ట్ర పార్టీ ద్వారానే అధికారికంగా పంపిన నేతలు

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ గత నాలుగైదు విడతలుగా గెలవని సీట్లను చంద్రబాబు ఏరికోరి పొత్తులో బీజేపీకి కేటాయించారని బీజేపీ రాష్ట్ర నాయకులు కొందరు జాతీయ నాయకత్వానికి ఓ లేఖలో ఫిర్యాదు చేసినట్టు తెలిసింది. ప్రస్తుత రాష్ట్ర కార్యవర్గంలో కీలక స్థానాల్లో ఉన్న ఆ నాయకులు ఈ లేఖను రాష్ట్ర నాయకత్వం ద్వారానే అధికారికంగా జాతీయ నాయకత్వానికి చేరవేసినట్టు సమాచారం. ఇందుకోసం వారు రాష్ట్ర పార్టీ నాయకత్వంపై తీవ్ర ఒత్తిడి తెచ్చి మరీ లేఖను వారి ద్వారానే పంపినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. పొత్తుల ఖరారు అనంతరం రాష్ట్ర పార్టీలో పరిణామాలపై చర్చించేందుకు మొదటినుంచీ బీజేపీలో ఉన్న 20 మందికి పైగా నేతలు బుధవారం విజయవాడలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలోనే సమావేశమైన విషయం తెలిసిందే. ఈసారి పొత్తుల్లో సీట్ల ఎంపిక విధానం, వాటిలో బీజేపీ, టీడీపీ బలాబలాలు, గెలుపు అవకాశాలపై వారు చర్చించారు. చంద్రబాబు బీజేపీకి కేటాయించిన సీట్లన్నీ టీడీపీ పోటీ చేసినా గెలవలేనివని నిర్ధారణకొచ్చారు. ఆ సమావేశంలో పాల్గొనని మరికొందరు నాయకులు కూడా వారికి మద్దతు తెలపడంతో బుధవారం రాత్రే వారు ఓ లేఖ రూపొందించారు. తమ అభ్యంతరాలను రాష్ట్ర పార్టీ నాయకత్వం దృష్టికి తీసుకెళ్లి, తమ లేఖను అధికారికంగా కేంద్ర పార్టీకి పంపాలని గట్టిగా పట్టుబట్టారు. దీంతో గురువారం రాష్ట్ర నాయకత్వం ఆ నాయకుల అభ్యంతరాలను జాతీయ నాయకత్వం దృష్టికి తీసుకెళ్లినట్టు సమాచారం. ప్రస్తుత పొత్తుల్లో బీజేపీకి కేటాయించిన స్థానాలన్నింటిలో గత నాలుగైదు విడతలుగా టీడీపీ ఒక్కసారి కూడా గెలవని సీట్లేనని ఆ లేఖలో వారు వెల్లడించినట్లు తెలిసింది. ఆయా నియోజకవర్గాల వారీగా మూడు పార్టీల బలాబలాలు, ఇతర వివరాలను కూడా ఆ లేఖలో పేర్కొన్నట్లు తెలిసింది. బీజేపీకి కేటాయించిన పది సీట్లలోనూ రెండు (బద్వేలు, జమ్మలమడుగు) సీఎం వైఎస్ జగన్ సొంత జిల్లాలోనివేనని, వాటిలో ఏ ఇతర పార్టీ గెలవదని స్పష్టం చేసినట్లు తెలిసింది. బీజేపీ సంస్థాగతంగా కూడా బలంగా లేని బద్వేలును కేటాయించారని ఉదహరించినట్టు తెలిసింది. వీటన్నింటిపై సమగ్రంగా అధ్యయనం చేసి, సీట్ల ఎంపికపై పునరాలోచన చేయాలని జాతీయ పార్టీని కోరినట్లు సమాచారం.

కూటమి వస్తే 4% ముస్లిం రిజర్వేషన్లకు మంగళం

మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



షాదీమహల్‌ను ప్రారంభిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి

పుంగనూరు (చిత్తూరు జిల్లా): కేంద్ర మంత్రి అమిత్‌షా తెలంగాణ ఎన్నికల ప్రచారంలో ముస్లింల రిజర్వేషన్లు 4 శాతం తీసేస్తామన్నారని, కూటమి ప్రభుత్వం వస్తే ఆంధ్రాలోనూ రిజర్వేషన్లు తీసేసి ముస్లింలను తీవ్ర ఇబ్బందులు పెడతారని రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి స్పష్టం చేశారు. ముస్లింల భవిష్యత్తుకు రిజర్వేషన్లు ఎంతో అవసరమని.. సీఏఏను ఏపీలో అమలు చేసేది లేదని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అసెంబ్లీలో తీర్మానం చేయించారని మంత్రి గుర్తు చేశారు. గురువారం పట్టణంలో రూ.25 లక్షలతో నిర్మించిన అంజుమన్ షాదీమహల్‌ను చిత్తూరు ఎంపీ రెడ్డెప్పతో కలసి ప్రారంభించారు. మంత్రి ప్రసంగిస్తూ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముస్లింల కోసం 7 శాతం రిజర్వేషన్లు చేస్తే వాటిని చంద్రబాబు సుప్రీంకోర్టుకు తీసుకెళ్లి 4 శాతానికి తగ్గించారని మంత్రి వివరించారు. ముస్లింలపై చంద్రబాబు కపటప్రేమ చూపిస్తున్నాడని, ముస్లింలు దీనిని గమనించాలన్నారు. సీమ జిల్లాల మైనార్టీ సెల్ ఇన్‌చార్జి ఫకృద్దీన్‌షరీఫ్, మున్సిపల్ చైర్మన్ అలీమ్‌బాషా, అంజుమన్ కమిటీ అధ్యక్షుడు ఎంఎస్.సలీం, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శులు పోకల అశోక్‌కుమార్, బైరెడ్డిపల్లి కృష్ణమూర్తి, రెడ్డెప్ప, ఎన్‌ఆర్‌ఈజీఎస్ రాష్ట్ర కౌన్సిలర్ ముత్తంశెట్టి విశ్వనాథ్ పాల్గొన్నారు.

SECURITY PRINTING PRESS, HYDERABAD (TS)

(A unit of Security Printing and Minting Corporation of India ltd.)
Mini-Ratna Category-1 CPSE Wholly owned by Government of India
Mint Compound : Saifabad, Hyderabad - 500 063
Ph : (+) 91 - 40 - 23253606 Fax : (+) 91 - 40 - 23456687 email : spp.hyd@spmcil.com
Website: https://spphyderabad.spmcil.com

SPP/HR/Recruitment/2023-24/3441 Date: 15.03.2024

ADVERTISEMENT NO.01/2024

Security Printing Press, Hyderabad (A unit of SPMCIL) invites online applications from eligible candidates for filling up the various posts as per details given below:

Sl. No.	Name of the Post	Level	No. of Posts	Scale of Pay (IDA Pattern)	Reservation Status UR	EWS	SC	ST	OBC	Total	Horizontal Reservation PWD	EX-SM
1.	Supervisor (Printing)	S-1	02	₹ 27600 - 95910	1	-	-	1	-	02	-	-
2.	Supervisor (Tech Control)		05		2	1	-	1	1	05	-	-
3.	Supervisor (OL)	A-1	01		1	-	-	-	-	01	-	-
4.	Jr. Office Assistant	B-3	12	₹ 21540 - 77160	6	1	2	-	3	12	1	2
5.	Jr. Technician (Printing/Control)	W-1	68	₹ 18780 - 67390	34	6	7	3	18	68	5*	6
6.	Jr. Technician (Fitter)		03		2	-	-	-	1	03	-	-
7.	Jr. Technician (Welder)		01		1	-	-	-	-	01	-	-
8.	Jr. Technician (Electronics / Instrumentation)		03		2	-	-	1	-	03	-	-
9.	Fireman (RM)		01		1	-	-	-	-	01	-	-
									TOTAL	96		

(*)Out of 5 vacancies one Backlog vacancy in Printing & 2 backlog vacancies in Control

Important Dates:	
Opening of website link for applying Online application	15.03.2024 to 15.04.2024
Payment of fees in online mode	15.03.2024 to 15.04.2024
Tentative date of Online examination	May / June-2024

Note : For complete details including Qualification, reservation, relaxation in upper age limit, examination fee, selection process, how to apply online, general information & instructions and other details, please visit our website **https://spphyderabad.spmcil.com**.

Sd/-
Addl. General Manager
(HR) & Head of Office.
(For Chief General Manager)

ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ
19-13-65/ఎ, విద్యుత్ నిలయం, శ్రీనివాసపురం, తిరుపతి - 517 503

ఆంధ్రప్రదేశ్ మధ్య ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ
సంస్థ ప్రధాన కార్యాలయం, డాక్టర్ వై.ఎస్.ఆర్. విద్యుత్ సౌధ, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల పక్కన, ఐటిఐ రహదారి, విజయవాడ - 520 008

ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ
పి & టి కాలనీ, సీతమ్మధార, గురుద్వారా కూడలి పక్కన, విశాఖపట్నం - 530 013

బహిరంగ ప్రకటన

ఆర్థిక సంవత్సరం 2024-25 కొరకు రిటైల్ విద్యుత్ అమ్మకం మరియు క్రాస్ సబ్సిడి సర్‌చార్జ్ ధరలు

1) ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఎపిఎస్‌పిడిసిఎల్), ఆంధ్రప్రదేశ్ మధ్య ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఎపిసిపిడిసిఎల్) మరియు ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఎపిఈపిడిసిఎల్) ఒ.పి సంఖ్య 71, 72 మరియు 73లలో చేసిన సమగ్ర ఆదాయ ఆవశ్యకత, ధరలు మరియు సియస్‌యస్ ప్రతిపాదనల దాఖలు అనంతరము ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి ఆర్థిక సంవత్సరము 2024-25 కొరకు రిటైల్ విద్యుత్ అమ్మకము మరియు క్రాస్ సబ్సిడి సర్‌చార్జి ధరలను నిర్ణయించినది.

2) "కేటగిరి I (ఏ) గృహాలు - ఎల్.టి" మరియు "కేటగిరి V (ఏ) : వ్యవసాయ-ఎల్.టి"లకు విద్యుత్ చట్టం, 2003 యొక్క సెక్షన్ 65 క్రింద ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కట్టుబడిన రాయితీని పరిగణనలోకి తీసికొని మండలి ఆర్థిక సంవత్సరం 2024-25 కొరకు రిటైల్ విద్యుత్ అమ్మకం, క్రాస్ సబ్సిడి సర్‌చార్జ్ ధరలను నిర్ణయించింది.

3) ఆర్థిక సంవత్సరం 2024-25 కొరకు నిర్ణయించిన రిటైల్ విద్యుత్ అమ్మకం మరియు క్రాస్ సబ్సిడి సర్‌చార్జ్ ధరలు, మండలి మార్పు చేస్తే తప్ప, ఏప్రిల్ 1వ తారీఖు, 2024 మొదలుకొని ఆర్థిక సంవత్సరం 2024-25 అంతా అమలులో ఉంటాయి.

చైర్మన్ & మేనేజింగ్ డైరక్టర్
ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఎపిఎస్‌పిడిసిఎల్)

చైర్మన్ & మేనేజింగ్ డైరక్టర్
ఆంధ్రప్రదేశ్ మధ్య ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఎపిసిపిడిసిఎల్)

చైర్మన్ & మేనేజింగ్ డైరక్టర్
ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఎపిఈపిడిసిఎల్)

అనుబంధం-I
ఆర్థిక సంవత్సరం 2024-25 కొరకు రిటైల్ విద్యుత్ అమ్మకం ధరలు

కేటగిరి	వినియోగదారుని కేటగిరి	ఎల్ టి సరఫరా: స్థిర/డిమాండ్ చార్జీలు నెలకు (రూ. / హెచ్ పి లేక కెడబ్ల్యు)	ఎల్ టి సరఫరా: ఎనర్జీ చార్జీలు (రూ./యూనిట్)	బిల్లింగ్ యూనిట్	హెచ్ టి సరఫరా: స్థిర/డిమాండ్ చార్జీలు నెలకు (రూ./కెవిఏ)	ఎనర్జీ చార్జీలు (రూ./యూనిట్) 11 కెవి	33 కెవి	132 కెవి	220కెవి
I	గృహ వినియోగం								
	(ఏ) గృహోపకరణము (టెలిస్కోపిక్)								
	0-30	10/kW	1.90	kWh	-	-	-	-	-
	31-75		3.00	kWh	-	-	-	-	-
	76-125		4.50	kWh	-	-	-	-	-
	126-225		6.00	kWh	-	-	-	-	-
	226-400		8.75	kWh	-	-	-	-	-
	>400		9.75	kWh	-	-	-	-	-
	నెల ఒక్కింటికి 500 యూనిట్లు పైబడి వినియోగిస్తున్న వినియోగదారులు స్మార్ట్ మీటర్లను ఎంపిక చేసుకోవచ్చును మరియు అట్టి వినియోగదారులకు ఉ. గం. 10.00 నుండి మ.గం.12.00 మధ్య వినియోగమునకు యూనిట్ ఒక్కింటికి రూ. 1/- చొప్పున టీఓడీ తగ్గింపు వర్తిస్తుంది.								
	బి) టౌన్‌షిప్‌లు, కాలనీలు, గేటెడ్ కమ్యూనిటీలు మరియు విల్లాలు	-	-	kVAh	75	7.00	7.00	7.00	7.00
II	వాణిజ్యం మరియు ఇతరములు								
	ఎ(i) : వాణిజ్యము								
	0-50	75/kW	5.40	kWh/kVAh	475	7.65	6.95	6.70	6.65
	51-100		7.65	kWh/kVAh					
	101-300		9.05	kWh/kVAh					
	301-500		9.60	kWh/kVAh					
	500 యూనిట్లు పైబడి		10.15	kWh/kVAh					
	టైమ్ ఆఫ్ డే టారిఫ్ (టిఓడి)- పీక్ (సా॥ 6.00 నుండి రా॥ 10.00 వరకు)	-	-	kWh/kVAh		8.65	7.95	7.70	7.65
	(ii) ప్రకటన హోర్డింగులు	100/kW	12.25	kWh/kVAh	-	-	-	-	-
	(iii) ఫంక్షన్ హాళ్ళు / ఆడిటోరియంలు	-	12.25	kWh/kVAh	-	12.25	12.25	12.25	12.25
	(బి) స్టార్టప్ పవర్	-	12.25	kWh/kVAh	-	12.25	12.25	12.25	12.25
	(సి) విద్యుత్ వాహనాలు (ఇవిలు) / చార్జింగ్ స్టేషన్లు	-	6.70	kWh/kVAh	-	6.70	6.70	6.70	6.70
	(డి) గ్రీన్ పవర్	-	12.25	kWh/kVAh	-	12.25	12.25	12.25	12.25
III	పరిశ్రమలు								
	(ఎ) : పరిశ్రమలు (సాధారణ)	75/kW	6.70	kWh/kVAh	475	-	-	-	-
	టైమ్ ఆఫ్ డే టారిఫ్ (టిఓడి) (అధిక గ్రిడ్ డిమాండ్) (ఫిబ్రవరి '25, మార్చి '25), (ఏప్రిల్ '24– మే '24) & (సెప్టెంబర్ '24 – అక్టోబర్ '24)								
	పీక్ (06-10) & (18-22)	-	-			7.80	7.35	6.90	6.85
	ఆఫ్-పీక్ (10-15) & (00-06)	-	-			5.55	5.10	4.65	4.60
	సాధారణం (15-18) & (22-24)	-	-			6.30	5.85	5.40	5.35
	టైమ్ ఆఫ్ డే టారిఫ్ (టిఓడి) (తక్కువ గ్రిడ్ డిమాండ్) (జూన్ '24–ఆగస్టు '24)&(నవంబర్ '24–జనవరి '25)								
	పీక్ (06-10) &(18-22)	-	-			7.30	6.85	6.40	6.35
	ఆఫ్-పీక్ (10-15) & (00-06)	-	-			5.55	5.10	4.65	4.60
	సాధారణం (15-18) &(22-24)	-	-			6.30	5.85	5.40	5.35
	పరిశ్రమల కాలనీలు	-	-	kWh/kVAh	-	7.00	7.00	7.00	7.00
	(బి) : సీజనల్ పరిశ్రమలు (ఆఫ్ సీజన్)	75/kW	7.45	kWh/kVAh	475	7.65	6.95	6.70	6.65
	(సి) : ఎనర్జీ ఇంటెన్సివ్ పరిశ్రమలు	-	-	kWh/kVAh	475	5.80	5.35	4.95	4.90
	(డి) : కుటీర పరిశ్రమలు 10 హెచ్ పి వరకు*	20/kW	3.75	kWh	-	-	-	-	-
	* –గవర్నమెంట్ జారీ చేసిన ఉత్తర్వులు సూచిక జి.ఒ. ఆర్.టి.నెం. 75, తేది. 27-06-2018 ప్రకారం ధోబీ ఘాట్లకు ఉచిత విద్యుత్ సరఫరా అందించబడును.								
IV	ఇన్‌స్టిట్యూషనల్								
	(ఎ) : యుటిలిటీలు (వీధి దీపాలు, యన్.టి.ఆర్ సుజల పథకం, సిపిడబ్ల్యుయస్ మరియు పిడబ్ల్యుయస్)	75/kW	7.00	kWh/kVAh	475	7.65	6.95	6.70	6.65
	(బి) : సాధారణ ప్రయోజనాలు	75/kW	7.00	kWh/kVAh	475	7.95	7.25	7.00	6.95
	(సి) : మత సంబంధమైన ప్రదేశాలు	30/kW	5.00	kWh/kVAh	30	5.00	5.00	5.00	5.00
	(డి) : రైల్వే ట్రాక్షన్	-	-	kVAh	350	6.50	6.50	6.50	6.50
V	వ్యవసాయం మరియు సంబంధిత								
	(ఎ) : వ్యవసాయం								
	(i) కార్పొరేట్ రైతులు	-	3.50	kWh	-	-	-	-	-
	(ii) కార్పొరేట్ రైతులు కానివారు	-	-	-	-	-	-	-	-
	(iii) ఉప్పు తయారీ కేంద్రాలు 15 హెచ్ పి వరకు	-	2.50	kWh	-	-	-	-	-
	(iv) చెఱకు గానుగ	-	-	-	-	-	-	–	-
	(v) గ్రామీణ ఉద్యానవన నర్సరీలు	-	-	-	-	-	-	–	-
	(vi) ఫ్లోరికల్చర్ ఇన్ గ్రీన్ హౌస్	75/kW	4.50	kWh/kVAh	-	-	-	-	-
	(బి) : ఆక్వా కల్చర్ మరియు పశు సంవర్ధక	30/kW	3.85	kWh/kVAh	30	3.85	3.85	3.85	3.85
	(డి) : వ్యవసాయ ఆధారిత కుటీర పరిశ్రమలు 10 హెచ్ పి వరకు	20/kW	3.75	kWh	-	-	-	-	-
	(ఇ) : ప్రభుత్వ / ప్రైవేట్ ఎత్తిపోతల పథకాలు	-	6.40	kVAh	-	7.15	7.15	7.15	7.15

గమనిక : (i) తాత్కాలిక సరఫరా : తాత్కాలిక సరఫరా కొరకు విడిగా కేటగిరి లేదు. అయినప్పటికీ, ప్రతి కేటగిరికి వర్తించు నియమ నిబంధనలతో సంబంధిత కేటగిరిలో తాత్కాలిక సరఫరా విడుదల చేయటం జరుగుతుంది మరియు ఈ ఉత్తర్వులో నిర్దేశించిన ధరలు మరియు ఇతర షరతులు ప్రకారం బిల్లింగు చేయబడుతుంది. (ii) హెచ్ టి సరఫరా లేదా ఎల్ టి సరఫరా సందు నిర్వచించబడని కేటగిరిలకు కేటగిరి II (ఎ) (i) – వాణిజ్యమునకు సూచించిన రేట్లతో బిల్లు చేయబడతాయి.

అనుబంధం-II
ఆర్థిక సంవత్సరం 2024-25 కొరకు క్రాస్ సబ్సిడి సర్‌చార్జ్ ధరలు

వినియోగదారుని కేటగిరి-హెచ్ టి		వర్తించు సియస్‌యస్ రూ./యూనిట్: ఎపిఎస్‌పిడిసిఎల్	ఎపిసిపిడిసిఎల్	ఎపిఈపిడిసిఎల్
11 కె.వి. వద్ద				
I	టౌన్‌షిప్‌లు, కాలనీలు, గేటెడ్ కమ్యూనిటీలు మరియు విల్లాలు	0.82	1.33	1.03
II	వాణిజ్యము మరియు ఇతరములు	2.14	2.25	2.23
III(A,B,D)	పరిశ్రమలు	1.79	1.94	1.70
III(C)	ఎనర్జీ ఇంటెన్సివ్ పరిశ్రమలు	1.14	0.68	-
IV	ఇన్‌స్టిట్యూషనల్	1.87	2.02	1.91
33 కె.వి. వద్ద				
I	టౌన్‌షిప్‌లు, కాలనీలు, గేటెడ్ కమ్యూనిటీలు మరియు విల్లాలు	1.53	1.50	1.46
II	వాణిజ్యము మరియు ఇతరములు	2.14	1.85	1.91
III (A,B,D)	పరిశ్రమలు	1.49	1.53	1.46
III(C)	ఎనర్జీ ఇంటెన్సివ్ పరిశ్రమలు	0.68	-	0.38
IV	ఇన్‌స్టిట్యూషనల్	1.52	1.91	1.83
V	వ్యవసాయం మరియు సంబంధిత	1.43	1.43	1.43
132 కె.వి. వద్ద				
II	వాణిజ్యము మరియు ఇతరములు	1.90	2.45	2.53
III (A,B,D)	పరిశ్రమలు	1.24	1.50	1.37
III(C)	ఎనర్జీ ఇంటెన్సివ్ పరిశ్రమలు	0.54	-	0.33
IV(D)	రైల్వే ట్రాక్షన్	1.60	1.53	1.54
V	వ్యవసాయం మరియు సంబంధిత	1.43	1.43	-
220 కె.వి. వద్ద				
II	వాణిజ్యము మరియు ఇతరములు	2.45	-	1.57
III (A,B,D)	పరిశ్రమలు	1.20	-	1.28
III(C)	ఎనర్జీ ఇంటెన్సివ్ పరిశ్రమలు	-	-	0.29
IV(D)	రైల్వే ట్రాక్షన్	1.67	-	-
V	వ్యవసాయం మరియు సంబంధిత	1.43	-	1.43

గమనిక : అన్ని ఇతర షరతులు మరియు నిబంధనలు ఆర్థిక సం॥ 2024-25 రిటైల్ విద్యుత్ అమ్మకం ధరల ఉత్తర్వులోని చాప్టర్-X లో నిర్దేశించిన విధంగా వర్తించును.

అసలే గుడ్డి.. ఆపై బాబు పొరలు

ఫ్యాక్ట్ చెక్

ఉద్యోగాల కల్పనలో జగన్ సర్కారు మోసం చేసిందంటూ రామోజీ అక్కసు రాతలు



కళ్లకు చంద్రబాబు పొరలు కమ్మేసిన గుడ్డి రామోజీ మరోసారి బట్టలిప్పేశారు. ఉద్యోగాలివ్వకుండా యువతను జగన్ సర్కారు మోసం చేసిందంటూ చేతికొచ్చింది రాసి చిందులు తొక్కారు. తాను కట్టుకున్న కోట దాటి గ్రామ, వార్డు సచివాలయాలకు వెళ్లి చూస్తే అక్కడ సీఎం జగన్ సృష్టించిన ఉద్యోగాల విప్లవం ఈ బధిరుడికి కనిపించేది. చంద్రబాబు స్కిల్ స్కామ్‌ను బయటకు తీశారన్న అక్కసుతో జగన్ ఏలుబడిలో ఉద్యోగాల కల్పన లేదంటూ పచ్చి అవాస్తవాలను అచ్చు వేశారు. పదే పదే అవాస్తవాలను ప్రచారం చేస్తున్న రామోజీ ఒకసారి గ్రామ, వార్డు సచివాలయాలకు వెళ్లి ఉద్యోగాలు కల్పించలేదంటూ రాగం తీస్తే అప్పుడు ఎవరు ఎవరి కాలర్ పట్టుకుని నిలదీస్తారో తెలుస్తుంది. ఈ రాతలపై మండిపడుతున్న యువత ఎవరి కాలర్ పట్టుకోవాలో ఇప్పటికే నిర్ణయించేసుకుంది. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాలుగు నెలల్లోనే 1.25 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను సృష్టించడమే కాకుండా పారదర్శకంగా భర్తీ చేసిన ఘనత జగన్ సర్కారుది. ప్రతి గ్రామ, వార్డు సచివాలయాల్లో 10–11 మంది వరకు ప్రభుత్వ ఉద్యోగులు కనిపిస్తారు. దేశ చరిత్రలో ఒకేసారి కొత్తగా 1.25 లక్షల ఉద్యోగాలను సృష్టించడం, వెంటనే భర్తీ చేయడం జరగనేలేదు. చంద్రబాబు హయాంలో నిరుద్యోగిత రేటు 5.3 శాతం ఉంటే ఇప్పుడు వైఎస్.జగన్ హయాంలో కేవలం 4.1 శాతమే. ఈ గణాంకాలు కేంద్ర కార్మిక మంత్రిత్వ శాఖ వెలువరించినవి. 2014–19 మధ్య చంద్రబాబు భర్తీ చేసిన ఉద్యోగాల సంఖ్య కేవలం 34,108. చంద్రబాబు దిగిపోయే మే 2019 నాటికి మొత్తం ఉద్యోగుల సంఖ్య 3,97,123 మాత్రమే. ఇప్పుడు వైఎస్.జగన్ హయాంలో శాశ్వత ఉద్యోగులు, కాంట్రాక్టు ఉద్యోగులు, ఔట్ సోర్సింగ్, ఇతర ఉద్యోగులు మొత్తం కలిపి 6,38,087 మంది ఉన్నారు. వైద్య ఆరోగ్య రంగాన్ని చంద్రబాబు గాలికి వదిలేస్తే, వైఎస్.జగన్ సర్కారు 53,466 ఉద్యోగాలను భర్తీ చేసింది.

సాక్షి, అమరావతి

నైపుణ్య శిక్షణ మీ బాబు భక్షణే

అసలు ఈనాడు రామోజీ ఏడుపు అంతా చంద్రబాబు స్కిల్ స్కామ్‌పై విచారణ చేపట్టడమేనని అక్కసుతో రాసిన ఈ కథనం చెప్పకనే చెబుతోంది. స్కిల్ పేరుతో చంద్రబాబు దోపిడీ అంతా ఇంతా కాదు. స్కిల్ పేరుతో కోట్లాది రూపాయల నిధులు తన ఇంటికి మళ్లించేశారు. కానీ వైఎస్.జగన్ ప్రభుత్వం 175 శాసనసభ నియోజకవర్గాల్లో కనీసం ఒకటి ఉండే విధంగా మొత్తం 192 స్కిల్ హబ్స్‌ను ఏర్పాటు చేసింది. ఇక్కడ లెవెల్–4 లోపు కోర్సుల్లో శిక్షణ ఇస్తున్నారు. ప్రతీ పార్లమెంటు నియోజకవర్గానికి ఒకటి తక్కువ కాకుండా మొత్తం 26 స్కిల్ కాలేజీలను ఏర్పాటు చేసింది. హై ఎండ్ టెక్నాలజీలో శిక్షణ ఇవ్వడానికి తిరుపతిలో 50 ఎకరాల విస్తీర్ణంలో స్కిల్ యూనివర్సిటీలను ఏర్పాటు చేస్తోంది. అంతర్జాతీయ ఉపాధి అవకాశాలు రాష్ట్ర విద్యార్థులు అందుకునే విధంగా స్కిల్ ఇంటర్నేషనల్ పేరుతో ప్రత్యేక శిక్షణ ఇస్తోంది. ఇందుకోసం పలు పరిశ్రమలు, విదేశీ సంస్థలతో ఒప్పందం చేసుకొంది. ఏపీఎస్ఎస్‌డీసీ ఆధ్వర్యంలో నైపుణ్య శిక్షణ కోర్సులను అందిస్తోంది. 2019–20 నుంచి 2023–24 వరకు 14,26,515 మంది యువతకు శిక్షణ ఇచ్చింది.

అత్యధిక ఉద్యోగాల కల్పనలో దేశంలోనే ఏపీ నాలుగో స్థానం

కేంద్రం విడుదల చేసిన ఇండియా 2023 స్కిల్ రిపోర్ట్ అత్యధిక ఉద్యోగావకాశాల కల్పనలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ నాలుగో స్థానంలో ఉందని స్పష్టం చేసింది. సామాజిక, పారిశ్రామిక, సాంకేతిక మౌలిక సదుపాయాలు కల్పన భేష్ అని నివేదిక ప్రశంసించింది. ప్లేస్‌మెంట్లలో రూ.2.6 లక్షలు అంతకంటే ఎక్కువ వేతనాలు అందే రాష్ట్రాల్లో ఏపీ అగ్రస్థానంలో ఉందని స్కిల్ రిపోర్ట్ పేర్కొంది. యువతకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు నైపుణ్య శిక్షణ ఇప్పించి పెద్ద పెద్ద ఉద్యోగాలు పొందేలాగా ప్రోత్సహిస్తున్నది సీఎం వైఎస్.జగన్ మాత్రమే.

ప్లేస్‌మెంట్లలో రూ.2.6 లక్షలు అంతకంటే ఎక్కువ వేతనాలు అందే రాష్ట్రాలు

1వ స్థానం	ఆంధ్రప్రదేశ్
2వ స్థానం	కర్నాటక
3వ స్థానం	మహారాష్ట్ర
4వ స్థానం	తమిళనాడు
5వ స్థానం	ఉత్తరప్రదేశ్

అత్యధిక ఉద్యోగాల కల్పన ఉన్న రాష్ట్రాలు

1వ స్థానం	ఉత్తరప్రదేశ్
2వస్థానం	మహారాష్ట్ర
3వస్థానం	ఢిల్లీ
4వ స్థానం	ఆంధ్రప్రదేశ్
5వ స్థానం	రాజస్థాన్

ఇంటర్న్‌షిప్ అందుకుంటున్న వారి శాతం

ఆంధ్రప్రదేశ్	93.50
రాజస్థాన్	93.22
జార్ఖండ్	92.98
కర్నాటక	91.62
వెస్ట్ బెంగాల్	91.38

ప్లేస్‌మెంట్లు ఇలా

సంవత్సరం	సంఖ్య
2018-19	37000
2019-20	52000
2020-21	69000
2021-22	85000
2022-23	1.2 లక్షలు

సౌభాగ్యమ్మ బంధువులకే వైఎస్ కుటుంబంపై అనుమానాల్లేవు

వివేకా హత్యపై టీడీపీ నేత పార్థసారథిరెడ్డి



కడప రూరల్: 'మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి మృతిపై.. ఆయన సతీమణి సౌభాగ్యమ్మ సొంత తమ్ముళ్లు, బంధువులకే సీఎం వైఎస్ జగన్ కుటుంబ సభ్యులపై ఎలాంటి అనుమానాల్లేవు, వారు ఎలాంటి ఆరోపణలూ చేయలేదు. చంద్రబాబు సౌభాగ్యమ్మకు కడప ఎంపీ సీటును కేటాయిస్తారని రాజకీయ వర్గాల్లో జోరుగా చర్చ సాగుతోంది. అదే గనుక జరిగితే అంతకంటే అవమానం మరొకటి ఉండదు' అంటూ ఆ పార్టీ సీనియర్ నాయకుడు పేర్ల పార్థసారథిరెడ్డి అన్నారు. వైఎస్సార్ జిల్లా కేంద్రమైన కడపలోని వైఎస్సార్ మెమోరియల్ ప్రెస్ క్లబ్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. మొదటి నుంచి తాము వైఎస్ కుటుంబానికి రాజకీయంగా ప్రత్యర్థులుగానే ఉన్నామని తెలిపారు. టీడీపీలో ఉంటూ వైఎస్ కుటుంబంతో రాజకీయంగా పోరాటం చేస్తున్నామన్నారు. మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి మృతి సంఘటనపై ఆయన సతీమణి సౌభాగ్యమ్మతో పాటు ఆమె తమ్ముళ్లు బంధువులకు వైఎస్ కుటుంబంపై ఎలాంటి అనుమానాల్లేవని, వారు ఏ ఆరోపణలూ చేయలేదని చెప్పారు. ప్రస్తుతం మారిన రాజకీయాల నేపథ్యంలో సౌభాగ్యమ్మను టీడీపీ తరఫున కడప ఎంపీ అభ్యర్థిగా బరిలో నిలుపుతున్నట్లు రాజకీయ వర్గాల్లో జోరుగా చర్చ సాగుతోందన్నారు. ఈ ప్రచారం పార్టీ వర్గాల్లో అయోమయానికి గురి చేస్తోందని చెప్పారు. చంద్రబాబు రాజకీయ వ్యూహాల్లో భాగంగా ఆ దిశగా అడుగులు వేస్తే పెద్ద తప్పిదమే అవుతుందని హెచ్చరించారు. పైగా ఎన్నో ఏళ్లుగా టీడీపీని నమ్ముకుని ఉన్న వారిని నిలువునా మోసగించినట్లవుతుందన్నారు. తనలాంటి వారిని కడప ఎంపీగా బరిలో నిలిపితే కార్యకర్తల్లో చంద్రబాబుపై నమ్మకం కలుగుతుందని చెప్పారు.

ఎన్నారైల కోసం 'మేము సైతం'

ఏపీలో సంక్షేమాభివృద్ధిపై అవగాహన కల్పించే కార్యక్రమం

సాక్షి, అమరావతి: గడిచిన ఐదేళ్ల కాలంలో రాష్ట్రంలో జరిగిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పించే విధంగా 'మేము సైతం' పేరుతో ప్రత్యేకంగా ఆన్‌లైన్ పోటీని ఔత్సాహిక ప్రవాసాంధ్రులు ఏర్పాటు చేశారు. ప్రవాసాంధ్రులు శరత్ ఎత్తప్పు, తిరుమల్ రెడ్డి ఏర్పాటు చేసిన ఈ ఆన్‌లైన్ పోటీని ఏపీఎన్ఆర్టీఎస్ చైర్మన్ వెంకట్ మేడపాటి ప్రారంభించి మాట్లాడారు. సీఎం జగన్ పాలనలో లబ్ధిదారులు పొందిన లబ్ధి గురించి అభిప్రాయాన్ని వీడియో రూపంలో చేసి అందరికీ తెలియజేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. https://memusaitham.in/ లింక్ ద్వారా రిజిస్టర్ అయి, వీడియోలను షేర్ చేయాలని కోరారు. ఆసక్తి ఉన్న వారు 'మేము సైతం' కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళ్లి జిల్లా, రాష్ట్ర స్థాయి క్యాష్ బహుమతులు గెలవచ్చన్నారు. వీడియోలను అనుభవజ్ఞులైన బృందం పరిశీలించి విజేతలను ఎంపిక చేస్తుందని, మొత్తం రూ.25 లక్షల నగదు బహుమతులు ఉన్నాయని తెలిపారు. ప్రతి కేటగిరీలో రాష్ట్ర స్థాయిలో మొదటి బహుమతి రూ. 25,000, రెండో బహుమతి కింద రూ.15,000, మూడో బహుమతి కింద రూ.10,000 ఇవ్వనున్నట్లు చెప్పారు. జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి రూ.5,000, రెండో బహుమతి కింద రూ.3,000, మూడో బహుమతి కింద రూ.2,000 ఇవ్వనున్నట్లు చెప్పారు.

శాశ్వత న్యాయమూర్తులుగా జస్టిస్ చక్రవర్తి, జస్టిస్ మల్లికార్జునరావు

ప్రమాణం చేయించిన సీజే జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్





జస్టిస్ మల్లికార్జునరావు, జస్టిస్ చక్రవర్తిలతో న్యాయమూర్తులుగా ప్రమాణ స్వీకారం చేయిస్తున్న హైకోర్టు సీజే జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్

సాక్షి, అమరావతి: హైకోర్టు శాశ్వత న్యాయమూర్తులుగా జస్టిస్ బొప్పన వెంకట వరాహలక్ష్మీ నరసింహ చక్రవర్తి, జస్టిస్ తల్లాప్రగడ మల్లికార్జున రావు ప్రమాణం చేశారు. వీరి చేత ప్రధాన న్యాయమూర్తి (సీజే) జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ ప్రమాణం చేయించారు. హైకోర్టు మొదటి కోర్టు హాలులో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రమాణం చేసిన న్యాయమూర్తుల కుటుంబ సభ్యులు, హైకోర్టు న్యాయమూర్తులు, న్యాయవాదులు, రిజిస్ట్రార్‌లు, సిబ్బంది పాల్గొన్నారు. జస్టిస్ చక్రవర్తి, జస్టిస్ మల్లికార్జునరావు 2022 ఆగస్టు 4న హైకోర్టు అదనపు న్యాయమూర్తులుగా నియమితులైన విషయం తెలిసిందే. వీరిని శాశ్వత న్యాయమూర్తులుగా నియమించాలని సుప్రీంకోర్టు కొలీజియం గత నెలలో కేంద్రానికి సిఫారసు చేసింది. దీంతో వీరిని శాశ్వత న్యాయమూర్తులుగా నియమిస్తూ రాష్ట్రపతి ఈనెల 10న ఉత్తర్వులు జారీ చేశారు.

ఫైబర్‌నెట్ కేసులో రూ. 17.75 కోట్ల ఆస్తుల అటాచ్

- సీఐడీకి అనుమతినిచ్చిన హోమ్ శాఖ
- ఏసీబీ కోర్టు అనుమతి కోసం పిటిషన్ దాఖలు చేయనున్న సీఐడీ

సాక్షి, అమరావతి: టీడీపీ ప్రభుత్వ హయాంలో ఫైబర్‌నెట్ కుంభకోణం కేసు దర్యాప్తులో సీఐడీ జోరు పెంచింది. ఈ కేసులో నిందితులైన టెరాసాఫ్ట్ కంపెనీ చైర్మన్ వేమూరి హరికృష్ణ, ఆ కంపెనీ ఎండీ తుమ్మల గోపీచంద్‌లకు చెందిన రూ.17.75 కోట్ల విలువైన స్థిరాస్తులను అటాచ్ చేయాలని సీఐడీ నిర్ణయించింది. సీఐడీ ప్రతిపాదనకు రాష్ట్ర హోమ్ శాఖ అనుమతినిచ్చింది. ఈమేరకు హోమ్ శాఖ ముఖ్యకార్యదర్శి హరీశ్ కుమార్ గుప్తా గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. దాంతో ఆ ఆస్తులను అటాచ్ చేసేందుకు అనుమతించాలని కోరుతూ సీఐడీ విజయవాడ ఏసీబీ న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేయనుంది. కేంద్ర ప్రభుత్వ నిధులతో చేపట్టిన ఈ ప్రాజెక్ట్‌ను నిబంధనలకు విరుద్ధంగా చంద్రబాబు బినామీ కంపెనీ టెరాసాఫ్ట్‌కు కేటాయించారు. అప్పటి వరకు బ్లాక్ లిస్టులో ఉన్న టెరాసాఫ్ట్ కంపెనీకి ఈ ప్రాజెక్ట్‌ను అప్పగించడమే కాకుండా పనులు నాసిరకంగా చేశారు. షెల్ కంపెనీల ద్వారా ప్రజాధనాన్ని అక్రమంగా మళ్లించారు. దీనిపై ఇప్పటికే ఏ1గా చంద్రబాబు, ఏ2గా వేమూరి హరికృష్ణ, ఏ4గా టెరాసాఫ్ట్ కంపెనీ, ఏ5గా తుమ్మల గోపీచంద్‌తో పాటు పలువురిపై సీఐడీ కేసు నమోదు చేసి చార్జిషీట్ దాఖలు చేసింది. ఈ నేపథ్యంలో నిందితులు వేమూరి హరికృష్ణ, టెరాసాఫ్ట్ కంపెనీ, తుమ్మల గోపీచంద్, తుమ్మల పావనీదేవీ, తుమ్మల బాపయ్య చౌదరీలకు చెందిన ఆస్తులను అటాచ్ చేయాలని నిర్ణయించడం ప్రాధాన్యం సంతరించుకుంది.

పొంగూరు నారాయణకు 41(ఏ) నోటీసులివ్వండి

- ఆయన అల్లుడు పునీత్‌పై కఠిన చర్యలేవీ తీసుకోకండి
- పోలీసులకు హైకోర్టు ఆదేశం

సాక్షి, అమరావతి: వేధింపులకు గురిచేస్తున్నామంటూ తన మరదలు పొంగూరు కృష్ణ ప్రియ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా నెల్లూరు, బాలాజీనగర్ పోలీసులు నమోదు చేసిన కేసులో ముందస్తు బెయిల్ మంజూరు చేయాలంటూ టీడీపీ నేత పొంగూరు నారాయణ హైకోర్టును ఆశ్రయించారు. ఈ వ్యాజ్యంపై న్యాయమూర్తి జస్టిస్ తల్లాప్రగడ మల్లికార్జునరావు విచారణ జరిపారు. ఈ సందర్భంగా పోలీసుల తరఫున అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ స్పందిస్తూ, నారాయణకు సీఆర్‌పీసీ సెక్షన్ 41(ఏ) కింద నోటీసులు జారీ చేస్తామన్నారు. నోటీసులు అందుకునేందుకు నారాయణ అందుబాటులో ఉండడం లేదన్నారు. న్యాయమూర్తి ఈ వివరాలను నమోదు చేశారు. ఈ వ్యాజ్యంలో తదుపరి విచారణ అవసరం లేదంటూ దానిని మూసివేశారు. ఇదిలా ఉంటే, ఇదే కేసులో నారాయణ అల్లుడు కొతప పునీత్ పోలీసులు నమోదు చేసిన కేసును కొట్టేయాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. ఈ వ్యాజ్యంపై న్యాయమూర్తి జస్టిస్ కొనకంటి శ్రీనివాస రెడ్డి విచారణ జరిపారు. పునీత్ తరఫు న్యాయవాది సింగమనేని ప్రణతి వాదనలు వినిపిస్తూ, ఫిర్యాదులో పిటిషనర్‌పై ఎలాంటి ఆరోపణలు లేవన్నారు. కేవలం పేరు మాత్రమే ప్రస్తావించారన్నారు. అందువల్ల కేసు కొట్టేయాలని కోరారు. ఇందుకు న్యాయమూర్తి నిరాకరించారు. కేసు కొట్టేయడం సాధ్యం కాదన్నారు. పునీత్‌పై ఎలాంటి కఠిన చర్యలేవీ తీసుకోవద్దని పోలీసులను ఆదేశించారు.



'పొత్తు'కు పోతే 'కత్తెర' పడింది

- జనసేన పార్టీ ఆవిర్భావ కార్యక్రమంలో పవన్ కళ్యాణ్

సాక్షి, అమరావతి: టీడీపీ – బీజేపీ పొత్తుకు మధ్యవర్తిత్వం చేస్తే మనమే సీట్లను తగ్గించుకోవాల్సి వచ్చిందని జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ చెప్పారు. జనసేన ఏర్పాటు చేసి పదేళ్లు పూర్తయిన సందర్భంగా మంగళగిరిలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ సోషల్ మీడియా కార్యకర్తలతో మాట్లాడారు. ఆయన ప్రసంగంలో తన సినిమాల ప్రస్తావనకే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారు. జనసేన సీట్లు తగ్గించుకోవాల్సి రావడంపై మాట్లాడుతూ.. పొత్తుల్లో రెండు పార్టీల మధ్య మధ్యవర్తిత్వం చేస్తే ఏం నష్టపోతామో తనకు బాగా అర్థమైందన్నారు. పెద్ద మనసుతో వెళ్తే మనల్ని మనం చిన్న చేసుకున్నామని చెప్పారు. తన అన్న నాగబాబుకు మాట ఇచ్చిన లోక్‌సభ సీటును సైతం త్యాగం చేయాల్సి వచ్చిందని అన్నారు. సినిమాల్లో తనకు ఎదురు దెబ్బలు లేవని, రాజకీయాల్లో మాత్రం తన ఎదుగుదలే తనకు శాపం అయిందని, పదేళ్లుగా దెబ్బలు తగులుతూనే ఉన్నాయని చెప్పారు. 2019లో 30 స్థానాలకు పోటీ చేయాలని అనుకున్నామని, అందరి బలవంతంపై అన్ని స్థానాల్లో పోటీ చేశామని చెప్పారు. అప్పుడు కొన్ని స్థానాల్లోనే పోటీ చేసి ఉంటే ఇప్పటికి జనసేన గుర్తింపు కలిగిన రాజకీయ పార్టీగా ఉండేదన్నారు. అధికారం జనసేనకు కనుచూపు మేరలో ఉందన్నారు. రాష్ట్ర రాజకీయాల్లో భవిష్యత్ మనమేనన్నారు. పొత్తులో జనసేన అభ్యర్థులను గెలిపించడానికి టీడీపీ, బీజేపీ శ్రేణులు కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. అప్పులు తెచ్చి సంక్షేమం చేసుకుంటూ పోతే మన రాష్ట్రం కూడా శ్రీలంకలా మారే పరిస్థితి ఉంటుందని వ్యాఖ్యానించారు. సోషల్ మీడియా కారణంగా అవతలివారు చనిపోయే పరిస్థితి రాకూడదని, పార్టీ శ్రేణులు ప్రత్యర్థులను ఎందుకు తిడుతున్నామో సందేశాల్లో స్పష్టంగా చెప్పాలని సూచించారు. ఈ ఎన్నికల్లో భీమవరం నుంచి పులవర్తి రామాంజనేయులు, తిరుపతి నుంచి జంగాలపల్లి శ్రీనివాసులు పోటీ చేస్తారని పవన్ చెప్పారు.

పిఠాపురం నుంచి పోటీ చేస్తున్నా

లోక్‌సభకు కూడా పోటీపై పెద్దలతో చర్చించాక నిర్ణయం

తాను ఈసారి పిఠాపురం అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేస్తున్నట్లు పవన్ ప్రకటించారు. అసెంబ్లీ స్థానంతో పాటు లోక్‌సభకు కూడా పోటీ చేసే విషయంపై పెద్దలతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటానన్నారు. 'చాలా మంది ఎమ్మెల్యే, ఎంపీ రెండింటికీ పోటీ చేయాలని సూచిస్తున్నారు. కానీ రెండింటికీ పోటీ చేస్తే క్రాస్ ఓటింగ్‌లు వంటివీ ఉంటాయని గందరగోళంలో ఉన్నా. నాకు మాత్రం ఎమ్మెల్యేగా ఉండాలనే ఉంది' అని చెప్పారు.

స్థానికులకే ఉద్యోగాల చట్టం రాజ్యాంగ విరుద్ధం

- ఆ చట్టాన్ని కొట్టేయండి
- హైకోర్టులో ఏపీ టెక్స్‌టైల్ మిల్స్ అసోసియేషన్, వసంత ఇండస్ట్రీస్ పిటిషన్
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు జారీ

సాక్షి, అమరావతి: పరిశ్రమలు, కర్మాగారాల్లో స్థానికులకు 75 శాతం ఉద్యోగాలు తప్పనిసరిగా ఇవ్వాలంటూ రాష్ట్ర ప్రభుత్వం 2019లో తీసుకొచ్చిన చట్టాన్ని సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ చట్టాన్ని చట్ట, రాజ్యాంగ విరుద్ధంగా ప్రకటించి కొట్టేయాలని కోరుతూ ఏపీ టెక్స్‌టైల్ మిల్స్ అసోసియేషన్, వసంత ఇండస్ట్రీస్ వ్యాజ్యాన్ని దాఖలు చేశాయి. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రధాన న్యాయమూర్తి (సీజే) జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, న్యాయమూర్తి జస్టిస్ రావు రఘునందన్‌రావు ధర్మాసనం ఇటీవల నోటీసులు జారీ చేసింది. పూర్తి వివరాలతో కౌంటర్లు దాఖలు చేయాలని ఆదేశించింది.

ఆ అధికారం శాసనసభకు లేదు

పరిశ్రమలు, కర్మాగారాల్లో స్థానికులకు 75 శాతం మేర ఉద్యోగాలు ఇవ్వాలంటూ రాష్ట్ర ప్రభుత్వం 2019లో ఆంధ్రప్రదేశ్ ఎంప్లాయ్‌మెంట్ ఆఫ్ లోకల్ క్యాండిడేట్స్ ఇన్ ఇండస్ట్రీస్, ఫ్యాక్టరీస్ పేరుతో ఓ చట్టాన్ని తీసుకొచ్చింది. పరిశ్రమల ఏర్పాటు వల్ల భూములు కోల్పోయిన వారిని, ఇతర విధాలుగా ప్రభావితం అవుతున్న వారిని ఆదుకునేందుకు నిశ్చయించిన రాష్ట్ర ప్రభుత్వం ఆ పరిశ్రమలు, కర్మాగారాల్లో స్థానికులకు 75 శాతం మేర ఉద్యోగులు ఇచ్చి తీరాలని స్పష్టం చేసింది. దీనిపై పిటిషన్ దాఖలుక కాగా.. ఈ వ్యాజ్యం తేలేంత వరకు చట్టం అమలును నిలిపేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయాలని ఓ అనుబంధ పిటిషన్ కూడా దాఖలైంది. పిటిషనర్ల తరఫు న్యాయవాది తేలప్రోలు శ్రీచరణ్ వాదనలు వినిపిస్తూ.. పబ్లిక్ ఎంప్లాయ్‌మెంట్ విషయంలో చట్టాన్ని తెచ్చే అధికారం అసెంబ్లీకి లేదన్నారు. అది కేవలం పార్లమెంట్ పరిధిలోని వ్యవహారమని తెలిపారు. స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వాలని ప్రైవేటు యాజమాన్యాలను ఒత్తిడి చేయడం ఎంతమాత్రం సరికాదన్నారు. దీనివల్ల పరిశ్రమలు, కర్మాగారాల ఉత్పత్తిపై తీవ్ర ప్రభావం పడుతుందని తెలిపారు. అంతేకాకుండా ఇతర రాష్ట్రాల వారికి స్థానికత ఆధారంగా ఉద్యోగాలను తిరస్కరించడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. అలాగే వ్యాపారుల హక్కులను కూడా హరించడమేనని తెలిపారు. స్థానికత ఆధారంగా ఉద్యోగం ఇవ్వాలని రాజ్యాంగంలో ఎక్కడా లేదన్నారు. నిర్దిష్ట పనికి తగిన ఉద్యోగిని ఎంపిక చేసుకునే స్వేచ్ఛ, అధికారం యాజమాన్యాలకు ఉందని వివరించారు. ఈ చట్టం వల్ల నైపుణ్యం లేకపోయినా స్థానికులకు తప్పనిసరిగా ఉద్యోగం ఇవ్వాల్సిన పరిస్థితి వస్తోందని, దీనివల్ల పరిశ్రమపై తీవ్ర ప్రభావం పడుతోందన్నారు. వాదనలు విన్న ధర్మాసనం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేస్తూ.. పూర్తి వివరాలతో కౌంటర్లు దాఖలు చేయాలని ఆదేశించింది. తదుపరి విచారణను మూడు వారాలకు వాయిదా వేసింది.

చంద్రబాబు పాలనలో రాష్ట్రంలో విధ్వంసం

వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేలు గడికోట, కొరుముట్ల

సాక్షి, అమరావతి: గత టీడీపీ ప్రభుత్వంలో చంద్రబాబు రాష్ట్రంలో విధ్వంసం సృష్టించారని, ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలంటే టీడీపీ పోవాలని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి చెప్పారు. స్వలాభం కోసం పొత్తులు పెట్టుకొని అదేదో రాష్ట్ర హితం కోసం అన్నట్లుగా చంద్రబాబు మాట్లాడుతున్నారని, ఆయన మాటల్ని ప్రజలు నమ్మరని అన్నారు. శాసన సభలో ప్రభుత్వ విప్ కొరుముట్ల శ్రీనివాసులుతో కలిసి ఆయన గురువారం తాడేపల్లిలో మీడియాతో మాట్లాడారు. ఇచ్చిన మాటని నెరవేర్చే తత్వం సీఎం వైఎస్ జగన్‌దని శ్రీకాంత్‌రెడ్డి చెప్పారు. ఎత్తులు పైఎత్తులు నమ్ముకొని ఎన్నికలకు వస్తున్న టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిని చిత్తుగా ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కొరుముట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ.. చెప్పారు. చంద్రబాబుకు అబద్ధాలు తప్ప నిజాలు పలికే అలవాటే లేదన్నారు. అందుకే, 'నిజం చెబితే ఐటీడీపీ వికృత చేష్టలకు ఒక వివాహిత బలైంది. టీడీపీ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

సాక్షి
విజయవాడ సిటీ
ఎన్టీఆర్ జిల్లా
శుక్రవారం । 15 । మార్చి । 2024



అమూల్ పాలకేంద్రం సందర్శన

చౌటపల్లి(తిరువూరురూరల్): చౌటపల్లిలో ఏర్పాటు చేసిన అమూల్ మిల్క్ చిల్లింగ్ సెంటర్‌ను గురువారం ఎన్టీఆర్ జిల్లా జేసీ సంపత్‌కుమార్ సందర్శించారు.



కొవ్వొత్తుల ర్యాలీ

విజయవాడస్పోర్ట్స్: గీతాంజలి మృతికి కారకులను శిక్షించాలని కోరుతూ గురువారం విజయవాడలో వైఎస్సార్ సీపీ లీగల్ సెల్ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ర్యాలీ చేశారు.

జిల్లా సహకార శాఖ అధికారిగా శ్రీనివాసరెడ్డి



విజయవాడ రూరల్: ఎన్టీఆర్ జిల్లా సహకార శాఖ అధికారిగా శ్రీనివాసరెడ్డిని రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఆయనకు డీసీఓ, డీసీఏ, డీఎల్‌సీవో సిబ్బంది, ఆప్కాబ్ సర్వీస్ సంఘ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

రంజాన్ వేళలు

	ఇఫ్తార్ (శుక్ర)	సహరి (శని)
విజయవాడ	6.23	4.58
జగ్గయ్యపేట	6.23	5.06
మచిలీపట్నం	6.21	4.56
గుడివాడ	6.23	4.58

ప్రగతికి సహకారం



కొత్తగా నిర్మించిన చెవుటూరు సహకార సొసైటీ భవనం



నూతనంగా నిర్మించిన వెల్లటూరు కేడీసీసీ బ్రాంచ్ భవనం



వెల్లటూరులో నూతనంగా నిర్మించిన గోడౌన్ విత్ ప్లాట్‌ఫాం

- సహకార వ్యవస్థ మరింత బలోపేతం
- నూతన భవనాల నిర్మాణం
- ఎన్టీఆర్ జిల్లాలో 98 భవనాలు



జి.కొండూరు: రాష్ట్రంలో సహకార వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంటోంది. దీంతో సహకార వ్యవస్థ ప్రగతి బాట పట్టింది. గతంలో నిర్లక్ష్యానికి గురైన ఈ వ్యవస్థకు.. వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ'సహకారం' అందడంతో నూతన హంగులు అమర్చుకున్నాయి. సహకార సొసైటీలకు నూతన భవనాల నిర్మాణంతో పాటు కార్పొరేట్ బ్యాంకులకు దీటుగా రుణాల మంజూరు, ఏటీఎంల ఏర్పాటు, మల్టీపర్పస్ గోడౌన్లు, పెట్రోల్ బంకులు, జనరిక్ మెడికల్ షాపుల నిర్మాణం వంటి నిర్ణయాలతో సహకార వ్యవస్థ బలోపేతానికి బీజం పడింది.

కొత్త భవనాల ఏర్పాటు

కార్పొరేట్ బ్యాంకులకు దీటుగా సేవలను అందించడంతో పాటు వసతులు కల్పిస్తూ సహకార సొసైటీలు, జిల్లా కేంద్ర బ్యాంకు బ్రాంచ్‌ల భవనాలను రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తోంది. ఎన్టీఆర్ జిల్లాలో పీఏసీఎస్‌లు 131 ఉండగా జిల్లా కేంద్ర సహకార బ్యాంకు బ్రాంచ్‌లు 22 ఉన్నాయి. వీటిలో 131 పీఏసీఎస్ భవనాలు దశాబ్దాల క్రితం నిర్మించినవి కావడం, కేడీసీసీ బ్రాంచ్‌ల్లో కేంద్ర కార్యాలయ భవనం, రీజనల్ కార్యాలయ భవనం మినహా అన్నీ అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. వీటికి నూతన భవనాలను నిర్మించడానికి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. 2019 నుంచి ఇప్పటి వరకు 98 భవనాలను నిర్మించడంతో పాటు కొన్ని భవనాలకు అదనపు గదుల నిర్మాణం, మరమ్మతులకు రూ.28.36 కోట్లు ఖర్చు చేస్తున్నారు. వీటిలో ఇప్పటికే 80శాతం పైగా భవనాలు నిర్మాణాలు పూర్తై ప్రారంభించారు.

వసతులు ఇలా

సహకార సొసైటీలు, కేంద్ర బ్యాంకు బ్రాంచ్‌ల భవనాలను కార్పొరేట్‌కు దీటుగా నిర్మిస్తున్నారు. వీటిలో ప్రెసిడెంట్ గది, మీటింగ్ హాలు, సీఈఓ గది, బ్రాంచిల్లో ఉద్యోగుల కార్యకలాపాలకు హాలు, అవసరమైన చోట స్ట్రాంగ్ రూమ్‌లు, లాకర్లు ఏర్పాటుచేశారు. భవనాలకు అనుసంధానంగా ఎరువులు, విత్తనాల నిల్వకు గోడౌన్లు నిర్మించారు.



పెనుగొలను సొసైటీ ఆధ్వర్యంలో పెట్రోల్ బంకు

రైతుల కోసం గోడౌన్లు

రైతులకు సహకార సొసైటీల ద్వారా ఆర్థిక భరోసా కల్పించడానికి చర్యలు తీసుకున్నారు. వ్యవసాయ ఉత్పత్తులను ఆరబెట్టుకునేందుకు, నిల్వ చేసుకునేందుకు వీలుగా గోడౌన్ విత్ ప్లాట్‌ఫాంను ఈ సహకార సొసైటీల ఆధ్వర్యంలో నిర్మిస్తున్నారు. ఎన్టీఆర్ జిల్లాలో 52చోట్ల గోడౌన్ విత్ ప్లాట్‌ఫాంలు నిర్మాణాలు చేయాల్సి ఉండగా రూ.21.44కోట్లతో ఇప్పటికే 44 చోట్ల పూర్తి చేసి ప్రారంభించారు.

అ'ధన'పు ఆదాయం దిశగా

సహకార సొసైటీలకు ఆర్థిక పరిపుష్టి కల్పించడానికి అదనపు ఆదాయ మార్గాలను సైతం అన్వేషించారు. పెట్రోలు బంకులు, జనరిక్ మెడికల్ షాపులను సైతం నిర్మిస్తున్నారు. దీనిలో భాగంగానే ఎన్టీఆర్ జిల్లాలోని పెనుగంచిప్రోలు, వత్సవాయిలో జనరిక్ మెడికల్ షాపులు, తునికిపాడు, ముండ్లపాడు, పెనుగొలనులో పెట్రోల్ బంకులను పూర్తి చేసి ప్రారంభించారు.

సహకార వ్యవస్థ బలోపేతమే లక్ష్యం



రైతులకు వెన్నెముకలాంటి సహకార సొసైటీలను రాష్ట్ర ప్రభుత్వ బలోపేతం చేస్తోంది. రాజకీయాలను పక్కనబెట్టి అనుభవజ్ఞులైన వ్యక్తులను చైర్మన్లుగా నియమించడంతో సొసైటీల సమగ్రాభివృద్ధికి బీజం పడింది. వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత సొసైటీల్లో రూ.4కోట్ల నుంచి 44కోట్ల వరకు టర్నోవర్, బ్రాంచ్ బ్యాంకుల్లో రూ.250కోట్ల నుంచి రూ.400కోట్ల వరకు టర్నోవర్ జరుగుతోంది. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నూతన భవనాలు, గోడౌన్‌లు నిర్మాణంతో పాటు కార్పొరేట్ బ్యాంకులకు దీటుగా రుణాల మంజూరుతో రైతులకు భరోసా ఏర్పడింది. సహకార వ్యవస్థలో ఉద్యోగస్తులకు ఉద్యోగ భద్రత ఏర్పడింది. ఉమ్మడి కృష్ణా జిల్లాలో ఇప్పటి వరకు రూ.11,300కోట్ల టర్నోవర్‌తో దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిచాం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి అనేక అవార్డులను సాధించాం.

–తాతినేని పద్మావతి, చైర్‌పర్సన్, కేడీసీసీబీ

'బీఎస్ఎన్ఎల్' సమస్యలు పరిష్కరించుకోండి

సంస్థ జీఎం రవీంద్రనాథ్

మధురానగర్(విజయవాడసెంట్రల్): ఉమ్మడి కృష్ణా జిల్లాలోని వివిధ కోర్టుల్లో నిర్వహించే నేషనల్ లోక్ అదాలత్‌ను.. క్లోజ్ చేయబడిన బీఎస్ఎన్ఎల్ ఫోన్‌ల తాలూకు వినియోగదారులు తమ బకాయిలను చెల్లించుకోవడానికి వినియోగించుకోవాలని బీఎస్ఎన్ఎల్ జనరల్ మేనేజర్ వై. రవీంద్రనాథ్ గురువారం ఒక ప్రకటనలో కోరారు. ఉమ్మడి కృష్ణా జిల్లాలోని విజయవాడ, కైకలూరు, గుడివాడ, నూజివీడు, అవనిగడ్డ, తిరువూరు, మచిలీపట్నం, నందిగామ, జగ్గయ్యపేట, మైలవరం, ఉయ్యూరు, గన్నవరంలోని కోర్టుల్లో నేషనల్ లోక్ అదాలత్ జరుగుతుందని వివరించారు. బీఎస్ఎన్ఎల్‌కు సంబంధించి క్లోజ్ చేసిన బ్రాడ్ బ్యాండ్, ఎఫ్‌టీటీహెచ్, మొబైల్ పోస్ట్ పెయిడ్ , లీజ్ సర్క్యూట్స్ తాలూకు వినియోగదారులకు న్యాయసేవాధికార సంస్థల ద్వారా నోటీసులు జారీచేశారని తెలిపారు. సదరు వినియోగదారులు కోర్టుకు హాజరు కాకుండా ముందుగానే తమ బకాయిలు చెల్లించుకోవచ్చని పేర్కొన్నారు. ఈ నెల 16వ తేదీలోపు వడ్డీ లేకుండా బకాయిలు చెల్లించవచ్చని, సమస్య పూర్వాపరాలు పరిశీలించిన తర్వాత రాయితీ కూడా పొందవచ్చని పేర్కొన్నారు. బకాయిల తీర్మానం తర్వాత సర్వీసులను పునరుద్ధరణ చేసుకోవచ్చని వివరించారు. మరింత సమాచారానికి 0866–2444266 / 2444588 నంబర్లలో సంప్రదించాల్సిందిగా కోరారు.

ఎస్ఆర్ఆర్‌లో ప్రపంచ గణిత దినోత్సవం

మధురానగర్(విజయవాడసెంట్రల్): ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం ప్రపంచ గణిత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.భాగ్యలక్ష్మి గణిత శాస్త్రం ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన, పోస్టర్, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో గణితశాస్త్ర విభాగాధిపతి ఎం.లక్ష్మణదాసు, కె. అశోక్ అధ్యాపకులు ఎం.సుధాకర్, షేక్ సజన, పి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

న్యూస్‌రీల్

వైఎస్సార్ సీపీ అనుబంధ విభాగాలకు కమిటీలు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ జిల్లా, నగర అనుబంధ విభాగ కమిటీ అధ్యక్షులను నియమించారు. పార్టీ ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా విజయవాడ సెంట్రల్ నియోజకవర్గానికి చెందిన పత్రి శ్రీనివాస్‌ను, విజయవాడ నగర బీసీ సెల్ ప్రెసిడెంట్‌గా బోను రాజేష్‌కుమార్, యూత్ వింగ్ నగర ప్రెసిడెంట్‌గా జొన్నలగడ్డ రామకృష్ణ నియమితులయ్యారు.

కృష్ణా జిల్లాలో..

మచిలీపట్నం వైఎస్సార్‌టీయూసీ కమిటీ అధ్యక్షుడిగా యెగ్గోని గాంధీ, ఉపాధ్యక్షులుగా కొత్తపల్లి సత్యనారాయణ, బత్తుల దుర్గాప్రసాద్, ప్రధాన కార్యదర్శులుగా గురు హర్షకుమార్, తప్పిట రత్న భూషణరాజు, కిషోర్, షేక్ బాజీ, ఎస్వీ రామకృష్ణ, మీసాల శ్రీనివాసరావు నియమితులయ్యారు.

దుర్గమ్మకు 12.5 కిలోల వెండి గంగాళాలు



ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న దుర్గమ్మకు నగరానికి చెందిన భక్తులు 12.5 కిలోల వెండి గంగాళాలు, మూతలను గురువారం ఆలయ అధికారులకు అందజేశారు. విజయవాడ గుంటుపల్లికి చెందిన కృష్ణవంశీ, అఖిల్ పేరిట వారి కుటుంబ సభ్యులు 12.510 కిలోల వెండితో తయారు చేయించిన రెండు గంగాళాలు, వాటికి అవసరమైన మూతలను ఆలయ కమిటీ చైర్మన్ కర్నాటి రాంబాబు, ఆలయ ఈవో కేఎస్ రామారావులకు అందజేశారు. అనంతరం దాతలకు ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం కల్పించారు. వేద పండితుల ఆశీర్వచనం అనంతరం చైర్మన్, ఈవోలు అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలు, శేషవస్త్రాలను అందజేశారు.

ఎన్టీటీపీఎస్ చీఫ్ ఇంజినీర్‌గా నాగరాజు



ఇబ్రహీంపట్నం: నార్ల తాతారావు థర్మల్ పవర్ స్టేషన్ చీఫ్ ఇంజినీర్‌గా టి.నాగరాజు నియమితులయ్యారు. కడప రాయలసీమ థర్మల్ పవర్‌ప్లాంట్‌లో సీఈగా పనిచేస్తూ ఇక్కడకు బదిలీపై వచ్చిన ఆయన సంస్థ కార్యాలయంలో గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇక్కడ సీఈగా పని చేసిన పి.నవీన్‌గౌతమ్‌ను విజయవాడ విద్యుత్ సౌధకు జనరల్ మేనేజర్‌గా బదిలీ చేశారు. ఈ మేరకు ఏపీ జెన్‌కో ఎండీ చక్రధరబాబు ఉత్తర్వులు జారీచేశారు. ఈ సందర్భంగా బాధ్యతలు స్వీకరించిన చీఫ్ ఇంజినీర్ నాగరాజుకు సంస్థ, ఉద్యోగులు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

పవర్ లిఫ్టింగ్‌లో 'ఇంజినీరింగ్' అధ్యాపకుని ప్రతిభ



గుడివాడ టౌన్: ఉమ్మడి కృష్ణా జిల్లా అంతర్ కళాశాలల పవర్ లిఫ్టింగ్ పోటీల్లో స్థానిక వీకేఆర్, వీఎన్‌బీ అండ్ ఏజీకే ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన అసోసియేట్ ప్రొఫెసర్ కొడాలి జీవన్‌కుమార్ రెండు స్వర్ణపతకాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ ఎస్‌హెచ్‌వీ ప్రసాదరావు గురువారం తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా మైలవరంలో ఈ నెల 12న జరిగిన 11వ అంతర్ జిల్లాల పవర్ లిఫ్టింగ్ పోటీల్లో మాస్టర్స్ వెయిట్ విభాగంలో బెంచ్ ప్రెస్, ఓవరాల్ పవర్ లిఫ్టింగ్‌లో ప్రథమస్థానం సాధించి రెండు స్వర్ణపతకాలు, అభినందన పత్రం అందుకున్నట్లు పేర్కొన్నారు. జీవన్‌కుమార్‌ను, కోచ్ వెంకటేశ్వరరావును కరస్పాండెంట్ కోదండరామయ్య, డైరెక్టర్ కల్యాణ్‌కుమార్, అధ్యాపకులు అభినందించారు.

మహిళాభ్యున్నతికి నేస్తం



ఈబీసీ నేస్తం పథకం లబ్ధిదారులకు చెక్కును అందజేస్తున్న ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు

- ఆర్థికాభివృద్ధే ఈబీసీ నేస్తం లక్ష్యం
- ఎన్టీఆర్ జిల్లాలో 18,861 మందికి రూ. 28.29 కోట్లు లబ్ధి
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): అగ్రవర్ణ పేదలకు ఆర్థికాభ్యున్నతి కలిగించాలన్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆలోచనల ప్రతిరూపమే ఈబీసీ నేస్తం పథకమని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు చెప్పారు. ఈ పథకం కింద ఎన్టీఆర్ జిల్లాలో మూడో విడతలో మొత్తం 18,861 మంది అగ్రవర్ణ పేద మహిళలకు రూ.28.29 కోట్ల లబ్ధి చేకూరిందని ఆయన తెలిపారు. సీఎం.. గురువారం నంద్యాల జిల్లా బనగానపల్లె నుంచి వైఎస్సార్ ఈబీసీ నేస్తం పథకం ద్వారా ఆర్థిక సాయాన్ని మహిళల బ్యాంకు ఖాతాలకు నేరుగా జమ చేసే కార్యక్రమం నిర్వహించారు. నగరంలోని కలెక్టరేట్‌లో వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి కలెక్టర్ ఢిల్లీరావు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, ప్రజా ప్రతినిధులు ప్రత్యక్ష ప్రసారంలో వీక్షించారు. కలెక్టర్ ఢిల్లీరావు ఆర్థిక సాయం చెక్కును లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు మాత్రమే ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం అందేదన్నారు. నిరుపేదలు ఆర్థికంగా బలోపేతమైతే సమాజం అభివృద్ధి చెందుతుందని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి భావించి అగ్ర వర్ణాల్లోని నిరుపేదలకు వైఎస్సార్ ఈబీసీ నేస్తం పథకాన్ని అమలు చేస్తున్నారన్నారు. రెడ్డి, కమ్మ, ఆర్యవైశ్య, బ్రాహ్మణ, క్షత్రియ, వెలమ వంటి ఓసీ సామాజిక వర్గాలకు చెందిన నిరుపేదలకు ఏటా రూ. 15 వేల చొప్పున మూడు సంవత్సరాల పాటు ఆర్థిక సాయం అందించారన్నారు. మొదటి విడతగా 2021–22 ఆర్థిక సంవత్సరంలో 17,610 మంది లబ్ధిదారులకు రూ.26.42 కోట్లు, రెండో విడత 2022–23 ఆర్థిక సంవత్సరంలో 19.482 మంది లబ్ధిదారులకు రూ. 29.22 కోట్లు, ద్వైవార్షిక మంజూరులో భాగంగా 580 మంది లబ్ధిదారులకు రూ. 87 లక్షలు మొత్తంగా లబ్ధిదారులకు రూ.56.51 కోట్ల లబ్ధి చేకూర్చారన్నారు. మూడో విడతలో కూడా లబ్ధి అందిందన్నారు. 'ఈబీసీ నేస్తం'లో పారదర్శకతను పాటించేందుకు ఆర్థిక సాయాన్ని మహిళల ఖాతాల్లో నేరుగా జమ చేస్తున్నారన్నారు. ఇది మహిళల స్వయం ఉపాధికి దోహదపడతుందని కలెక్టర్ ఢిల్లీరావు అన్నారు. కార్యక్రమంలో కార్పొరేషన్ చైర్మన్లు కె. గీతాంజలి దేవి, ఎం.శివరామకృష్ణ, ఏపీఐడీసీ చైర్మన్ బండి పుణ్యశీల, వక్ఫ్ బోర్డు అధ్యక్షుడు గౌస్ మొహిద్దీన్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

• పరీక్షలు ముగిసిన వేళ.. ఆనందహేల



ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షల సందర్భంగా పట్టుదలతో చదివిన విద్యార్థులు.. గురువారం పరీక్షలు ముగియడంతో సందడి చేశారు. పరీక్ష కేంద్రాల నుంచి బయటకు వచ్చిన విద్యార్థులు బాగా రాశామంటూ ఒకరికొకరు చెప్పుకుంటూ ఆనందంగా కనిపించారు. విజయవాడలోని పరీక్ష కేంద్రాల వద్ద మిత్రులతో సరదాగా గడపడం 'సాక్షి' క్లిక్‌మనిపించింది. - సాక్షి ఫొటోగ్రాఫర్, విజయవాడ

టీడీపీలో అసంతృప్తి సెగలు

- సీనియర్లకు మొండి చేయి
- దేవినేని ఉమా, బుద్ధప్రసాద్, బోడె ప్రసాద్‌కు షాక్
- రాజీనామాకు 'బోడె' వర్గం సిద్ధం
- ఇండిపెండెంట్‌గా పోటీకి..
- విజయవాడ 'పశ్చిమ'లో కుర్చీలాట
- సూట్‌కేసు బాబులకే లోకేష్ పెద్దపీట
- లోకేష్ పెత్తనంపై టీడీపీ శ్రేణుల ఆగ్రహం





పెనమలూరులో టీడీపీ కార్యాలయంలో ఒంటిపై పెట్రోల్ పోసుకున్న కార్యకర్త, మాట్లాడుతున్న బోడె ప్రసాద్

సాక్షి ప్రతినిధి, విజయవాడ: టీడీపీలో అసంతృప్తి సెగ రేగింది. మరోవైపు పొత్తుల చిచ్చు ఆ పార్టీని పుట్టి ముంచుతోంది. టీడీపీ రెండో జాబితా గురువారం ప్రకటించడంతో పార్టీలో విభేదాలు కట్టలు తెంచుకుంటున్నాయి. ఓవైపు జనసేన, బీజేపీతో పొత్తు మరోవైపు కొత్తగా చేరిన నేతలతో టీడీపీ అతలాకుతలం అవుతోంది. టీడీపీని నమ్ముకున్న సీనియర్లకు చంద్రబాబు మొండి చేయి చూపించారు. దీంతో పార్టీలో తలుపులు మూసుకుపోవడంతో తాడోపేడో తేల్చుకొనేందుకు నేతలు బజారుకెక్కారు.

తేలని మైలవరం పంచాయితీ

మైలవరం పంచాయితీని తేల్చడం పార్టీ అధినేత చంద్రబాబు తరం కావటం లేదు. పార్టీలో ఇటీవల చేరిన వసంత కృష్ణప్రసాద్‌కే టికెట్ ఖాయమని చెప్పడంతో ఉమా ఆశలు ఆవిరయ్యాయి. దీంతో ఆయన అజ్ఞాతంలోకి వెళ్లిపోయినట్లు తెలిసింది. లోకేష్ జోక్యంతోనే ఆయనకు ఆ పరిస్థితి దాపురించిందని, కనీసం ఎమ్మెల్సీ హామీ కూడా ఇవ్వకపోడంతో, ఆయన రాజకీయ శకం ముగిసిందనే భావన పార్టీ వర్గాల్లో వ్యక్తమవుతోంది. మరోవైపు పెనమలూరు మాజీ ఎమ్మెల్యే బోడె ప్రసాద్‌కు టికెట్ లేదని అధిష్టానం సంకేతాలిచ్చింది. దీంతో ఆగ్రహం వ్యక్తం చేసిన బోడె ప్రసాద్, తన అనుచరులతో సమావేశం అయ్యారు. రాజీనామా చేసేందుకు సిద్ధమవుతున్నారు. టికెట్ ఇవ్వకపోతే పార్టీ ఎలా గెలుస్తుందో చూస్తానని సవాల్ విసిరారు. అవసరమైతే ఇండిపెండెంట్‌గా పోటీ చేసేందుకు రంగం సిద్ధం చేసుకుంటుండటంతో టీడీపీలో కాక రేపుతోంది.

విజయవాడ 'పశ్చిమ'లో అగమ్యగోచరం

విజయవాడ వెస్ట్‌లో పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ఇప్పటికే బుద్దావెంకన్న, జలీల్‌ఖాన్, ఎంకే బేగ్‌లు టికెట్‌పై ఆశలు పెట్టుకున్నారు. ఆ సీటును జనసేనకు ఇస్తామని పార్టీ సంకేతాలు ఇవ్వడంతో బుద్దా వెంకన్న, అనుచరులతో సమావేశమై పరోక్ష హెచ్చరికలు జారీ చేశారు. జలీల్‌ఖాన్ కూడా పార్టీ వీడతానని బెదిరింపులకు దిగారు. చంద్రబాబు పట్టించుకోకపోవడంతో తెలుగు తమ్ముళ్లు గుర్రుగా ఉన్నారు. ఈ నేపథ్యంలో విజయవాడ పశ్చిమ నియోజక వర్గం తాజాగా బీజేపీకి కేటాయించాలన్న ప్రతిపాదన తెరపైకి వచ్చింది. దీంతో ఆ నియోజకవర్గంపై ఆశలు పెట్టుకొన్న జనసేన అధికార ప్రతినిధి పోతిన మహేష్‌కు షాక్ తగిలింది. పదేళ్లుగా వెస్ట్‌లో పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తుండటంతోపాటు విజయవాడలో పవన్‌కల్యాణ్ ఖర్చులను పోతిన మహేష్ భరిస్తున్నారు. దీంతో తనకు టికెట్ ఖాయమనే నమ్మకంతో ఇప్పటికే నియోజకవర్గంలో ప్రచారం ప్రారంభించారు. 'పశ్చిమ'ను బీజేపీకి కేటాయించాలనే ప్రతిపాదనను పవన్‌కల్యాణ్ సమర్థించడంపై పోతిన మహేష్ మండిపడుతున్నారు. అదే జరిగితే పార్టీకి రాజీనామా చేసేందుకు కూడా వెనుకాడడని జనసేన కార్యకర్తలు చెబుతున్నారు. బీసీ అభ్యర్థికి టికెట్ ఇస్తానని డబ్బులు ఖర్చు పెట్టించి, మోసం చేయడంపై ఆ పార్టీలో ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి.

బుద్ధప్రసాద్‌కు షాక్

పొత్తు.. అవనిగడ్డలో టీడీపీ సీనియర్ నేత రాజకీయ జీవితానికి చెక్ పెట్టే పరిస్థితి కల్పించింది. అవనిగడ్డ సీటును జనసేనకు కేటాయించాలని బాబు నిర్ణయించారు. దీంతో నియోజకవర్గంతో సుదీర్ఘకాలం అనుభవం ఉన్న బుద్ధ ప్రసాద్ పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. ఆయన త్వరలో భవిష్యత్తు కార్యాచరణ ప్రకటించాలని భావిస్తున్నారు.

పెనమలూరులో టీడీపీ టికెట్ రచ్చ

కంకిపాడు(పెనమలూరు): కృష్ణా జిల్లా పెనమలూరు టీడీపీలో టికెట్ రచ్చ తార స్థాయికి చేరింది. టీడీపీ ప్రకటించిన రెండో జాబితాలోనూ పెనమలూరు సీటుపై అధిష్టానం నాన్చుడు ధోరణి కనబర్చింది. సీటు తనకే వస్తుందన్న ధీమాతో ఉన్న మాజీ ఎమ్మెల్యే, ఆ పార్టీ పెనమలూరు ఇన్‌చార్జి బోడె ప్రసాద్‌కు టికెట్ లేదని అధిష్టానం తేల్చిచెప్పేసింది. దీంతో బోడె దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. చంద్రబాబు కుటుంబం మినహా మరెవరు పోటీ చేసినా తాను వెనక్కి తగ్గేది లేదని, పోటీ చేస్తానని బోడె తేల్చి చెప్పారు. పెనమలూరు నియోజకవర్గం కమ్మ సామాజిక వర్గ ప్రభావం, టీడీపీ ప్రాబల్యముందని ఆ పార్టీ భావన. దీంతో ఈ దఫా సీటు తమదంటే తమదని ఆ పార్టీలో నేతలు పోటీ పడుతున్నారు. ఇన్‌చార్జిగా ఉన్న తాను పార్టీకి కోట్లు ఖర్చుపెట్టానని సీటు తనదేనని బోడె ప్రసాద్ బాహాటంగా చెప్పుకొచ్చారు. 2014లో చేసుకున్న ఒప్పందాల మేరకు సీటు తమదేనని చలసాని పండు కుమార్తె దేవినేని స్మిత చెబుతున్నారు. వీరితో పాటుగా ఇటీవల పార్టీలో చేరిన తుమ్మల చంద్రశేఖర్ (బుడ్డి), మాజీ మంత్రి దేవినేని ఉమ, ఎంఎస్ బేగ్, తదితరుల పేర్లు వినిపించాయి. రెండు రోజులుగా ఐవీఆర్ఎస్ సర్వేలో మాజీ ఎమ్మెల్యే బోడె ప్రసాద్‌పై సర్వే జరగటంతో సీటు దాదాపుగా ఖరారైందని ఆ వర్గం భావించింది. చివరికి పార్టీ అధిష్టానం మొండి చేయి చూపింది. టికెట్ ఇవ్వకపోవడానికి.. బోడె ప్రసాద్‌పై ఉన్న అభియోగాలు ఒక కారణమైతే, వీటికి తోడు కార్యకర్తలను కలుపుకుని వెళ్లటంలో విఫలమయ్యారనేది మరో కారణం. మిత్రపక్షమైన జనసేనలోని వర్గాలతోనూ సఖ్యత లేదన్న ప్రచారం లేకపోలేదు. దీంతో అభ్యర్థిని మార్పు చేస్తే కొంత ప్రభావం తగ్గుతుందని భావించినట్లుగా రాజకీయవర్గాలు విశ్లేషిస్తున్నాయి. బోడెకు సీటు నిరాకరణతో ఓ కార్యకర్త ఒంటిపై పెట్రోలు పోసుకుని నిప్పంటించుకునే యత్నం చేశాడు. సీటు స్థానికులకు ఇవ్వాలని, దిగుమతి నేతలను ఒప్పుకునేది లేదని హెచ్చరిస్తున్నారు.

లోకేష్ తీరుతో గడ్డుపరిస్థితి..

టీడీపీలో లోకేష్ పెత్తనం పెరగడంతోనే పార్టీ గడ్డు పరిస్థితి ఎదుర్కోవలసి వస్తోందని ఆ పార్టీ నేతలు మండిపడుతున్నారు. పార్టీ కోసం ఎన్నో ఏళ్లుగా పనిచేస్తున్నా వారిని, సుదీర్ఘ రాజకీయ కుటుంబ నేపథ్యం ఉన్న వారిని లోకేష్ ఉద్దేశ పూర్వకంగా అవమానిస్తున్నారని పలువురు సీనియర్లు విమర్శిస్తున్నారు. ఇప్పటికిప్పుడు సూట్ కేసులతో వచ్చినవారికి పెద్దపీట వేస్తూ టికెట్ కేటాయిస్తున్నారు. దీనికి నిదర్శనం కేశినేని చిన్ని, వెనిగండ్ల రాము, యార్లగడ్డ వెంకట్రావు, వసంత కృష్ణ ప్రసాద్ తదితరులు పార్టీలో చేరడమే. వేలం పాటలో టికెట్లు తన్నుకు పోయారని మండిపడుతున్నారు. చంద్రబాబు, పవన్‌కల్యాణ్‌లను నమ్మిన వారిని నట్టేట ముంచుతారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లోకేష్ పెత్తనంతో రానున్న రోజుల్లో టీడీపీకి ఘోర పరాజయం ఎదుర్కోక తప్పదని తేల్చి చెప్పారు.

గీతాంజలి మరణానికి టీడీపీ, జనసేనే కారణం

ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు



కొవ్వొత్తుల ర్యాలీ చేస్తున్న ఎమ్మెల్యే వెలంపల్లి, డెప్యూటీ మేయర్ శ్రీశైలజ, మహిళలు

అజిత్‌సింగ్‌నగర్(విజయవాడసెంట్రల్): పేదింటి మహిళ గీతాంజలి మరణానికి టీడీపీ, జనసేన పార్టీలే కారణమని, ఆమె మృతికి కారణమైన వారిని చట్టరీత్యా కఠినంగా శిక్షించాలని వైఎస్సార్ సీపీ సెంట్రల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్, ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. టీడీపీ, జనసేన సోషల్ మీడియా మూకల మానసిక దాడికి బలైన గీతాంజలి మృతికి నివాళులు అర్పిస్తూ, ఆమె మరణానికి కారకులైన దోషులను శిక్షించాలని కోరుతూ వైఎస్సార్ సీపీ మహిళా విభాగం ఆధ్వర్యంలో సింగ్‌నగర్ ఆంధ్రప్రభకాలనీలోని వైఎస్సార్ సీపీ కార్యాలయం నుంచి నూజివీడు రోడ్డులో ఉన్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహం వరకు గురువారం రాత్రి కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ.. నిరుపేద ప్రజలకు మంచి చేసున్న వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని, మద్దతు తెలిపిన ప్రజలపై అసత్య ఆరోపణలు చేయడమే లక్ష్యంగా జనసేన, టీడీపీ సోషల్ మీడియా వ్యవహరిస్తోందని విమర్శించారు. జగనన్న తన సొంతింటి కలను నెరవేర్చారని సంతోషం వ్యక్తంచేసిన గీతాంజలిని సోషల్ మీడియా వేదికగా వేధింపులకు గురిచేసి, ఆమెను ఆత్మహత్య చేసుకునేలా ప్రేరేపించడం దారుణమన్నారు. ఆమె మరణానికి కారణమైన ప్రతి ఒక్కరినీ కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. గీతాంజలి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. ఆమె కుటుంబానికి వైఎస్సార్ సీపీ అండగా నిలుస్తుందన్నారు. డెప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజ, కార్పొరేటర్ ఉమ్మడి రమాదేవి, పలువురు మహిళా నేతలు పాల్గొన్నారు.

వాంబే కాలనీలో....

ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాసరావు సూచనల మేరకూ స్థానిక 60వ డివిజన్ వాంబేకాలనీలో గీతాంజలి మృతికి కారణమైన వారిని శిక్షించాలని కోరుతూ వాంబేకాలనీ సీ బ్లాక్ నుంచి గాంధీజీ విగ్రహం వరకూ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.

సస్యరక్షణతో దిగుబడులు మధురం

- మామిడిలో పిందె, పూత రాలితే దిగుబడులపై ప్రభావం
- తెగుళ్ల యాజమాన్యం ఎంతో కీలకం
- నాణ్యమైన దిగుబడులతో సాగు లాభదాయకం
- కృష్ణా జిల్లా ఉద్యానశాఖ అధికారి జ్యోతి



మామిడి తోటల్లో సస్యరక్షణ పనులు చేపడుతున్న రైతు

కంకిపాడు(పెనమలూరు): పండ్లలో మామిడిని రాజుగా పేర్కొంటారు. వాతావరణ పరిస్థితుల ప్రభావంతో మామిడికి గడ్డు పరిస్థితి నెలకొంది. పూత, పిందె రాలిపోతోంది. తెగుళ్లు పంటపై విజృంభిస్తున్నాయి. నష్టాలను అధిగమించి, సాగు లాభదాయకంగా ఉండాలంటే మేలైన యాజమాన్య చర్యలు, సస్యరక్షణ చర్యలు చేపట్టాలని కృష్ణా జిల్లా ఉద్యానశాఖ అధికారి జె.జ్యోతి సూచిస్తున్నారు. ప్రస్తుత సీజన్‌లో మామిడి ఆశించిన మేర దిగుబడులు సాధించేందుకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. ఆ వివరాలు ఆమె మాటల్లోనే...

జిల్లాలో 5,586 హెక్టార్లలో సాగు

- కృష్ణాజిల్లా వ్యాప్తంగా ఉన్న 25 మండలాల్లో ప్రస్తుత సీజన్‌లో 5,586 హెక్టార్లలో మామిడి తోటలు ఉన్నాయి. ప్రస్తుతం చెట్లు పూత, పిందె మీద ఉన్నాయి. రైతులు సస్యరక్షణ చర్యల్లో నిమగ్నమయ్యారు.
- ప్రస్తుతం మామిడి పిందెలు నిమ్మకాయ సైజులో ఉన్నాయి. ఈ దశ నుంచి 15 రోజులకు ఒక సారి చెట్లకు క్రమం తప్పకుండా నీటి తడులు అందించాలి. నీరు అందించటం ద్వారా పిందె రాలటం ఆగిపోతుంది. కాయ పెరుగుదలకు దోహదపడుతుంది.
- పూత కాడపై, కాయ కాడలపై, కాయలపై అంత్రాక్నోస్ తెగులు వల్ల మచ్చలు ఏర్పడుతున్నాయి. హార్మోనల్ లోపం వల్ల పిందె రాలిపోతోంది. పిందె రాలుడు సమస్య అధికంగా గుర్తించాం. ఈ తెగులు నివారించేందుకు కాప్టాన్ లేదా కవచ్ లేదా అంట్రకాల్ పిచికారీ చేసుకోవాలి. హార్మోన్ లోపం నివారణకు ప్లానోఫిక్స్ మిల్లీలీటరు 4.5 లీటర్ల నీటికి కలిపి పిచికారీ చేయాలి.
- పిందెలను గీకి రసాన్ని పీల్చటాన్ని గుర్తిస్తే తామర పురుగు ఆశించినట్లు నిర్ధారించుకోవాలి. పురుగు పిందెల రసం పీల్చటం వల్ల మంగు ఏర్పడే అవకాశం ఉంది. తేనె మంచు పురుగు ఆశించి మసి మంగు ఉధృతి చెందుతుంది. వీటి నివారణకు డెమోక్రాన్ లేదా రీజెంట్ లేదా థియామెథోక్సామ్ పిచికారీ చేసుకోవాలి.
- మామిడి కాయలు పెరుగుదల దశలో పండు ఈగ ఆశించి కాయలో గుడ్లుపెట్టి ఆ పురుగులు కాయలోనే పెరిగి కాయలు రాలిపోతాయి. ఈ పండుఈగ వల్ల పంటకు తీవ్ర నష్టం కలుగుతుంది. దీని నివారణకు నూజివీడు మామిడి పరిశోధనాస్థానంలో లభించే లింగాకర్షక బుట్టలను ఏర్పాటుచేసుకోవటం ఉత్తమం.
- రైతులు ప్రతి కాయను కాపాడుకోవాలి. కాయలకు కవర్లు తగించటం ద్వారా కాయ నాణ్యత బావుంటుంది. అదనపు ఆదాయం లభిస్తుంది. ఫ్రూట్ కవర్లు వినియోగం వల్ల అయ్యే ఖర్చు చాలా తక్కువ.

ఎగుమతులతోనే లాభాలు



మామిడి నాణ్యత బావుంటే మంచి రేటు లభిస్తుంది. కాయలు ఎగుమతులకు అనువుగా ఉంటే రైతు లకు లాభాలు వస్తాయి. వ్యాపారులు ఫ్రూ ట్ కవర్లు వినియోగించి పంట నాణ్యతను కాపాడుతున్న రైతులకు ప్రాధాన్యం ఇస్తున్నారు. వారి వద్దే పంట కొనుగోలు చేస్తున్నారు. మంచి ధర అందుతుంది. సకాలంలో సస్యరక్షణ, పంట నాణ్యతపై దృష్టి పెడితే సాగులో లాభాలు ఆర్జించొచ్చు.

– జె.జ్యోతి, ఉద్యానశాఖ అధికారి, కృష్ణాజిల్లా

బీసీ కార్పొరేషన్ ఈడీగా శంకరరావు నియామకం

చిలకలపూడి(మచిలీపట్నం): బీసీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా కె.శంకరరావును నియమిస్తూ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ జి.సీహెచ్.కిషోర్‌కుమార్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటి వరకు ఇన్‌చార్జి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కె.రాజేంద్రబాబు బాధ్యతలు నిర్వర్తించారు. ఆయన స్థానంలో వైజాగ్ బీసీ కార్పొరేషన్ ఈడీ కార్యాలయంలో ఏఈఓగా పని చేస్తున్న కె.శంకరరావును ఉద్యోగోన్నతిపై నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

ఫార్మసిస్టు గ్రేడ్–2 పోస్టుల మెరిట్ లిస్ట్ ప్రకటన

లబ్బీపేట(విజయవాడతూర్పు): రాజమండ్రి ప్రాంతీయ వైద్య ఆరోగ్య సంచాలకులు కార్యాలయం పరిధిలో కాంట్రాక్టు పద్ధతిలో ఫార్మసిస్టు గ్రేడ్–2 పోస్టుల నియామకాలను సంబంధించి అందిన దరఖాస్తులను పరిశీలించి ప్రొవిజనల్ మెరిట్ లిస్ట్ ప్రకటించినట్లు ఆర్డీ డాక్టర్ పద్మశశిధర్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రొవిజనల్ మెరిట్ లిస్టుపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 15 నుంచి 18వ తేదీ సాయంత్రం ఐదు గంటల్లోపు తమ కార్యాలయంలో వ్యక్తిగతంగా సమర్పించాలని ఆయన సూచించారు.

సాక్షి ఉద్యోగ అవకాశాలు ప్రతి మంగళ, శుక్రవారములలో

Explore New Dimension to Your Career...
WANTED
PRINCIPAL for DEGREE COLLEGES at Krishna District.
Qualified candidates with rich experience in academic & administrative wings.
*Preference will be given to Computer Science Graduates.
FACULTIES to teach B.Sc., BCA, BBA classes in the following subjects in our Degree Colleges at GUDIVADA, MACHILIPATNAM and VIJAYAWADA.
COMPUTER SCIENCE · MANAGEMENT · COMMERCE · BUSINESS ANALYTICS · STATISTICS · ENGLISH · ARTIFICIAL INTELLIGENCE · DATA SCIENCE · TELUGU
DATA SCIENCE Data Mining using 'R' programming, Big Data Analytics using Spark, Data Visualization using Tableau.
CODING TRAINERS Candidates having Good Coding Skills in 'C', Java & Python and having experience in developing Real Time Projects. (Full/Part Time)
LIBRARIANS Experienced M.L.I.Sc. / B.L.I.Sc. candidates with computer knowledge preferable.
ARITHMETIC · REASONING · SOFT SKILLS
OFFICE STAFF · Administrative Officer · Office Superintendent · Receptionist · DTP Operator · PRO (Public Relation Officer)
ATTRACTIVE SALARY FOR DESERVING CANDIDATES
Interested candidates may send their resume to career@aditya.ac.in immediately.
ADITYA DEGREE COLLEGES
GUDIVADA · MACHILIPATNAM · VIJAYAWADA
H.O. KAKINADA | www.aditya.ac.in/degree
Ph: +91 73863 36662, 70322 27162

విద్యార్థుల్లో అత్యున్నత ప్రతిభను గుర్తించాలి

సమగ్ర శిక్షా రాష్ట్ర పథక సంచాలకులు శ్రీనివాసరావు



విజేతలకు బహుమతి ప్రదానం చేస్తున్న శ్రీనివాసరావు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): చిన్నారుల మెదడుకు పదును పెడితే గొప్ప విజ్ఞాన సంపదను పొందుతారని, ఉత్తమ ప్రతిభ కనబరచడానికి, వారిలో శక్తిని వెలికితీయడానికి ఇలాంటి వేదికలు అవసరమని సమగ్ర శిక్షా రాష్ట్ర పథక సంచాలకుడు బి.శ్రీనివాసరావు పేర్కొన్నారు. స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్అండ్ ట్రైనింగ్, సమగ్రశిక్షా, ఆంధ్రప్రదేశ్ విభా, లీప్ ఫార్వర్డ్ సహకారంతో గురువారం విజయవాడ బెరమ్ పార్క్‌లో 'వర్డ్ పవర్ చాంపియన్‌షిప్' రాష్ట్రస్థాయి పోటీల విజేతలకు బహుమతి ప్రదానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీనివాసరావు మాట్లాడుతూ.. మట్టిలో మాణిక్యాలను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు వెలికితీసి వారిని ప్రతిభావంతులుగా తీర్చిదిద్దాలని కోరారు. విభా, లీప్ ఫార్వర్డ్ సంస్థలు 2021 నుంచి విద్యాశాఖతో మమేకమై ఇంగ్లిష్ లిటరసీ (ఈఎల్పీ) ప్రోగ్రాం ద్వారా ఆంగ్ల పదాలను సులభంగా పలకడం, చదవడం నేర్పిస్తున్నారు. భాషా నైపుణ్యాలు పెంపొందించే కార్యక్రమాల్లో 'వర్డ్ పవర్ చాంపియన్‌షిప్' భారతదేశపు అతిపెద్ద ఆంగ్ల పోటీగా నిర్వాహకులు పేర్కొన్నారు. 2023–24 విద్యా సంవత్సరంలో రెండు నుంచి ఐదో తరగతి విద్యార్థుల్లో ఆంగ్ల అక్షరాస్యత, భాషా నైపుణ్యాలు పెంపొందించే కార్యక్రమంలో భాగంగా ప్రయోగాత్మక జిల్లాలు అల్లూరి సీతారామరాజు జిల్లాలో 11 మండలాల్లో, ఎన్టీఆర్ జిల్లాలో 17 మండలాల నుంచి ఈ పోటీల్లో పాల్గొన్నారు. ఈ నెల ఏడో తేదీన జిల్లా స్థాయి పోటీలు నిర్వహించగా 24 మంది విద్యార్థులు రాష్ట్ర స్థాయికి చేరుకున్నారు. ఐదు గ్రేడుల్లో నిర్వహించిన ఈ పోటీల్లో ప్రథమ, ద్వితీయ స్థానాలు పొందిన విజేతలు ఏప్రిల్ 12న ముంబైలో జరిగే 'గ్రాండ్ ఫినాలే' పోటీలకు హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీఈఆర్టీ ప్రొఫెసర్ కేశిరాజు శ్రీనివాస్, డాక్టర్ శారద, శామో విభాగం నుంచి అపర్ణ, వీరనారాయణ, లీప్ ఫార్వర్డ్ సంస్థ వ్యవస్థాపకులు ప్రణీల్ నాయక్, చైతన్య, చందన, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

విజేతలు వీరే...

రాష్ట్ర స్థాయి పోటీలకు నాలుగు విభాగాల నుంచి 24 మంది హాజరవగా గ్రేడ్–2 విభాగంలో అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన కె.దీపిక (ముంచిగపుట్) ప్రథమ స్థానం, మర్రి రాజు (చింతపల్లి) ద్వితీయస్థానం సాధించారు. గ్రేడ్–3 విభాగంలో ఎన్టీఆర్ జిల్లాకు చెందిన బి.రేవంత్ కుమార్ (మైలవరం), మణిదీప్ కొంగని (కంచికచర్ల) ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించారు. గ్రేడ్–4లో ఏఎస్ఆర్ జిల్లా నుంచి నుంచి శ్యామ్ సన్ (చింతపల్లి) మొదటి బహుమతి, మనస్విని.కె (పాడేరు) రెండో బహుమతి దక్కించుకున్నారు. గ్రేడ్–5 విభాగంలో ఎన్టీఆర్ జిల్లా నుంచి అనిల్ కుమార్ బాణావతు (మైలవరం) ప్రథమ స్థానం, జమ్మి సాత్విక్ (రెడ్డి గూడెం) ద్వితీయ స్థానంలో నిలిచారు.

విద్యుత్‌ను పొదుపుగా వాడాలి



అవగాహన కల్పిస్తున్న ప్రాజెక్ట్ ఆఫీసర్ హేమంత్

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): స్వర్ణకారులు విద్యుత్‌ను పొదుపుగా వాడాలని ఏపీ స్టేట్ ఎనర్జీ మిషన్ కన్వర్జేషన్ మిషన్ ప్రాజెక్టు ఆఫీసర్ హేమంత్ సూచించారు. విజయవాడ గవర్నర్‌పేటలోని శ్రీ విశ్వకర్మ గోల్డ్ క్లస్టర్‌లో స్వర్ణకారులకు విద్యుత్ వినియోగంపై గురువారం అవగాహన సదస్సు జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంధన పరిరక్షణ మిషన్, కేంద్ర ప్రభుత్వం విద్యుత్ శాఖ బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియన్సీ సహకారంతో స్వర్ణకారులు విద్యుత్ వాడకం తగ్గించడం, కార్బన్ ఉద్గారాలను తగ్గించడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సదస్సులో ఏపీ స్టేట్ ఎనర్జీ కన్వర్జేషన్ మిషన్ ప్రాజెక్ట్ ఆఫీసర్ హేమంత్ మాట్లాడుతూ.. విద్యుత్‌ను ఆదా చేసే సమర్థవంతమైన పరికరాలు వినియోగించాలని సూచించారు. విజయవాడ క్లస్టర్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ధనాలకోట శ్రీనివాసరావు మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా స్వర్ణకారులకు మిషనరీ వాడకంలో కరెంట్ ఆదా పరికరాలు అందజేయనున్నట్లు తెలిపారు. కొంతమంది స్వర్ణకారులను ఎంపిక చేసుకుని వారికి ఉచితంగా ఇస్తామన్నారు. ఈ కార్యక్రమ నోడల్ ఏజెన్సీ ఎండీ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ.. స్వర్ణకారులకు తాము అందించే పరికరాలతో 40 శాతం విద్యుత్ ఆదా అవుతుందన్నారు. బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ సౌమిత్రి మాట్లాడుతూ.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా స్వర్ణకారులకు సబ్సిడీ కార్యక్రమం క్లస్టర్ ద్వారా నిర్వహించడం గొప్ప విషయమని పేర్కొన్నారు. బ్యాంకు ద్వారా స్వర్ణకారులకు ముద్ర లోన్స్ ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కామాక్షి స్వర్ణ సంఘం ప్రధాన కార్యదర్శి కె.హేమ సుందరం, కోశాధికారి అందే కృష్ణ సాయి, వన్‌టౌన్ కామాక్షి స్వర్ణకార సంఘం కోశాధికారి ఎస్.కె.సలీం, జి.భాస్కరరావు, దత్తు, రాజేష్, బాషా, ఇమంది రామారావు, టీకి వెంకటేశ్వరరావు, సోమల సుధాకర్ రావు, కణితి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

'డీమ్డ్ టు బీ యూనివర్సిటీ'గా వీఆర్ సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాల



మాట్లాడుతున్న లక్ష్మణరావు. నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ రత్నప్రసాద్ తదితరులు

మొగల్రాజపురం(విజయవాడ తూర్పు): పెనమలూరు మండలం కానూరులోని వెలగపూడి రామకృష్ణ సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాలకు 'డీమ్డ్ టు బీ యూనివర్సిటీ' హోదా మంజూరు చేస్తూ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్ ఉత్తర్వులు జారీ చేశారని సిద్ధార్థ అకాడమీ ఆఫ్ జనరల్ అండ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ కార్యదర్శి పాలడుగు లక్ష్మణరావు తెలిపారు. విజయవాడలోని సిద్ధార్థ అకాడమీ కార్యాలయంలో ఆయన గురువారం విలేరులతో మాట్లాడారు. మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఈ నెల 11 తేదీన యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ చట్టం, 1956 నిబంధనల ప్రకారం తమ కళాశాలకు ఈ గుర్తింపు మంజూరు చేసిందన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ అట్లూరి వెంకట రత్నప్రసాద్ మాట్లాడుతూ.. ఇటువంటి ప్రతిష్టాత్మక హోదాతో ఇంజినీరింగ్, టెక్నాలజీ, సైన్స్, సోషల్ సైన్స్, ఆర్ట్స్, హ్యూమానిటీస్, స్పోర్ట్స్ ఇతర విభాగాల్లో బహుళ పరస్పర ఆధారిత విద్యను, సాంకేతిక నైపుణ్య విద్యను విద్యార్థులకు అందించొచ్చని తెలిపారు. 2024 సంవత్సరానికి వెలగపూడి రామకృష్ణ సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాలలో మొదటి సంవత్సరం ప్రవేశాలు యూజీసీ నియమ నిబంధనలతో డీమ్డ్ టు బీ యూనివర్సిటీ కింద చేపడ్తామని ప్రకటించారు. కళాశాలలో చదువుతున్న ప్రస్తుత విద్యార్థులందరూ ఆయా కోర్సులు పూర్తయ్యే వరకు జేఎన్టీయూ (కాకినాడ)కు అనుబంధంగా ఉన్న సంస్థగా కొనసాగుతారని స్పష్టంచేశారు. సిద్ధార్థ అకాడమీ చైర్మన్ చదలవాడ నాగేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ మలినేని రాజయ్య, కోశాధికారి సూరెడ్డి వెంకటేశ్వరరావు, అకాడమీ సభ్యులు పాల్గొన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

AUTO MOBILE

VEHICLE FOR SALE

■Maruti Swift Dzire VDI 2016 Model No: AP 16DR 0592, for sale. ✆ 95159 26688, 99594 49079

■Honda Amage 1.5 EMT, 2017 Model No: AP16TL0447, for sale. ✆ 95159 26688, 99594 49079

EDUCATION

■శ్రీనివాస డిస్టెన్స్ ఎడ్యుకేషన్ 100% పాస్ గ్యారంటీ ISO 9001:2015 Certified. APOSS ద్వారా 10th, Inter, నాగార్జున, ఆంధ్రా యూనివర్సిటీ ద్వారా BA, B.Com, B.Sc, M.Com, MBA, MCA ✆ 99493 08940

ADMISSIONS

■Distance Education MBA, MCA, M.Sc, M.A, MLiSc, BLisc, BBA, B.Sc, B.Com, B.A, Online Classes or Pass Guranteed Last Date: March30. 9642658449, 9703116054

COACHING

■KR's Academy (Estd 1999): EAMCET, NEET, JEE Mains short term coaching by 20 yrs exp Faculty. Batch starts on 18-03-24. Mogalrajpuram, VJA. ✆ 98485 58159

REAL ESTATE

PLOT FOR SALE

■విజయవాడకి 30 KM దూరం. మల్లవల్లిలో 940 ఇండస్ట్రియల్ కారిడార్‌కు దగ్గర, తక్కువ ధరలో ఇన్వెస్టు & ఇళ్లకు 60 అ॥ రోడ్డుకు ఆనుకొని 290 ప్లాట్లలో కొన్నవారికి 10 గ్రా. గోల్డ్ & రిజి. ఫ్రీ. ✆ 880180 3689

SERVICES

GOLD FINANCE

■బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 91699 22299

■బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 90009 92521

■బంగారం బ్యాంకులలో ఇతర సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. (స్పాట్ క్యాష్) ✆ 88024 89999

ASTROLOGY

■శ్రీ సాయి జ్యోతిషాలయం, వాస్తు జ్యోతిష్యం హస్తరేఖ నిపుణులు. జ్యోతిష్యం అంటే పుస్తకాలు, కంప్యూటర్ కాదు. స్త్రీ/పు ఎటువంటి సమస్యలు ఉన్న పరిష్కారం చెప్పబడును. ✆ 70939 40441, 94416 59274

WANTED

■VJA, కానూరు, ఆటోనగర్ & ఇంబ్రాపురంలో చేయుటకు అనుభవం గల సెక్యూరిటీ గార్డులు కావలెను. Q: 10th P/F, వ: 25-50, జీ: 12 వేలు, డ్యూటీ: 12 గం ✆ 73860 12524, 96401 41999

■విజయవాడలో ఓమ్ని అంబులెన్స్‌లు నడుపుటకు అనుభవం కలిగిన డ్రైవర్లు కావలెను జీతంతో పాటు కమిషన్ కూడా ఇవ్వబడును సంప్ర॥ ✆ 99519 44111

■బ్యాంకు అనుబంధ సంస్థలో పని చేయుటకు Retired Employees, Teachers మరియు House wifes కావలెను Q:10th to PG, Age 30 Above ✆ 98662 85503

■Wanted Accountants (Female) - Tally & GST Returns knowledge is must & Tele Callers (Female) with Min. Experience & Fluency in English is must. K.L. Computers, Printers & Supplies ✆ 90320 41574

■ప్రముఖ కంపెనీలో వర్క్ ఫ్రమ్ హోం స్త్రీ/పు కావలెను. జీతం : 15-25 వేలు. మీ పేరు, అడ్రస్ కాల్ / వాట్సప్ చేయగలరు. సంప్ర. 95027 12418, 90306 12463.

■ప్రముఖ కంపెనీలో పార్ట్ టైం మాన్యువల్ రైటింగ్ వర్క్ చేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. వీక్లీ పేమెంట్స్ కలవు. మీపేరు, అడ్రస్ కాల్/వాట్సప్ చేయగలరు. 90596 63584, 95026 15217

■IRP Infra Tech (P) Ltd., నందు A.P. లోని అన్ని జిల్లాల్లో పని చేయుటకు Electrical & Civil Engineers కావలెను. Exp : 0 to 10 Yrs. Telecom రంగంలో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత. Salary : 20,000/- to 60,000/- Month. Contact : ✆ 82973 13300, 82973 13377

■కస్టమర్‌కు కాదు VIP ఇంట్లో పెద్దవాళ్లని చూసుకోవ డానికి స్త్రీలు/పురుషులు ఆయా, నర్సులు, వంట చేయువారు, RMP & డ్రైవర్స్ కావలెను. జీ: 15000-40000, ఫ్రీ రూమ్ + భోజనం, HYD. ఫోన్: 7995365999

■WALK IN INTERVIEW - Medical Representative H.Q. ANANTAPURAM, NELLORE & VIJAYWADA. Qualification: Any Graduation or D. Pharmacy. 8919730457.

■ఒమేగా హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం జీ: 20k ఫోన్: 8977639662 / 8977639663

■ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్‌లో ఆఫ్-రోల్ "మార్కెటింగ్ ప్రమోటర్ల" నియామకం లూబ్రికెంట్ / ఆటో - పార్ట్స్ / కన్జ్యూమర్ గూడ్స్ మార్కెటింగ్‌లో 2-3 సంవత్సరాల అనుభవం, ఆల్ గ్రాడ్యుయేట్ / డిప్లొమా ఇంజినీర్. 30 ఏళ్లలోపు. ఇమెయిల్: iocl@vishalexpert.com మొబైల్: 8591753893.

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రత్యుత్తరం ఇవ్వాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సాక్షి క్లాసిఫైడ్స్ 7995092112 | 9010131135 | 9505507329 | ఉయ్యూరు, కంకిపాడు 9010577706 | గన్నవరం 9010210382 | ఎన్టీఆర్ జిల్లా + కృష్ణాజిల్లా రూ.600/ రూ.150/ +5% GST

కుమార్తెపై లైంగిక దాడిచేసిన తండ్రి అరెస్ట్

హనుమాన్‌జంక్షన్ రూరల్(గన్నవరం): కూతురిపై లైంగిక దాడికి పాల్పడిన తండ్రిని వీరవల్లి పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు. బాపులపాడు మండలం వీరవల్లిలో ఈ ఘటన జరిగిన విషయం విదితమే. హనుమాన్‌జంక్షన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న ట్రైనీ డీఎస్పీ డాక్టర్ వేదశ్రీ ఈ కేసు వివరాలను గురువారం వెల్లడించారు. ఆమె కథనం మేరకు.. వీరవల్లికి చెందిన బాలిక గ్రామంలోని స్కూల్‌లో తొమ్మిదో తరగతి చదువుతోంది. పెయింటర్‌గా పని చేస్తున్న బాలిక తండ్రి గత ఏడాది డిసెంబర్‌లో, ఈ ఏడాది జనవరిలో ఆమెపై లైంగికదాడి చేశాడు. ఇటీవల మరోమారు లైంగికదాడి చేయడంతో ఆ బాలిక తన తల్లికి జరిగిన దారుణాన్ని చెప్పింది. కన్నబిడ్డపై పశువుగా వ్యవహరించిన భర్తను ఆ తల్లి నిలదీసింది. ఆగ్రహించిన ఆ భర్త, భార్యను తీవ్రంగా కొట్టి, ఇంటి నుంచి పరారయ్యాడు. దీంతో బాలిక, ఆమె తల్లి ఇటీవల ట్రైనీ డీఎస్పీ డాక్టర్ వేదశ్రీకి ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు పరారీలో ఉన్న తండ్రి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. గురువారం అతను ఇంటికి వచ్చినట్లు సమాచారం అందుకున్న పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేశామని ట్రైనీ డీఎస్పీ వేదశ్రీ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలి దుర్మరణం



పెనమలూరు: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వృద్ధురాలు మృతి చెందటంతో పోలీసులు గురువారం కేసు నమోదు చేశారు. పెనమలూరు సీఐ టి.వి.వి.రామారావు కథనం మేరకు.. విజయవాడ భవానీపురానికి చెందిన పెడసనగంటి రామకృష్ణాచార్యులు తన తల్లి పుణ్యవతమ్మ (66)తో కలిసి ఈ నెల 12వ తేదీన బైక్ పై నెప్పల్లి వెళ్లారు. అక్కడి నుంచి తిరిగి బైక్‌పై విజయవాడ బయలుదేరారు. పోరంకి పచ్చళ్ల కంపెనీ వద్ద వారి బైక్ అదుపు తప్పి పడిపోయింది. ఈ ఘటనలో బైక్ పై ఉన్న రామకృష్ణాచార్యులు, పుణ్యవతమ్మ రోడ్డుపై పడిపోయారు. గాయపడిన ఇద్దరూ అపస్మారక స్థితికి చేరుకున్నారు. వారిని 108 సిబ్బంది విజయవాడ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతున్న పుణ్యవతమ్మ ఆరోగ్యం విషమించడంతో బుధవారం మృతి చెందింది. ఈ ఘటనపై కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు గురువారం కేసు నమోదు చేశారు.

లారీ ఢీకొని ఉపాధ్యాయిని మృతి



గన్నవరం: పదో తరగతి విద్యార్థుల ఫేర్‌వెల్ పార్టీలో ఆ ఉపాధ్యాయిని పాల్గొన్నారు. విద్యార్థులు, సహచర ఉపాధ్యాయులతో సరదాగా గడిపారు. ఆ ఆనందం ఎంతో సేపు నిలవలేదు. ద్విచక్రవాహనంపై ఇంటికి వెళ్తున్న ఆమెను కంటైనర్ లారీ బలితీసుకుంది. ఈ ఘటన స్థానిక విమానాశ్రయం వద్ద జాతీయ రహదారిపై గురువారం జరిగింది. పోలీసుల కథనం మేరకు.. పెనమలూరు మండలం పోరంకిలో నివసిస్తున్న పాలంచు వరలక్ష్మి (58) స్థానిక జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో సైన్సు టీచరుగా విధులు నిర్వర్తిస్తున్నారు. రోజూ ద్విచక్రవాహనంపై పోరంకి నుంచి పాఠశాలకు వచ్చివెళ్తుంటారు. ఈ నేపథ్యంలో గురువారం సాయంత్రం పాఠశాల విధులు ముగించుకుని ఇంటికి బయలుదేరారు. విమానాశ్రయం ప్రాంతంలో కొత్తగా నిర్మిస్తున్న అండర్ పాస్ వద్ద వెనుక నుంచి వేగంగా వచ్చిన కంటైనర్ లారీ ఆమె ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టి కొంత దూరం ఈడ్చుకెళ్లింది. ఈ ప్రమాదంలో వరలక్ష్మి తీవ్రంగా గాయపడ్డారు. ఆమె కుడి కాలు పూర్తిగా నుజ్జునుజ్జయింది. స్థానికులు ఆమెను హుటాహుటిన కానూరు రోడ్డులోని కామినేని ఆస్పత్రికి తరలించారు. అయితే అప్పటికే ఆమె మృతి చెందినట్లుగా వైద్యులు నిర్ధారించారు. ఈ ఘటనపై గన్నవరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

బ్లాక్ స్పాట్‌లపై ప్రత్యేకంగా దృష్టిసారించాలి

ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు



గాంధీనగర్(విజయవాడసెంట్రల్): ఎన్టీఆర్ జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రధానంగా బ్లాక్‌స్పాట్‌లపై దృష్టి సారించాలని కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు సూచించారు. ప్రమాదాలు జరగకుండా శాస్త్రీయంగా, ప్రణాళికాయుత చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ నుంచి కలెక్టర్ ఢిల్లీరావు అధ్యక్షతన జిల్లా రహదారి భద్రతా కమిటీ (డీఆర్ఎస్‌సీ) సమావేశం గురువారం వర్చువల్‌గా జరిగింది. తొలుత పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లాలో పరిస్థితిని డెప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ ఎం.పురేంద్ర వివరించారు. అనంతరం విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, డెప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ ఎం.పురేంద్ర తదితరులతో కలిసి కలెక్టర్ ఢిల్లీరావు జాతీయ రహదారి భద్రతా మాసం, 2023లో రహదారి ప్రమాదాలు, రహదారులు, వాహనాల వారీగా ప్రమాదాలు, నమోదు చేసిన కేసులు, బ్లాక్ స్పాట్‌లు తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. 2023లో జిల్లాలో మొత్తం 1,522 ప్రమాదాలు జరగ్గా 373 మంది మృతి చెందారని, 1,416 మంది గాయపడ్డారని తెలిపారు. 2022లో పోలీస్ శాఖ నివేదిక ప్రకారం 111 బ్లాక్ స్పాట్లు ఉన్నాయని, వాటిపై తుది నివేదిక సమర్పించి, ఆయా ప్రాంతాల్లో భవిష్యత్తులో ప్రమాదాలు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు. రహదారి భద్రతపై ప్రజలను చైతన్యం చేయడంలో యువత, ఎన్జీఓలు తదితరులు వినూత్న జాగృతి కార్యక్రమాలు నిర్వహించేలా ప్రోత్సహించాలని సమన్వయ శాఖల అధికారులకు సూచించారు. సమావేశంలో ట్రాఫిక్ డీసీపీ కె.చక్రవర్తి, డీఎంహెచ్ఓ డాక్టర్ ఎం.సుహాసిని, ఆర్అండ్‌బీ ఎస్ఈ వి.కె.విజయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

హిట్ అండ్ రన్ కేసుల్లో పెరిగిన పరిహారం

హిట్ అండ్ రన్ కేసుల్లో ప్రమాద పరిహారం పొందడంలో ఇబ్బందులు తొలగించేందుకు సోలాషియం స్కీం స్థానంలో హిట్ అండ్ రన్ స్కీం–2022 అందుబాటులోకి వచ్చిందని కలెక్టర్ తెలిపారు. ఈ కేసులో తీవ్ర గాయమైనప్పుడు రూ.12,500 నుంచి రూ.50 వేలకు, మరణం సంభవించినప్పుడు రూ.25 వేల నుంచి రూ.2 లక్షలకు పరిహారాన్ని పెంచారని పేర్కొన్నారు.

మహిళా ఉద్యోగులకు అండదండలు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): రాష్ట్ర ప్రభుత్వంలోని వివిధ విభాగాల్లో విధులు నిర్వర్తిస్తున్న మహిళా ఉద్యోగులకు ఏపీ ఎన్జీఓ సంఘం అండగా ఉందని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కె.వి.శివారెడ్డి పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సంఘం జిల్లా, రాష్ట్ర విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో గాంధీనగర్‌లోని ఎన్జీఓ సంఘం భవనంలో మహిళా ఉద్యోగులకు బుధవారం క్రీడల పోటీలు నిర్వహించారు. గురువారం వ్యాస రచన, వక్తృత్వ, పాటలు, నృత్యాంశాల్లో పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా శివారెడ్డి మాట్లాడుతూ.. మహిళా ఉద్యోగుల హక్కుల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. సంఘంలోని మహిళా విభాగం కూడా ఎంతో క్రియాశీలకంగా పోరాటాల్లో పాల్గొంటోందని అభినందించారు. మహిళా ఉద్యోగులు విధులు నిర్వర్తిస్తున్న కార్యాలయాల్లో ప్రత్యేక సౌకర్యాల కల్పన కోసం సంఘం కృషి చేస్తోందన్నారు. ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు ఎ.విద్యాసాగర్ మాట్లాడుతూ.. ఈ పోటీలు శుక్రవారంతో ముగుస్తాయన్నారు. ముగింపు కార్యక్రమంలో విజేతలకు బహుమతి ప్రదానం చేస్తామని పేర్కొన్నారు. ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి ఎండీ ఇక్బాల్, క్యాపిటల్ సిటీ ప్రెసిడెంట్ నాగభూషణం, కార్యదర్శి సూర్యనారాయణరెడ్డి, రాష్ట్ర మహిళా విభాగం విభాగం చైర్ పర్సన్ వి.నిర్మల కుమారి, కన్వీనర్ పి.మాధవి, కోశాధికారి శివలీల, రాష్ట్ర ప్రచార విభాగం కార్యదర్శి బి.జానకి, మహిళ విభాగం రాష్ట్ర కార్యదర్శి బి.తులసీరత్నం, ఎం.రాజ్యలక్ష్మి, వి.శాంతిశ్రీ, క్యాపిటల్ సిటీ సంయుక్త కార్యదర్శి ఎం.సరస్వతి, విజయవాడ నగర సంయుక్త కార్యదర్శి విజయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

GOVERNMENT OF ANDHRA PRADESH
MUNICIPAL ADMINISTRATION DEPARTMENT
MACHILIPATNAM MUNICIPAL CORPORATION
'e'- PROCUREMENT NOTICE
Tender Notice No. 27 & 28/MMC/MPLADS/MGF/2023-24; Dt. 14.03.2024

Number of Works = 2	Notice No.27	Notice No.28
Value of Works (ECV)	1680152.00	840000.00
Bid document Download starting Date	14.03.2024@ 06:00PM	14.03.2024@ 06:00PM
Bid document Download End Date	30.03.2024@10:00AM	22.03.2024@10:00AM
Last Date & time for Receipt of Bids	30.03.2024@ 10:30AM	22.03.2024@ 10:30AM
Technical Bid opening date	30.03.2024@ 11:00AM	22.03.2024@ 11:00AM

Name and Address : Municipal Commissioner, Machilipatnam Municipal Corporation, Pin code No. 521 001 FAX 08672-222856
Further details can be seen @ 'e'-procurement market place www.apeprocurement.gov.in
Sd/- (CH.V.V.S.BAPIRAJU)
Municipal Commissioner
Machilipatnam Municipal Corporation

క్లుప్తంగా

వైఎస్సార్ సీపీ హయాంలోనే డివిజన్ అభివృద్ధి



ఆటోనగర్(విజయవాడతూర్పు): డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ గురువారం డివిజన్‌లో విస్తృతంగా పర్యటించారు. 15వ డివిజన్ కాలువగట్టు ప్రాంతంలో గడప గడపకి మీ అవినాష్ అన్న హామీ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి చేసిన అభివృద్ధి గురించి స్థానికులకు వివరించారు. ఈ సందర్భంగా దుర్గ మాట్లాడుతూ రామలింగేశ్వరనగర్ కాలువగట్టు ప్రాంతంలో సుమారు 1000 గడపలు ఉన్నాయని తెలిపారు. ప్రజలకు తాగునీటి సమస్యను తీర్చేందుకు గాను రూ.1.50 కోట్లతో పైపులైన్ వేశామన్నారు. 15వ డివిజన్‌లో ఇప్పటికే 95 శాతం పైగా అభివృద్ధి చేశామని పేర్కొన్నారు. రూ.33 కోట్లతో డివిజన్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయన్నారు. ఇంటింటికి ఆమె వెళ్లి స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు ఆళ్ల చెల్లారావు, డివిజన్ అధ్యక్షులు వెంకటరెడ్డి, వివిరెడ్డి, మురళి, నిమ్మల కృష్ణ, డీవీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య సమస్యలపై అవగాహన



లబ్బీపేట(విజయవాడతూర్పు): ఆరోగ్య సమస్యలపై ప్రజలకు అవగాహన కలిగించేందుకు సిద్ధార్థ ఫార్మసీ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ వలంటీర్లు వారం రోజుల పాటు ఫీల్డ్ విజిట్ చేపడుతున్నారు. అందులో భాగంగా నగరంలోని ఏబీజే కాలనీలో గురువారం ఆరోగ్య శిబిరం ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలనీలో ప్రజల ఆరోగ్య సమస్యలు తెలుసుకోవడంతో పాటు, ప్రథమ చికిత్స, వడదెబ్బ, రుతుస్రావం, పోషకాహార లోపాలు వంటి అంశాలపై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎ సునీత, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ జె సుశాంత్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న నేతృత్వంలోనే నగరాభివృద్ధి



పటమట(విజయవాడ తూర్పు): ముఖ్యమంత్రి వైఎస్ జగన్ నేతృత్వంలోనే విజయవాడ తూర్పు నియోజకవర్గం అభివృద్ధి చెందిందని వైఎస్సార్ సీపీ తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జ్ దేవినేని అవినాష్ అన్నారు. పటమట చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియంలో వాకర్స్, క్రీడాకారులు, యోగ సభ్యులతో అవినాష్ గురువారం బేటీ అయ్యారు. ఈ సందర్భంగా అవినాష్ మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలతో పేదరిక నిర్మూలన సాధ్యమవుతుందని చెప్పారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని ఆదరించి రాష్ట్రాభివృద్ధికి తోడ్పాటునందించాలని కోరారు.

పీహెచ్‌సీల్లో డీఎంహెచ్ఓ ఆకస్మిక తనిఖీలు



లబ్బీపేట(విజయవాడతూర్పు): జిల్లాలో 24 గంటల పీహెచ్‌సీలు పనితీరును తెలుసుకునేందుకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ మాచర్ల సుహాసిని బుధవారం రాత్రి మూడు పీహెచ్‌సీల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాత్రి వేళల్లో సిబ్బంది అందుబాటులో ఉంటున్నారా, సేవలు ఎలా ఉన్నాయో తెలుసుకునేందుకు ఈ తనిఖీలు నిర్వహించారు. అందులో భాగంగా గంపలగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని రాత్రి 10.10 గంటల సమయంలో పరిశీలించారు. అక్కడ విధుల్లో ఉండాల్సిన సిబ్బంది అందుబాటులో ఉన్నారా లేదా అటెండెన్స్ రిజిష్టర్ చూశారు. అనంతరం రాత్రి 10.50 గంటలకు ఏ.కొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఇడీడీ క్యాలెండర్, డెలివరీ రూమ్ సౌకర్యాలు, మందులు అందుబాటు వంటి వాటిని పరిశీలించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం అర్ధరాత్రి 12 గంటలకు జి.కొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి అక్కడ సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైద్యులు, సిబ్బంది ప్రసూతి సేవలను 24 గంటలు అందుబాటులో ఉండాలని, అందుకు అనుగుణంగా విధులకు హాజరు కావాలని సూచించారు. తమ తనిఖీల్లో గైర్హాజరు అయినట్లు గుర్తిస్తే షోకాజ్ నోటీసుతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

అందుబాటులో ఆధునిక వైద్యం

- యూపీహెచ్‌సీల్లో మెరుగైన సేవలు
- విజయవాడలో 43 యూపీహెచ్‌సీలు
- తూర్పులో 13 ఆస్పత్రులు
- వాటిలో మూడింటికి కొత్త భవనాలు
- 63 రకాల పరీక్షలు నిర్వహిస్తున్న వైనం
- ప్రతిరోజూ 60 నుంచి 150 మందికి వైద్య పరీక్షలు



లబ్బీపేట ఆరోగ్య కేంద్రంలో ఆధునిక పరికరాలతో పరీక్షలు చేస్తున్న దృశ్యం

లబ్బీపేట(విజయవాడతూర్పు): పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రిలకు దీటుగా వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నారు. ప్రతి యూపీహెచ్‌సీకి అధునాతన పరికరాలు సమకూర్చడంతో పాటు, నిపుణులైన సిబ్బందిని నియమించడంతో ప్రైవేటు ఆస్పత్రులకు వెళ్లే అవసరం లేకుండా అన్ని పరీక్షలు ఇంటి సమీపంలోనే చేస్తున్నారు. ఒకప్పుడు విజయవాడలో 22 యూపీహెచ్‌సీలు ఉండగా, ఇప్పుడు ప్రతి 25 వేల మంది జనాభాకు ఒకటి చొప్పున 41 ఏర్పాటు చేశారు. దీంతో పట్టణ పేదలు వ్యాధి నిర్ధారణ పరీక్షల కోసం పెద్దాస్పత్రులకు పరుగులు తీయాల్సిన అవసరం లేకుండా, తాము నివశించే ఇంటి సమీపంలోని ఆధునిక వైద్యం అందుబాటులోకి వచ్చింది. అక్కడ అన్ని రకాల పరీక్షలు చేయడంతో పాటు, మందులు సైతం ఉచితంగా అందజేస్తున్నారు. అంతేకాదు ప్రసవాలు సైతం చేసే స్థాయిగా చేరుకున్నారు. గర్భిణులకు అల్ట్రాసౌండ్ స్కానింగ్ చేసేందుకు మెషిన్‌లు, గైనకాలజిస్ట్‌లను కూడా అందుబాటులోకి తెచ్చారు. యూపీహెచ్‌సీలో 63 రకాల పరీక్షలు, 182 రకాల మందులు అందుబాటులో ఉంటున్నాయి.

అన్ని రకాల సదుపాయాలు

విజయవాడ తూర్పు నియోజకవర్గంలో 13 వైఎస్సార్ యూపీహెచ్‌సీలు అందుబాటులో ఉన్నాయి. భ్రమరాంబపురం, కృష్ణలంక, రాణిగారితోట, బాలాజీనగర్, రామలింగేశ్వరనగర్, లబ్బీపేట, పటమట అంబేడ్కర్‌కాలనీ, పటమటలంక, ఏపీఐఐసీ కాలనీ, క్రీస్తురాజుపురం, గుణదల గంగిరెద్దుల దిబ్బ, కార్మికనగర్, గులాంమొహిద్దీన్‌నగర్‌లలో సేవలు అందిస్తున్నాయి. వాటిలో భ్రమరాంబపురం, గుణదల గంగిరెద్దుల దిబ్బ, ఏపీఐఐసీ కాలనీల్లో ఒక్కో సెంటర్‌కు రూ. కోటిన్నర వ్యయంతో నూతన భవనాలు నిర్మాణం చేపట్టారు. వాటిలో డాక్టర్స్ రూమ్‌లు, పది పడకలతో వార్డు, ల్యాబొరేటరీ వంటి అన్ని సౌకర్యాలు ఉన్నాయి. ప్రతి యూపీహెచ్‌సీలో వైద్యుడు, ఇద్దరు స్టాఫ్‌నర్సులు, ఒక ఫార్మసిస్టు, ఒక ల్యాబ్ టెక్నీషియన్, కంప్యూటర్ ఆపరేటర్, లాస్ట్ గ్రేడ్ వర్కర్ విధులు నిర్వహిస్తున్నారు.

63 రకాల వ్యాధి నిర్ధారణ పరీక్షలు

పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో 63 రకాల వ్యాధి నిర్ధారణ పరీక్షలతో పాటు, 182 రకాల మందులు అందుబాటులో ఉంచుతున్నారు. అక్కడ సీబీపీ, లివర్ ఫంక్షన్ టెస్ట్, కిడ్నీ ఫంక్షన్ టెస్ట్, లిపిడ్ ప్రొఫైల్, మలేరియా, డెంగీ, టైఫాయిడ్, ఎలక్ట్రాలసిస్ వంటి పరీక్షలను అత్యాధునిక పరికరాలపై చేస్తున్నారు. వ్యాధి నిర్ధారణ పరీక్షల కోసం అత్యాధునిక పరికరాలను సమకూర్చడంతో పాటు, వాటిపై పరీక్షలు చేసేందుకు అనుభవజ్ఞులైన ప్రొఫెసర్‌లతో ల్యాబ్ టెక్నీషియన్స్‌కు శిక్షణ ఇప్పించారు. దీంతో గర్భిణులు, బాలింతలు, రోగులకు అవసరమైన అన్ని పరీక్షలు ఇక్కడే నిర్వహిస్తున్నారు.

ప్రతి రోగికీ ఎలక్ట్రానిక్ ఐడీ

పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వెళ్లిన ప్రతి రోగికి ఎలక్ట్రానిక్ ఐడీ క్రియేట్ చేస్తారు. ఆధార్ నంబరు, ఫోన్ నంబరు ఆధారంగా క్రియేట్ చేసే ఐడీలో వారి ఆరోగ్య వివరాలు, పరీక్షా ఫలితాలను కూడా నమోదు చేయడంతో, వారు ఎప్పుడు ఆస్పత్రికి వచ్చినా గతంలో పొందిన చికిత్స వివరాలు, వ్యాధులు అందులో చూసి తెలుసుకునే అవకాశం ఉంది. ప్రస్తుతం ఆధునిక సేవలు అందిస్తుండటంతో యూపీహెచ్‌సీలకు వచ్చే రోగుల సంఖ్య కూడా బాగా పెరిగింది. ఒక్కో యూపీహెచ్‌సీకి 60 నుంచి 150 మంది రోగులు వస్తున్నారు.

ఆరోగ్య కేంద్రాల రూపు రేఖలు మారాయి



నగరంలో కొత్తగా నిర్మించిన యూపీహెచ్‌సీల్లో అత్యాధునిక సౌకర్యాలు అందుబాటులోకి వచ్చాయి. గతంలో అరకొర సౌకర్యాలతో నిర్వహించిన ఆరోగ్య కేంద్రాల రూపురేఖలు మారిపోయాయి. ఏపీఐఐసీ కాలనీలో నిర్మించిన యూపీహెచ్‌సీలో అన్ని రకాల పరీక్షలు చేస్తున్నారు. వైద్య రంగానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నారు. ప్రజలకు నాణ్యమైన సేవలు అందించేందుకు సౌకర్యాలు కల్పించారు.

– గల్లా పద్మావతి, ఇన్‌ఛార్జి, 4వ డివిజన్

అన్ని రకాల పరీక్షలు చేస్తున్నాం



ప్రస్తుతం పీహెచ్‌సీ, యూపీహెచ్‌సీల్లో అత్యాధునిక వ్యాధి నిర్ధారణ పరికరాలు అందుబాటులోకి వచ్చాయి. దీంతో అన్ని రకాల పరీక్షలు చేస్తున్నాం. మలేరియా, టైఫాయిడ్ వంటి జ్వర నిర్ధారణ పరీక్షలతో పాటు, లిపిడ్ ప్రొఫైల్, సిరమ్ క్రియాటిక్, లివర్ ఫంక్షన్ టెస్ట్, సీబీపీ వంటి పరీక్షలు చేస్తున్నాం. ప్రజలు సైతం సౌకర్యాలను సద్వినియోగం చేసుకుంటున్నారు. రోగుల సంఖ్య కూడా పెరిగింది.

– టి.విజయ్‌కుమార్, జిల్లా కార్యదర్శి, ఏపీ స్టేట్ గవర్నమెంటు మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్స్ అసోసియేషన్

సంక్షేమాభివృద్ధితో సంతోషంగా ప్రజలు



సంక్షేమ పథకాలు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేస్తున్న దేవినేని అవినాష్



చిరువ్యాపారులకు బండ్లను అందజేస్తున్న దేవినేని అవినాష్

వైఎస్సార్ సీపీ తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి దేవినేని అవినాష్

కృష్ణలంక(విజయవాడతూర్పు): సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారని, మళ్లీ జగనన్న సీఎం కావాలని కోరుకుంటున్నారని వైఎస్సార్ సీపీ తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి దేవినేని అవినాష్ అన్నారు. రాణిగారితోట, 18వ డివిజన్‌లో కంచెర్ల కోటయ్య వీధి, తారకరామనగర్ కరకట్ట ప్రాంతాల్లో గురువారం గడప గడపకు మీ అవినాష్ అన్న హామీ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి 58 నెలల కాలంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి పనులు వివరించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మీ అవినాష్ అన్న హామీ పేరుతో ముద్రించిన మ్యానిఫెస్టో కరపత్రాలు పంపిణీ చేసి 2024 వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఆధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీలన్నింటిని నెరవేరుస్తామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా అవినాష్ మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం అంటేనే ప్రజలకు జగనన్న గుర్తుకొస్తున్నారని చెప్పారు. కృష్ణలంక ప్రాంత వాసుల ఇళ్ల పట్టాల సమస్య తీర్చిన ఘనత సీఎం జగన్‌మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. ఈనాడు, ఆంధ్రజ్యోతి ప్రభుత్వంపై అబద్ధపు ప్రచారాలు చేయటమే పనిగా పెట్టుకున్నాయన్నారు. స్థానిక ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ ఓటమి భయంతోనే దిగజారుడు మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు. తూర్పులో గద్దె పని అయిపోయిందని, తనపై ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓడిపోతాననే భయంతో పచ్చ పత్రికలను అడ్డుపెట్టుకుని అసత్య ప్రచారాలకు తెరలేపారని మండిపడ్డారు. నీచ రాజకీయాలకు బ్రాండ్ అంబాసిడర్‌లు టీడీపీ నేతలని అన్నారు. గీతాంజలి పొందిన లబ్ధిపై సంతోషం వ్యక్తం చేస్తే చూసి తట్టుకోలేక ట్రోలింగులు, పోస్టింగులు పెట్టి ఆమె మృతికి టీడీపీ నేతలు కారకులయ్యారని తెలిపారు. తలకిందులుగా తపస్సు చేసిన నారా లోకేష్ జీవితంలో ఎమ్మెల్యే కాలేడని చెప్పారు. రాష్ట్రంలోని కాపు నేతలు సైతం పవన్‌కల్యాణ్‌ను చీదరించుకుంటున్నారన్నారు. కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ వెంకట సత్యనారాయణ,డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చిరు వ్యాపారులకు ఉచితంగా బండ్లు పంపిణీ

కృష్ణలంక(విజయవాడతూర్పు): రాజకీయాలకు అతీతంగా విద్య, ఉపాధి, వైద్య సహాయం అవసరమైన ప్రతి ఒక్కరికీ దేవినేని నెహ్రూ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా విస్తృతంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ట్రస్ట్ చైర్మన్, వైఎస్సార్ సీపీ తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి దేవినేని అవినాష్ అన్నారు. రాణిగారితోట, 17వ డివిజన్‌లో డివిజన్ వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద గురువారం జరిగిన కార్యక్రమంలో నాలుగు నిరుపేద కుటుంబాలకు జీవనోపాధి నిమిత్తం ట్రస్ట్ ద్వారా ఉచితంగా నాలుగు బండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అవినాష్ మాట్లాడుతూ డివిజన్‌కు చెందిన నలుగురు చిరువ్యాపారులు అద్దె బండ్లతో ఇబ్బందులు పడుతున్నామని, తమకు జీవనోపాధి నిమిత్తం ఆర్థిక సహాయం చేయాలని కోరారని తెలిపారు. వెంటనే ట్రస్ట్ ద్వారా ఆ నలుగురికి రూ.లక్ష విలువైన మూడు తోపుడు బండ్లు, ఒక టిఫిన్ బండిని అందజేశామన్నారు. బండ్లను వినియోగించుకుని ఆర్థికంగా స్థిరపడాలని ఆకాంక్షించారు. డెప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, స్థానిక కార్పొరేటర్ తంగిరాల రామిరెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్



ఇఫ్తార్ విందులో అవినాష్



లబ్బీపేట(విజయవాడతూర్పు): మత సామరస్యానికి ప్రతీకగా రంజాన్ ఇఫ్తార్ విందులు నిలుస్తాయని వైఎస్సార్ సీపీ తూర్పు ఇన్‌చార్జి దేవినేని అవినాష్ అన్నారు. ఆయన గురువారం లబ్బీపేట పెద్ద మసీదులో జరిగిన ఇఫ్తార్‌లో పాల్గొని ముస్లింలతో కలిసి గంజి సేవించారు. ఈ సందర్భంగా దేవినేని అవినాష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముస్లింలకు అన్ని విధాలుగా అండగా నిలుస్తున్నారని చెప్పారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా మైనార్టీలకు ఉప ముఖ్యమంత్రి పదవి ఇచ్చినట్లు పేర్కొన్నారు. ముస్లింలందరూ సుఖసంతోషాలతో ఉండాలని అల్లాహ్‌ను కోరుకుంటున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రజల కోసం, ప్రత్యేకంగా ముస్లిం, మైనార్టీల అభివృద్ధికి నిరంతరం పనిచేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి అల్లాహ్ ఆశీస్సులు మెండుగా ఉండాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. నగర పాలక సంస్థ కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ అలీం. వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ మీర్ హుస్సేన్, వైఎస్సార్‌సీపీ మండల పార్టీ అధ్యక్షుడు ఎండీ రిజ్వాన్, నాయకులు నాహీద్, ఎస్‌కే సుభానీ తదితరులు పాల్గొన్నారు.

నూతన వస్త్రాల బహూకరణ

భవానీపురం(విజయవాడపశ్చిమ): స్థానిక గుండారపు సోమయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పశ్చిమ నియోజకవర్గం గట్టు వెనుక ప్రాంతంలోని నగరపాలక సంస్థ శానిటరీ సిబ్బందికి నూతన వస్త్రాల బహూకరణ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ట్రస్ట్ సేవా కార్యక్రమంలో భాగంగా పేద వ్యక్తులకు ఇస్త్రీ బండి, రెండు టిఫిన్ బండ్లు అందచేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ హరిబాబు మాట్లాడుతూ తన తండ్రి సోమయ్య పేరుతో ఏర్పాటు చేసిన ట్రస్ట్ ద్వారా ప్రతి ఏడాది శానిటరీ సిబ్బందికి కొత్త దుస్తులు అందిస్తున్నామని తెలిపారు.

ఏపీఎస్పీఎఫ్ సిబ్బందికి కంటి వైద్య పరీక్షలు



గాంధీనగర్(విజయవాడసెంట్రల్): ఆంధ్రప్రదేశ్ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ (ఏపీ ఎస్పీఎఫ్) విజయవాడ యూనిట్ అధికారులు, సిబ్బందికి ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. విజయవాడ ముత్యాలంపాడు గవర్నమెంట్ ప్రింటింగ్ ప్రెస్ వద్ద కార్యాలయంలో ఏపీఎస్పీఎఫ్ డీజీ డాక్టర్ త్రివిక్రమ వర్మ, ఐజి రామిరెడ్డి ఆదేశాల మేరకు గురువారం ఈ వైద్య శిబిరం నిర్వహించారు. అగర్వాల్ ఐ హాస్పిటల్ వైద్యులు పాల్గొని 245 మంది సిబ్బందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఎస్పీఎఫ్ కమాండెంట్ ఎం.శంకర్‌రావు మాట్లాడుతూ సిబ్బందికి కంటి సమస్యలు ఉంటే తెలుసుకుని వైద్య పరీక్షలు చేయించాలనే ఉద్దేశంతో శిబిరం ఏర్పాటు చేశామని చెప్పారు. విజయవాడ యూనిట్ అసిస్టెంట్ కమాండ్ పీవీ ఎస్ఎన్ మల్లికార్జునరావు మాట్లాడుతూ అధికారులు, సిబ్బందికి పూర్తి స్థాయిలో వైద్య పరీక్షలు చేశామని తెలిపారు. అలాగే పరీక్షలు నిర్వహించిన డాక్టర్ అగర్వాల్ ఆసుపత్రి సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ కామేశ్వరరావు, ఎస్ఐ ఫణి కుమార్, ఏఎస్ఐ భాను ప్రకాష్ రెడ్డి ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థినికి వినికిడి యంత్రం అందజేత



వినికిడి యంత్రాన్ని అందజేస్తున్న యలమంచిలి జయప్రకాష్, ట్రస్ట్ సభ్యులు

మొగల్రాజపురం(విజయవాడ తూర్పు): సహాయం అవసరమైన వారికి చేయడంలోనే నిజమైన ఆనందంగా ఉంటుందని వైఎన్నార్ చారిటీస్ చైర్మన్, వైఎస్సార్ సీపీ 8వ డివిజన్ ఇన్‌చార్జ్ యలమంచిలి జయప్రకాష్ చెప్పారు. గిరిపురంలో నివాసం ఉంటున్న కంభంపాటి కిషోర్ కుమార్తె యశ్విత (15) పదో తరగతి విద్యార్థినికి రూ.18 వేలు విలువ గల వినికిడి యంత్రాన్ని వైఎన్నార్ చారిటీస్ ద్వారా కొనుగోలు చేసి యశ్వితకు సంజీవని ఆసుపత్రి ఆవరణలో గురువారం ఉచితంగా అందచేశారు. సంజీవని ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ చింతల వెంకటరాజేష్, చావా రఘు, శివతో పాటుగా ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు. యలమంచిలి జయప్రకాష్ మాట్లాడుతూ తరగతి గదిలో పాఠాలు వినే సమయంలో యశ్విత చాలా ఇబ్బంది పడుతుందని కుటుంబసభ్యులు తన దృష్టికి తీసుకొచ్చారని తెలిపారు. వెంటనే ఆసుపత్రిలో పరీక్షలు నిర్వహించి ఆమెకు అవసరమైన వినికిడి యంత్రాన్ని తమ ట్రస్ట్ ద్వారా ఉచితంగా అందచేస్తున్నామన్నారు. సహాయం అవసరమైన వారికి అందించడంతో తమ ట్రస్ట్, వైఎస్సార్ సీపీ ఎల్లప్పుడూ ముందుంటుదన్నారు.

ప్రజలను రెచ్చగొట్టేందుకే పౌరసత్వ బిల్లు

మైనార్టీ నాయకుడు, కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ అలీమ్



లబ్బీపేట(విజయవాడతూర్పు): ప్రజలను రెచ్చగొట్టడానికి ఎన్నికల ముందు పౌరసత్వ చట్టసవరణ బిల్లును తెరమీద తీసుకొచ్చారని వీఎంసీ కో ఆప్షన్ మెంబర్, మైనార్టీ నాయకుడు సయ్యద్ అలీమ్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన పౌరసత్వ చట్ట సవరణ బిల్లును నిలిపివేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన గురువారం మీడియాతో మాట్లాడుతూ ప్రజలు సామరస్యంగా కులమతాలకు అతీతంగా జీవిస్తున్న దేశంలో ఇలాంటి చట్టం తీసుకురావటం సరికాదని తెలిపారు. ఇది హక్కులను హరించడమేనని పేర్కొన్నారు. పార్లమెంట్‌న ఆమోదించి నాలుగేళ్లకు నోటిఫై ఇవ్వటం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ముస్లింలను ద్వితీయ శ్రేణి పౌరులుగా మార్చాలని గాడ్సే సిద్ధాంతాన్ని అమలు చేయడానికి ఈ నోటిఫికేషన్ వచ్చిందని ధ్వజమెత్తారు. బీజేపీ మతోన్మాత విధానాలను ప్రతి ఒక్కరూ ఖండించాలని పిలుపునిచ్చారు. పౌరసత్వ చట్ట సవరణ బిల్లును నిలిపివేయాలని డిమాండ్ చేశారు. బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతి ఒక్కరూ నిరసించాలని కోరారు.

వినియోగదారుల హక్కులపై అవగాహన



విద్యార్థినులకు క్రీడా పరికరాలు అందిస్తున్న బీఐఎస్ అధికారులు

లబ్బీపేట(విజయవాడతూర్పు): విద్యార్థులు, యువత వినియోగదారుల హక్కులపై అవగాహన పెంచుకోవాలని మినిస్ట్రీ ఆఫ్ కన్సూమర్ ఎఫైర్స్‌కు చెందిన బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ విజయవాడ బ్రాంచి అసిస్టెంట్ డైరెక్టర్ దరూర్ అఖిల్ అన్నారు. ప్రపంచ వినయోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం పటమటలోని కోనూరు బసవపున్నయ్య జిల్లా పరిషత్ స్కూల్‌లో విద్యార్థులకు వినియోగదారుల హక్కులపై అవగాహన కల్పించేందుకు మనక్ మహోత్సవం నిర్వహించారు. అందులో భాగంగా సురక్షితమైన నాణ్యమైన వస్తువులను అందించడం, ఎగుమతులు, దిగుమతుల ప్రత్యామ్నాయాలను ప్రోత్సహించడం, హాల్ మార్కింగ్ స్టాండరైజేషన్, సర్టిఫికేషన్ టెస్టింగ్ వంటి వాటిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా దరూర్ అఖిల్ ప్రమాణాల ప్రాముఖ్యత గురించి యువతకు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆయా అంశాలపై పోటీలు నిర్వహించారు. విజేతలకు అల్ట్రాటెక్ సిమెంట్స్, ఏబీజీ గ్రూప్స్ నుంచి వివిధ క్రీడా వస్తువులు అందచేశారు. ఈ కార్యక్రమంలో సిమెంట్స్ క్వాలిటీ కంట్రోల్ మేనేజర్ జయదీప్, సీతారెడ్డి, రవికుమార్, పి చిట్టిబాబు, జయదీప్, అశ్వంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

త్రిబుల్ ఆర్ సెంటర్ ప్రారంభానికి సిద్ధం చేయండి

మున్సిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్



అధికారులకు ఆదేశాలు ఇస్తున్న కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

భవానీపురం(విజయవాడపశ్చిమ): విజ్ఞాన కేంద్రంగా తీర్చిదిద్దిన త్రిబుల్ ఆర్ నాలెడ్జ్ సెంటర్‌ను అతి త్వరలో ప్రారంభోత్సవం చేసేందుకు సిద్ధం చేయాలని మున్సిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. వ్యర్థ నిర్వహణలో ప్రజలకు అవగాహన కల్పించడమే కాకుండా ప్రజల్లో చైతన్యాన్ని కలిగిస్తూ జ్ఞానాన్ని పెంచేందుకు అజిత్‌సింగ్‌నగర్‌లోని ఎక్సెల్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్‌లోగల నిర్మిస్తున్న త్రిబుల్ ఆర్ సెంటర్‌ను ఆయన గురువారం అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్సెల్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్‌లో నిర్మిస్తున్న త్రిబుల్ ఆర్ నాలెడ్జ్ సెంటర్ నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయని తెలిపారు. నగరానికి మరింత మెరుగులు దిద్దటమే కాకుండా నగర ప్రజల్లో వ్యర్థ నిర్వహణ గురించి అవగాహన కల్పించే త్రీడీ సూక్ష్మ నమూనాలు, అవి పని చేసే విధానాన్ని ఈ సెంటర్‌లో ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. నగరంలోని వ్యర్థాలను సేకరించి ఇక్కడ డంప్ చేసే ప్రాంతమైనప్పటికీ ఎంతో సుందరంగా, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించచటంతోపాటు కాలుష్యాన్ని తగ్గించే అందమైన మొక్కలను నాటి ప్రజలను ఆకట్టుకునే విధంగా త్రిబుల్ ఆర్ సెంటర్‌ను తయారు చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. కార్యక్రమంలో ఆయనతోపాటు అడిషనల్ కమిషనర్ (ప్రాజక్ట్స్) కె సత్యవతి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (పార్క్స్) ఎఎస్ఎన్ ప్రసాద్ తదితరులు ఉన్నారు.

అభివృద్ధి పనులపై చైర్మన్ సమీక్ష



మాట్లాడుతున్న చైర్మన్ రాంబాబు

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో అభివృద్ధి పనులపై చైర్మన్ కర్నాటి రాంబాబు ఇంజనీరింగ్ అధికారులతో గురువారం సమీక్షించారు. మహా మండపం 7వ అంతస్తులోని చైర్మన్ చాంబర్‌లో నిర్వహించిన సమావేశంలో మల్లేశ్వర స్వామి వారి ఆలయం తుది పనులు, యాగశాల, పూజా మండపాల పనులతో పాటు లడ్డూ, అన్నదానం, క్యూలైన్ల పనుల గురించి చర్చించారు. పనులను సాధ్యమైనంత త్వరగా ప్రారంభించడంతో పాటు దసరా నాటికి పూర్తి చేసేలా చూడాలని కోరారు. సమావేశంలో ఈఈలు కోటేశ్వరరావు, ఎల్.రమాదేవి, డీఈలు, ఏఈలు పాల్గొన్నారు.

బైక్ ఢీకొని మహిళకు తీవ్రగాయాలు

అజిత్‌సింగ్‌నగర్(విజయవాడసెంట్రల్): రోడ్డుపై నడుచుకుంటూ పనికి వెళ్తున్న ఓ పారిశుద్ధ్య కార్మికురాలిని గుర్తు తెలియని బైక్ ఢీకొనడంతో తీవ్రగాయాలైన ఘటన సింగ్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. గవర్నమెంట్ ప్రెస్ సమీపంలోని ముత్యాలంపాడుకు చెందిన శ్రీల నాగదుర్గ కార్పొరేషన్‌లో పారిశుద్ధ్య కార్మికురాలిగా పనిచేస్తుంది. బుధవారం మధ్యాహ్నం ఇంటి నుంచి పనికి వెళ్లేందుకు బుడమేరు మీదుగా నడుచుకుంటూ వెళ్తుండగా వెనుక నుంచి అతివేగంగా వచ్చిన ఓ బైక్ బలంగా ఆమెను ఢీకొట్టింది. దీంతో ఆమె తలకు, ఎడమ చేతికి తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు వెంటనే 108కు ఫోను చేసి ఆమెను చికిత్స నిమిత్తం ప్రభుత్వ హాస్పటల్‌కు తరలించారు. ప్రస్తుతం ఆమె పరిస్థితి ఆందోళనకరంగా ఉందని, ఐసీయూలో చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
విజయవాడ ఈస్ట్ :
99122 20539, 90101 31135
Office mail : sakshiads@gmail.com

భగ్గుమన్న పొత్తు బంధం

టీడీపీ రెండో జాబితా ప్రకటన వెలువడగానే రాష్ట్రవ్యాప్తంగా దుమారం


కొవ్వూరులో జవహర్ ఇంటి వద్ద టైర్లు తగులబెడుతున్న టీడీపీ కార్యకర్తలు


పెందుర్తిలో రాజీనామా పత్రాలను ప్రదర్శిస్తున్న టీడీపీ నాయకులు


బి.కొత్తకోటలో రాస్తారోకో చేస్తున్న శంకర్ వర్గీయులు

సాక్షి నెట్‌వర్క్: పొత్తులతో ఎన్నికల గోదారి ఈదాలన్న చంద్రబాబు ఎత్తుగడ టీడీపీ పుట్టి ముంచుతోంది. ఇప్పటికే మూడు గ్రూపులు ఆరు కుంపట్లుగా రచ్చరచ్చగా ఉన్న టీడీపీ పరిస్థితి తాజాగా మిత్రపక్షాలు జనసేన, బీజేపీలకు సీట్ల కేటాయింపుతో పూర్తిగా రోడ్డున పడింది. చంద్రబాబు గురువారం తమ పార్టీ అభ్యర్థుల రెండో జాబితా ప్రకటించగానే భగ్గుమన్న టీడీపీ తమ్ముళ్లు అధినేతపై నిప్పులు చెరిగారు. పార్టీ కోసం శ్రమించిన వారిని పక్కనపెట్టి డబ్బు మూటలతో దిగిన ప్యారాచూట్ నాయకులకు టికెట్లు కేటాయించారని మండిపడ్డారు. పార్టీకోసం పనిచేసిన వారిని పక్కనపెట్టి కేవలం డబ్బులకే ప్రాధాన్యత ఇచ్చారని టీడీపీ అధినేత చంద్రబాబు, లోకేశ్‌పై దుమ్మెత్తిపోశారు. టికెట్ల కేటాయింపులో మరోసారి పునరాలోచించాలని లేనిపక్షంలో పార్టీని ఓడించేందుకైనా వెనుకాడే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా ఫ్లెక్సీలు చించివేసి ర్యాలీలు నిరసనలు తెలిపారు. కొందరు నాయకులు రాజీనామాలు చేశారు. చంద్రబాబు చేసిన మోసానికి ఆగ్రహించిన కార్యకర్తలు రోడ్లపై టైర్లను కాల్చి ఆందోళనలు నిర్వహించారు. మొత్తంగా టీడీపీ రెండో జాబితా ప్రకటించిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర దుమారం చెలరేగింది.

పిఠాపురంలో అసమ్మతి సెగ

కాకినాడ జిల్లా పిఠాపురం నుంచి పోటీ చేస్తున్నట్లు జనసేన అధినేత పవన్ ప్రకటించిన పది నిమిషాలకే అక్కడ టీడీపీలో అసమ్మతి అగ్గి రగిలింది. మాజీ ఎమ్మెల్యే ఎస్‌వీఎస్‌ఎన్ వర్మకు టికెట్ నిరాకరించడంపై ఆ పార్టీ వర్గాలు పిఠాపురంలో గురువారం తీవ్ర స్థాయి ఆందోళనకు దిగాయి. పట్టణంలోని టీడీపీ కార్యాలయం వద్ద వర్మ అనుచరులు, ఆ పార్టీ నేతలు చంద్రబాబుకు, పవన్ కళ్యాణ్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. టీడీపీ జెండాలు, బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ పత్రికలు తగులబెట్టారు. వర్మకు టికెట్ ఇవ్వకపోతే స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దింపి, రెబల్‌గా పోటీ చేయిస్తామని గతంలోనే వారు ప్రకటించారు. అధిష్టానం తన నిర్ణయం మార్చుకోపోతే టీడీపీకి మూకుమ్మడి రాజీనామాలు చేస్తామని, సానుకూల నిర్ణయం ప్రకటించేంత వరకూ టీడీపీ జెండాలు సైతం పట్టుకోబోమని ఇటీవల చెప్పారు. తామంతా రాజీనామాలకు సిద్ధంగా ఉన్నామంటూ సంతకాలు సేకరించారు. ఈ నేపథ్యంలో పవన్ ప్రకటనతో భగ్గుమన్న టీడీపీ నేతలు చంద్రబాబును, పవన్ కళ్యాణ్‌ను తీవ్ర పదజాలంతో దూషించారు. ఇప్పటి వరకూ సీటు వర్మదే అంటూ నమ్మబలికిన చేతకాని లోకేశ్ ఇప్పుడు మాట మార్చి తమను మోసం చేశాడంటూ పలువురు మహిళా నేతలు ఆయనకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రెండు రోజుల్లో క్యాడర్‌తో సమావేశం నిర్వహించి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని వర్మ ప్రకటించారు. పార్టీని నమ్ముకుని ఇప్పటి వరకూ సేవ చేస్తే తనకు కాకుండా ఎవరో స్థానికేతరుడికి సీటు కేటాయించడం దారుణమంటూ పవన్ కళ్యాణ్‌ను స్థానికేతరుడని పరోక్షంగా విమర్శించారు. తాను స్థానికుడినని.. పవన్ స్థానికేతరుడని చెబుతూ ఎవరి కోసమో తన సీటును బదలాయించడం చంద్రబాబు తీసుకున్న తప్పుడు నిర్ణయమని అన్నారు.

కొవ్వూరులో జవ'హరీ'

టీడీపీ తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి కేఎస్ జవహర్‌కు అధిష్టానం మొండిచెయ్యి చూపించింది. కొవ్వూరు టికెట్టు తనకే కేటాయిస్తారని ఇన్నాళ్లూ ధీమాగా ఉన్న ఆయనకు పరాభవం తప్పలేదు. గోపాలపురం మాజీ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావుకు కొవ్వూరు టికెట్టు ఖరారు చేయడం ఆయన కంగు తిన్నారు. కొవ్వూరులోని జవహర్ నివాసానికి ఆయన వర్గీయులు గురువారం పెద్ద ఎత్తున చేరుకున్నారు. చంద్రబాబుతో ఉన్న టీడీపీ ఫ్లెక్సీలు, బ్యానర్లు చించివేసి నిరసన తెలిపారు. కొవ్వూరు సహా 175 స్థానాల్లో వైఎస్సార్‌సీపీ విజయకేతనం ఎగురవేయడం ఖాయమంటూ పలువురు టీడీపీ పార్టీ కార్యకర్తలు పెద్ద పెట్టున నినాదాలు చేశారు. రోడ్డుపై టైర్లు తగులబెట్టారు. సీటు దక్కకపోవడంతో జవహర్ తీవ్ర మనస్తాపానికి లోనయ్యారు. కనీసం జిల్లాలో ఎక్కడో ఒకచోట సర్దుబాటు చేస్తారన్న ఆశ కూడా పోయింది. దీంతో జవహర్ వర్గీయులు అధిష్టానం తీరుపై అగ్గి మీద గుగ్గిలం అవుతున్నారు. టికెట్‌పై ఎటువంటి సానుకూల స్పందనా రాకపోవడంతో జవహర్ తీవ్ర మనస్తాపానికి గురయ్యారు. అనంతరం జవహర్ మీడియాతో మాట్లాడుతూ ఎట్టి పరిస్థితుల్లోనూ తాను కొవ్వూరు నుంచే పోటీ చేస్తానని ప్రకటించడం టీడీపీలో ప్రకంపనలు రేపుతోంది. గత ఎన్నికల్లో గోపాలపురంలో వైఎస్సార్ సీపీ అభ్యర్థి తలారి వెంకట్రావు చేతిలో ఘోర ఓటమి పాలైన ముప్పిడి వెంకటేశ్వరరావుకు కొవ్వూరు టికెట్ ఖరారు చేసిన అధిష్టానంపై టీడీపీ శ్రేణులు మండిపడుతున్నాయి. కొవ్వూరు టీడీపీ అభ్యర్థిగా ముప్పిడి వెంకటేశ్వరరావు ప్రకటించిన తొలి రోజే గ్రూపు రాజకీయాలు భగ్గుమనడం, జవహర్ వర్గీయులు నిరసనలకు దిగడంతో టీడీపీ శ్రేణుల్లో అయోమయంలో పడ్డారు. టీడీపీ నేత పెండ్యాల అచ్చిబాబు, ద్విసభ్య కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బరాయచౌదరి, కంఠమణి రామకృష్ణలు చంద్రబాబును మంగళవారం రాత్రి కలిసి, అభ్యర్థిని ఖరారు చేశారు. డబ్బు మూటలకు అధిష్టానం అమ్ముడుపోయిందని పలువురు నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలువురు నాయకులు ఇప్పటికే పార్టీని వీడే ఆలోచనలో ఉన్నారు.

భగ్గుమన్న కొమ్మాలపాటి వర్గం

పల్నాడు జిల్లా పెదకూరపాడు స్థానం భాష్యం ప్రవీణ్‌కు కేటాయించడంపై మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి కొమ్మాలపాటి శ్రీధర్ అనుచరులు ఒక్కసారిగా భగ్గుమన్నారు. టికెట్ కొమ్మాలపాటికే కేటాయిస్తారని ముందుగా గుంటూరులోని ఆయన నివాసానికి గురువారం ఉదయం అనుచరులు భారీగా చేరుకుని స్వీట్లు, బాణసంచా సిద్ధం చేసుకున్నారు. చివరికి టికెట్ భాష్యం ప్రవీణ్‌కు కేటాయిస్తున్నట్లు ప్రకటించడంతో ఒక్కసారిగా కొమ్మాలపాటి శ్రీధర్ వర్గీయులు ఆందోళన చేపట్టారు. ఈ సమయంలో భాష్యం ప్రవీణ్.. కొమ్మాలపాటి ఇంటికి చేరుకున్నారు. దీంతో కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అచ్చంపేటకు చెందిన టీడీపీ కార్యకర్తలు ప్రవీణ్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. టికెట్ కేటాయించకముందే నియోజకవర్గంలో ఫ్లెక్సీలు, వాల్‌పోస్టర్లతో హడావుడి ఎందుకు చేశారు అని ప్రశ్నించారు? స్థానికేతరుడు అంటూ నినాదాలు చేశారు. దీంతో ప్రవీణ్ కూడా టీడీపీ కార్యకర్తలపై ఆగ్రహం వ్యక్తంచేశారు. మీకెందుకు.. ఏమైనా ఉంటే మేము మేము చూసుకుంటాం.. మీరెవ్వరు.. అంటూ గట్టిగా అరవడంతో కార్యకర్తలు అయోమయంలో పడ్డారు. టికెట్ దక్కకపోవడం పట్ల కొమ్మాలపాటి తన ముఖ్య అనుచరుల వద్ద జరిగిన అన్యాయంపై వాపోయారట. వరుసగా నాలుగు పర్యాయాలు పెదకూరపాడులో టీడీపీ ఓడిపోతూ అభ్యర్థులు కరువైన సమయంలో 2009లో అభ్యర్థిగా పోటీ చేసి గెలిచానని, పార్టీ కోసం 18 సంవత్సరాలు కష్టపడితే ఇదేనా నాకు దక్కిన గౌరవం అంటూ ఆవేదన చెందారట. పార్టీ కోసం ఎంతో డబ్బు ఖర్చు చేసినా చంద్రబాబు కనీసం పిలిచి మాట్లాడకపోవడం అన్యాయమన్నారట. నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపి శ్రీధర్ హైదరాబాద్ వెళ్లిపోయారు.

పెనమలూరు టీడీపీలో టికెట్ రచ్చ

కృష్ణా జిల్లా పెనమలూరు టీడీపీలో టికెట్ రచ్చ తారాస్థాయికి చేరింది. అక్కడ టీడీపీ ఇన్‌చార్జి బోడె ప్రసాద్‌కు సీటు నిరాకరించడంపై ఆ పార్టీ శ్రేణులు అధిష్టానాన్ని దుమ్మెత్తి పోశాయి. అధిష్టానం నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ మండల పార్టీ అధ్యక్షుల నుంచి బూత్ కన్వీనర్ల వరకూ రాజీనామాలు చేస్తామని ప్రకటించారు. ఓ కార్యకర్త ఒంటిపై పెట్రోలు పోసుకుని నిప్పంటించుకునే యత్నం చేశాడు. సీటు బోడెకు కానిపక్షంలో స్థానికులకు ఇవ్వాలని, దిగుమతి నేతలను ఒప్పుకునేది లేదంటున్నారు. చంద్రబాబు కుటుంబం మినహా వేరెవరు పోటీ చేసినా తాను కూడా పోటీ చేస్తానని బోడె ప్రసాద్ కరాఖండీగా చెప్పారు. ఈ విషయంపై అధిష్టానంతో తేల్చుకుందామని శ్రేణులకు సూచించారు. తాను టీడీపీ పార్టీకి ఎనలేని కృషి చేశానని, తనకు అసెంబ్లీ టికెట్ ఇవ్వనందున టీడీపీ–బీ అభ్యర్థిగా పోటీ చేస్తానని ఆయన స్పష్టంచేశారు. ఐవీఆర్ఎస్ సర్వేలో తనకు అనుకూలంగా ఉన్నా టికెట్ ఇవ్వకుండా ఎందుకు నిరాకరించారో తెలియటంలేదన్నారు. నాలుగున్నర ఏళ్లుగా పార్టీ కార్యక్రమాలు అన్ని విజయవంతం చేశానని, తనను మేకను బలిచ్చినట్లు బలిస్తే ఊరుకునేది లేదన్నారు. తనను టీడీపీ బహిష్కరించినా చంద్రబాబునాయుడు ఫొటో పెట్టుకుని టీడీపీ–బీ అభ్యర్థిగా పోటీ చేస్తానని అన్నారు. చివరి వరకు చంద్రబాబు, లోకేశ్ ఆశీస్సులు ఉంటాయని భావిస్తున్నానని అన్నారు. సీటు తనకే వస్తుందన్న ధీమాతో ఉన్న బోడెకు సీటు లేదని అధిష్టానం తేల్చిచెప్పేసింది. బోడె ఇసుక అక్రమ తవ్వకాలు, మట్టి విక్రయాలను ప్రోత్సహించారనే అభియోగాలున్నాయి. దొంగ పరీక్ష కేసులు, కాల్‌మనీ, సెక్స్‌రాకెట్ విమర్శలు బురదలా అంటుకున్నాయి. వీటికి తోడు కార్యకర్తలను కలుపుకుని వెళ్లటంలో వైఫల్యం చెందారన్నది మరో కారణం. ప్రధానంగా పార్టీలో నెలకొన్న వర్గపోరు గెలుపు ఓటములపై ప్రభావం పడుతుందని టీడీపీ అధిష్టానం గుర్తించింది. మిత్రపక్షమైన జనసేనలోని వర్గాలతోనూ సఖ్యత లేదన్న ప్రచారం లేకపోలేదు.

పెందుర్తిలో కార్యకర్తల తీవ్ర నిరసన

పెందుర్తిలో బండారు సత్యనారాయణమూర్తికి టీడీపీ టికెట్ కేటాయించకపోవడంపై ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు గురువారం తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. సబ్బవరం, పెందుర్తి, పరవాడ మండలాల నుంచి అధిక సంఖ్యలో తరలిరావడంతో వెన్నెలపాలెంలోని బండారు ఇంటి వద్ద తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. పలువురు నాయకులు, కార్యకర్తలు రాజీనామా చేస్తామని ప్రకటించారు.

తీవ్ర మనస్తాపంలో గండి బాబ్జీ

విశాఖ దక్షిణ నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జీ ఆ పార్టీకి రాజీనామా చేసినట్లు తెలిసింది. రెండో జాబితాలో తన పేరు లేకపోవడంతో ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. బాబ్జీ విశాఖ దక్షిణ లేదా మాడుగుల నుంచి టికెట్ ఆశించారు. విశాఖ దక్షిణ నియోజకవర్గం టీడీపీ–జనసేన–బీజేపీ పొత్తులో భాగంగా జనసేనకు కేటాయించడం, మాడుగుల టికెట్‌ను తెలుగుదేశం పార్టీ పైల ప్రసాద్‌కు కేటాయించడంతో గండి బాబ్జీకి అవకాశం దక్కలేదు. త్వరలోనే తన భవిష్యత్ కార్యాచరణ ప్రకటించనున్నట్టు సమాచారం.

రంపచోడవరంలో ఆగ్రహ జ్వాలలు

రంపచోడవరం టీడీపీలో వర్గ విభేదాలు భగ్గుమన్నాయి. ఆపార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా మిరియాల శిరీషాదేవి పేరు ప్రకటించడంతో టీడీపీ నాయకులు వర్గాలుగా విడిపోయారు. పార్టీ కోసం కష్టపడి పని చేసిన వారికి కాకుండా పైరవీలు చేసిన వారికి టికెట్ ఇవ్వడం అన్యాయమని వారంతా ధ్వజమెత్తారు. గురువారం రంపచోడవరంలో మాజీ ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి నివాసంలో టీడీపీ నాయకులు సమావేశమయ్యారు. అనంతరం వంతల రాజేశ్వరికి టీడీపీ టికెట్ ఇవ్వాలని రోడ్డుపై నిరసనకు దిగారు. టికెట్ విషయంలో నియోజకవర్గంలో ఎవరిని సంప్రదించకుండా ఆమెకు టికెట్ ఏవిధంగా ఇచ్చారని మండిపడ్డారు. ఐదేళ్లపాటు కష్టపడి తిరిగిన వంతల రాజేశ్వరికి ఎమ్మెల్యే టికెట్ ఇవ్వకపోతే పార్టీకి రాజీనామా చేస్తామని హెచ్చరించారు. అభ్యర్థి ఎంపికలో టీడీపీతో సంబంధం లేని మాజీ ఎంపీ పెత్తనమేంటని వారు ధ్వజమెత్తారు. టీడీపీలో కష్టపడి పనిచేసిన వారికి న్యాయం జరగదు అనడానికి ఈ పరిణామమే ఒక ఉదాహరణ అన్నారు. పార్టీ అధిష్టానంతో అమీతుమీ తేల్చుకునేందుకు వంతల రాజేశ్వరి నాయకత్వంలో పార్టీ శ్రేణులు శుక్రవారం విజయవాడ వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. టికెట్ విషయంలో మార్పు లేకపోతే పార్టీ కోసం పని చేసేది లేదని వారు బహిరంగంగా చెబుతున్నారు. మరోవైపు శిరీషా దేవి పేరు ప్రకటించిన వెంటనే రంపచోడవరం నుంచి గెద్దాడ వరకు ఉన్న ఆమె ఫ్లెక్సీలను కొంతమంది చింపేశారు. టీడీపీ మాజీ ఎమ్మెల్యేలు శీతంశెట్టి వెంకటేశ్వరరావు, చిన్నం బాబురమేష్ స్తబ్దతగా ఉన్నారు. వీరు టికెట్ కోసం చేసిన ప్రయత్నాలు ఫలించలేదు.

తిరుపతిలో లోకల్.. నాన్ లోకల్ వార్!

రెండు రోజుల క్రితం తిరుపతి అభ్యర్థిగా చిత్తూరు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాస్ పేరును ఖరారు చేసినట్లు పవన్ కళ్యాణ్ మౌఖిక ఆదేశాలు ఇచ్చారు. అయితే ఈ పరిణామాన్ని తిరుపతి టీడీపీ, జనసేన నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారు. చిత్తూరుకు చెందిన నాన్ లోకల్ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులుకు సీటు ఇవ్వడానికి వీల్లేదంటున్నారు.

బీసీలకు చంద్రబాబు ద్రోహం

అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లె టీడీపీ నేతలు మండిపడ్డారు. టీడీపీ అభ్యర్థి జయచంద్రారెడ్డిపై మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్ వర్గీయుల వ్యతిరేకత తీవ్రస్థాయికి చేరుకుంటోంది. పదిరోజులుగా ఆందోళనలతో నిరసనలు వ్యక్తం చేస్తున్న శంకర్ వర్గం టీడీపీ శ్రేణులు గురువారం చంద్రబాబుకు వ్యతిరేకంగా తీవ్రస్థాయిలో గళమెత్తారు. నియోజకవర్గంలోని బి.కొత్తకోట, కురబలకోట, పెద్దమండ్యం మండలాల్లో రోడ్లపైకి వచ్చిన టీడీపీ నేతలు, కార్యకర్తలు చంద్రబాబుపై మండిపడ్డారు. రోడ్లపై రాస్తారోకోలు నిర్వహించి అభ్యర్థి జయచంద్రారెడ్డిని తప్పించాలని, శంకర్‌కు టికెట్ ఇవ్వాలని డిమాండ్ చేసారు. బీసీలపై మాటలకే పరిమితమని చంద్రబాబు నిర్ణయం బట్టి స్పష్టమైందని నాయకులు పేర్కొన్నారు. ప్రతిపక్షంలో ఐదేళ్లు పార్టీకోసం శ్రమించిన శంకర్‌ను నమ్మించి నట్టేట ముంచేసిన చంద్రబాబు తప్పును సరిదిద్దుకోవాలని కోరారు. లేనిపక్షంలో తంబళ్లపల్లెలో టీడీపీకి పుట్టగతులు లేకుండా చేస్తామని హెచ్చరించారు. ఉమ్మడి చిత్తూరుజిల్లాలో ఉన్న ఏకైక బీసీ నాయకుడు శంకర్‌కు టికెట్ లేకుండా చేయడం బీసీలకు ద్రోహం చేయడమేనని ప్రశ్నించారు. సర్వేల్లో పదిశాతానికి మించి మద్దతు పొందని జయచంద్రారెడ్డిని ఎలా ఎంపిక చేశారని నిలదీశారు. బీసీలకు న్యాయం చేసేలా శంకర్ అభ్యర్థిత్వాన్ని ప్రకటించకపోతే పార్టీని ఓడించి సత్తా చాటుతామని హెచ్చరించారు. పోల్ మేనేజ్‌మెంట్ కన్వీనర్ కుడుం శ్రీనివాసులు, పెద్దమండ్యం మండల కన్వీనర్ జిట్టా వెంకటరమణ, పెద్దతిప్పసముద్రంలో కట్టా సురేంద్రనాయుడు, ఈశ్వరప్ప, కురబలకోటలో లక్ష్మణ్, తిమ్మయ్య ఆధ్వర్యంలో ఈ ఆందోళనలు జరిగాయి.


గుంటూరులో కొమ్మాలపాటి శ్రీధర్ నివాసం వద్ద ఆందోళన చేస్తున్న ఆయన అనుచరులు


పెనమలూరులోని టీడీపీ కార్యాలయంలో నిరసన వ్యక్తం చేస్తూ ఒంటిపై పెట్రోల్ పోసుకున్న కార్యకర్త


రంపచోడవరంలో చింపేసిన శిరీష ఫ్లెక్సీలు

రగులుతున్న మంత్రాలయం

మంత్రాలయం టికెట్ తిక్కారెడ్డికి కాకుండా ఇటీవలే పార్టీలోకి వచ్చిన ఎన్.రాఘవేంద్రరెడ్డికి ప్రకటించడంపై టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఆందోళనకు దిగారు. కోసిగి మండల కేంద్రంలో తిక్కారెడ్డి అనుచరులు టైర్లు కాల్చి నిరసన వ్యక్తం చేశారు. పన్నెండేళ్లు శ్రమించినా తిక్కారెడ్డికి టిక్కెట్ కేటాయించలేదని వారు వాపోతున్నారు. టికెట్ కేటాయింపులో అన్యాయం జరిగిందని నాయకుల్లో అసంతృప్తి జ్వాలలు ఎగసి పడుతున్నాయి. చంద్రబాబు నిర్ణయంపై అనుచరవర్గం మండిపడుతున్నారు. బాలనాగిరెడ్డి టీడీపీని వీడిన తర్వాత పార్టీకి నాయకత్వం కరువైన సమయంలో తిక్కారెడ్డి పార్టీ బాధ్యతలు చేపట్టారు. టీడీపీ క్యాడర్, కార్యకర్తలను కాపాడుకుంటూ పార్టీ కోసం శక్తివంచన లేకుండా శ్రమించారు. దాదాపు 12 ఏళ్లుగా పార్టీ మనుగడకు తనవంతు కృషి చేశారు. 2019 ఎన్నికల్లోనూ ఖగ్గల్ గ్రామంలో ప్రవేశించగా సొంత గన్‌మెన్ల కాల్పుల్లో కాలి తొడ భాగంలో బుల్లెట్లు దిగి గాయపడ్డారు. స్ట్రెచర్ పైనే ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఆయనకు మొండి చేయి ఎదురవడంతో పార్టీ శ్రేణులు రగిలిపోతున్నారు.

శ్రీకాళహస్తిలో జనసైనికులపై టీడీపీ నాయకుల దాడి

రేణిగుంట(తిరుపతి జిల్లా): శ్రీకాళహస్తిలో జనసేన కార్యాలయం వద్ద గురువారం రాత్రి టీడీపీ శ్రేణులు వీరంగం వేశాయి. టీడీపీ నాయకుడు బొజ్జల సుధీర్‌రెడ్డిని టీడీపీ అభ్యర్థిగా ప్రకటించడంతో ఆ పార్టీ శ్రేణులు శ్రీకాళహస్తి పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించాయి. అనంతరం కొందరు పట్టణంలోని కోర్టు సమీపంలోని గోపాలవనం నాయుడు బిల్డింగ్స్‌లో ఉన్న జనసేన పార్టీ కార్యాలయం వద్దకు బైక్‌లపై వెళ్లి జై బొజ్జల సుధీర్‌రెడ్డి.. అంటూ నినాదాలు చేస్తూ బాణసంచా పేల్చి వారిని రెచ్చగొట్టే ప్రయత్నం చేశారు. దీనిపై జనసేన కార్యకర్తలు ప్రశ్నించగా.. వారిపై టీడీపీ కార్యకర్తలు దాడి చేసి పారిపోయారు. ఘటనపై శ్రీకాళహస్తి పోలీస్‌స్టేషన్‌లో జనసేన శ్రేణులు ఫిర్యాదు చేశాయి.

పొత్తులే కత్తులై..

- మునుగుతున్న టీడీపీ నావ
- రాష్ట్ర వ్యాప్తంగా టీడీపీ శ్రేణుల్లో ఆగ్రహ జ్వాల

సాక్షి, అమరావతి/ సాక్షి నెట్‌వర్క్: పొత్తుల కోసం వెంపర్లాడిన తెలుగుదేశం పార్టీ పుట్టి మునుగుతోంది. పొత్తుల పోటు గట్టిగా తగలడంతో సీనియర్ల సీట్లకు అధిష్టానం ఎసరుపెట్టింది. ఫలితంగా రాష్ట్ర వ్యాప్తంగా టీడీపీ అధినేత చంద్రబాబు, ఆయన తనయుడు లోకేశ్ తీరుపై ఆగ్రహం వ్యక్తమవుతోంది. సీనియర్లు బజారుకెక్కి పార్టీని వీడేందుకు సిద్ధమవుతున్నారు. ఎన్టీఆర్ జిల్లా మైలవరం టికెట్ వసంత కృష్ణప్రసాద్‌కేనని అధిష్టానం చెప్పడంతో ఉమా అజ్ఞాతంలోకి వెళ్లిపోయినట్టు తెలిసింది. పెనమలూరు మాజీ ఎమ్మెల్యే బోడే ప్రసాద్‌కూ టికెట్ లేదని పార్టీ సంకేతాలిచ్చింది. దీంతో ఆయన తన అనుచరులతో సమావేశమయ్యారు. రాజీనామాకు సిద్ధమవుతున్నారు. తనను కాదని పార్టీ ఎలా గెలుస్తుందో చూస్తానని సవాల్ విసిరారు. అవసరమైతే ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తానంటూ హెచ్చరించారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గాన్ని తొలుత జనసేనకు కేటాయించినట్టు పార్టీ సమాచారం ఇవ్వడంతో బుద్దా వెంకన్న, జలీల్‌ఖాన్, ఎంకే బేగ్ ఖంగుతిన్నారు. ఇప్పుడు ఈ సీటును బీజేపీ కోరుతున్నట్టు తెలియడంతో సీటుపై ఆశలు పెట్టుకున్న జనసేన అధికార ప్రతినిధి పోతిన మహేష్‌కూ షాక్ తగిలింది. అవనిగడ్డ సీటును జనసేనకు కేటాయించడంతో మండలి బుద్ధప్రసాద్ పరిస్థితి అగమ్యగోచరంగా మారింది.

బండారుకు చుక్కెదురు

మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తికి గట్టి షాక్ తగిలింది. విశాఖ జిల్లా పెందుర్తి సీటును జనసేనకు కేటాయించడంతో ఆయన రగిలిపోతున్నారు. ఈ సీటును పంచకర్ల రమేష్‌బాబుకు పవన్‌కళ్యాణ్ ప్రకటించడంతో బండారు ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి ఇంటికే పరిమితమయ్యారు. దీంతో పంచకర్లను ఓడిస్తామని టీడీపీ శ్రేణులు చెబుతున్నాయి. టీడీపీ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు కళావెంకట్రావుకు ఎచ్చెర్ల సీటు ఖరారు చేయకుండా ఇంకా గాల్లోనే పెట్టారు. వయసు రీత్యా ఆయనను పక్కనపెట్టాలని నిర్ణయించినట్లు ప్రచారం జరుగుతోంది. పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మకు సీటు నిరాకరించి ఆ స్థానాన్ని జనసేనకు ఇవ్వడంపై ఆయన రంకెలు వేస్తున్నారు. మెలవరం సీటు గందరగోళంగా మారింది.

పల్నాడు జిల్లాలో ఆశావహుల డీలా

పల్నాడు జిల్లాలో సైకిల్ పార్టీ డీలా పడింది. నరసరావుపేట అసెంబ్లీ సీటుపై ఇంకా సందిగ్ధం వీడలేదు. టీడీపీ నేత చదలవాడ అరవిందబాబు ఆందోళన చెందుతున్నారు. ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు తనకు సీటు దక్కకుండా చేస్తున్నారని ఆయన సన్నిహితుల వద్ద వాపోతున్నట్టు సమాచారం. మరోవైపు ఈ సీటులో బీజేపీ పోటీ చేస్తుందన్న ప్రచారం ఊపందుకుంది. గురజాల అభ్యర్థిగా యరపతినేని శ్రీనివాసరావు పేరు ఖరారు కావడంతో వైఎస్సార్‌సీపీకి దూరం జరిగి టీడీపీతో సన్నిహితంగా ఉంటున్న జంగా కృష్ణమూర్తి డైలమాలో పడ్డారు.



తిరుపతిలో ఆరణి శ్రీనువాసులుకు వ్యతిరేకంగా గో బ్యాక్ అంటూ టీడీపీ, జనసేన ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు

జవహర్‌కు అవమానం

తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు సీటు కోసం ఆశలు పెట్టుకున్న మాజీ మంత్రి కేఎస్ జవహర్‌ను ఆ పార్టీ అధిష్టానం ఘోరంగా అవమానించింది. ఈ సీటును గోపాలపురం మాజీ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావుకు కేటాయించింది. దీంతో జవహర్ వర్గీయులు అధిష్టానం తీరుపై మండిపడుతున్నారు. నిడదవోలు సీటు ఆశిస్తున్న శేషారావుకు శరాఘాతం తగిలింది. ఈ సీటును జనసేనకు కేటాయించడంతో ఆయన వర్గం ఆందోళన వ్యక్తం చేస్తోంది. గోపాలపురం సీటును మద్దిపాటు వెంకట్రాజుకు కేటాయించడంతో అక్కడ పార్టీ శ్రేణుల నుంచి అసంతృప్తి వ్యక్తమవుతోంది. మాజీ జెడ్పీ చైర్మన్ ముళ్లపూడి బాపిరాజు వర్గం వెంట్రాజు అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకిస్తోంది.

పరిటాలకు బాబు ఝలక్

అనంతపురం జిల్లా ధర్మవరం సీటు ఆశించిన పరిటాల శ్రీరామ్ చతికిలపడ్డారు. సీటును బీజేపీకి కేటాయించడంతో వరదాపురం సూరి ఎగరేసుకుపోయారు. దీంతో ఏం చేయాలో పాలుపోక శ్రీరామ్ తల్లడిల్లుతున్నారు. పుట్టపర్తి సీటును పల్లె రఘునాథరెడ్డి కోడలు సింధూరరెడ్డికి కేటాయించడంతో బీసీ వర్గాలు భగ్గుమంటున్నాయి. ఇక్కడ వడ్డెర సామాజికవర్గ నేతలు టికెట్ ఆశించారు. కదిరిలో 2009లో టీడీపీ ఎమ్మెల్యేగా గెలిచిన కందికుంట వెంకట ప్రసాద్‌కు డీడీల కేసులో శిక్ష పడింది. ఆయన భార్యకు ఇప్పుడు పార్టీ టికెట్ ఇవ్వడంపై ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. అనంతపురం, గుంతకల్లు సీట్లపై టీడీపీ సస్పెన్స్ కొనసాగిస్తోంది.

జనసేనకు అన్ని టికెట్లా.. తీవ్ర అసంతృప్తి

- ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో జనసేనకు ఆరు టికెట్లు ఇవ్వడంపై టీడీపీ కేడర్ రగిలిపోతోంది. ఆయా నియోజకవర్గాల్లో టీడీపీ శ్రేణుల నుంచి తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది. పోలవరాన్ని కూడా జనసేనకు కేటాయిస్తున్నట్టు సమాచారం.
- ఉమ్మడి నెల్లూరు జిల్లా ఆత్మకూరు, కోవూరు, కావలి, ఉదయగిరి, నెల్లూరు రూరల్ నియోజకవర్గాలలో టీడీపీ శ్రేణులు ఆగ్రహంతో రగిలిపోతున్నాయి. ఆత్మకూరు నియోజకవర్గంలో సీనియర్‌నేతలు కొమ్మి లక్ష్మయ్యనాయుడు, కన్నబాబు అసంతృప్తితో ఉన్నారు. ఇక్కడ వలస నేత ఆనం రామనారాయణరెడ్డికి టికెట్ ఇవ్వడాన్ని వారు జీర్ణించుకోలేకపోతున్నారు. నెల్లూరు సిటీ, నెల్లూరు రూరల్, కోవూరు, కావలిల్లోనూ ఆ పార్టీ ఆశావహులు టికెట్ల కేటాయింపుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. కోవూరు సీటును ఇటీవలే టీడీపీలో చేరిన వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సతీమణి ప్రశాంతిరెడ్డికి ఇవ్వడంతో ఇన్నాళ్లూ అక్కడ పార్టీ కోసం పనిచేసిన పెళ్లకూరు శ్రీనివాసరెడ్డి కుటుంబం రగిలిపోతోంది. సీనియర్ నేత సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డిని బాబు పక్కన పెట్టేశారు.
- ఉమ్మడి చిత్తూరులో చిచ్చు రేగింది. సత్యవేడు సీటును టీడీపీలో కూడా చేరని ఆదిమూలంకు ఇవ్వడంపై టీడీపీ ఆశావహుల్లో ఆగ్రహ జ్వాలలు రేగాయి. గతంలో బాబు నుంచి హామీ పొందిన మాజీ ఎమ్మెల్యే హేమలత కుమార్తె డాక్టర్ హెలెన్, జేడీ రాజశేఖర్, మాజీ ఎమ్మెల్యే తలారి ఆదిత్య వర్గాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. కడప జిల్లా ప్రొద్దుటూరు స్థానాన్ని వరదరాజులరెడ్డికి కేటాయించడంతో లింగారెడ్డి, సురేష్, ప్రవీణ్‌కుమార్‌రెడ్డి వర్గాలు మండిపడుతున్నాయి.
- తిరుపతి సీటును ఆరణి శ్రీనివాసులుకు జనసేన కేటాయించడంపై ఆ పార్టీలో అసంతృప్తి రగులుతోంది. దీంతో 'ఆరణి' గో బ్యాక్ అనే నినాదాలతో నగరంలో ఫ్లెక్సీలు వెలిశాయి. చంద్రగిరి సీటును పులవర్తి నానికి కేటాయించడంతో రియల్టర్ డాలర్ దివాకర్‌రెడ్డి నీరుగారారు.
- వైఎస్సార్ జిల్లా జమ్మలమడుగు నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి నుంచి ప్రతిసారీ ఎదురు దెబ్బలు తగులుతూనే ఉన్నాయి. టీడీపీ అభ్యర్థిగా బరిలో ఉంటావని నారాయణరెడ్డి తనయుడు, పార్టీ ఇన్‌చార్జి భూపేష్‌రెడ్డిని ఊరించి, చివరికి జమ్మలమడుగు సీటు జేపీ(ఆదినారాయణరెడ్డి)కి కేటాయించినట్లు వెల్లడించడంతో నారాయణరెడ్డి కుటుంబం సంకట స్థితిలో పడింది.

పోటీపై గంటా సమాలోచనలు

టీడీపీ రెండో జాబితాలో కూడా పేరు లేకపోవడంతో సీనియర్ నేత గంటా శ్రీనివాసరావు గురువారం ఎండాడలోని ఫెబుల్ బీచ్ విల్లాస్‌లో రోజంతా సమాలోచనల్లో బిజిబిజీగా గడిపారు. చివరకు ఓ పత్రికా ప్రకటన విడుదల చేశారు. రాబోయే ఎన్నికల్లో పోటీ గురించి మిత్రులు, శ్రేయోభిలాషులతో సమావేశమై చర్చించడం జరిగిందని, అందరి సలహాలు, సూచనలు, అభిప్రాయాలు టీడీపీ అధిష్టానానికి తెలియజేస్తామంటూ అందులో పేర్కొన్నారు.

టీడీపీ సీట్లు మరో 34 ఖరారు

- రెండో జాబితా విడుదల చేసిన చంద్రబాబు
- రెండు జాబితాల్లో 128 సీట్లలో అభ్యర్థుల ప్రకటన
- మరో 16 సీట్లు పెండింగ్
- ఎంపీ సీట్లపై ఇంకా నాన్చుడే

సాక్షి, అమరావతి: తీవ్రంగా కసరత్తులు చేసి, 34 మంది ఎమ్మెల్యే అభ్యర్థులతో టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు రెండో జాబితాను ప్రకటించారు. ఈ జాబితాను ఆయన 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. తొలి జాబితాలో చోటు సంపాదించలేకపోయిన పలువురు నేతలకు ఈ జాబితాలో చోటు కల్పించారు. రాజమండ్రి రూరల్ స్థానాన్ని ఎట్టకేలకు సిట్టింగ్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరికే ఖరారు చేశారు. అక్కడి జనసేన నేత కందుల దుర్గేష్‌ను నిడదవోలు పంపడంతో బుచ్చయ్యకు లైన్ క్లియర్ అయింది. చింతమనేని కుటుంబంలో మరొకరికి సీటు ఇవ్వాలని చూసిన చంద్రబాబు మనసు మార్చుకుని చివరికి ప్రభాకర్‌కు ఒక్కరికే సీటు ఖరారు చేశారు. రెండో జాబితాలోనూ చంద్రబాబు ధన బలమున్న వారికే ప్రాధాన్యం ఇచ్చారు.

మొత్తం 128 సీట్ల ఖరారు

టీడీపీ మొదటి జాబితాలో 94, రెండో జాబితాలో 34 సీట్లలో అభ్యర్థులను ప్రకటించడం ద్వారా మొత్తం 128 సీట్లను ఖరారు చేసినట్లయింది. పొత్తులో మిగిలిన మరో 16 ఎమ్మెల్యే సీట్లకు మాత్రమే అభ్యర్థులను ప్రకటించాల్సి ఉంది. జనసేనకు 21, బీజేపీకి 10 ఎమ్మెల్యే స్థానాలు పోగా, 144 స్థానాల్లో టీడీపీ పోటీ చేస్తోంది. ఎమ్మెల్యే స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసిన చంద్రబాబు ఎంపీ సీట్లపై ఇంకా నాన్చుడు ధోరణి అవలంబిస్తున్నారు.

టీడీపీ రెండో జాబితాలో అభ్యర్థులు వీరే...

పార్లమెంటు పరిధి	నియోజకవర్గం	అభ్యర్థి పేరు
శ్రీకాకుళం	నరసన్నపేట	బొగ్గు రమణమూర్తి
విశాఖపట్నం	గాజువాక	పల్లా శ్రీనివాసరావు
అనకాపల్లి	చోడవరం	కేఎస్ఎన్ఎస్ రాజు
అనకాపల్లి	మాడుగల	పైలా ప్రసాద్
కాకినాడ	ప్రత్తిపాడు	వరుపుల సత్యప్రభ
అమలాపురం	రామచంద్రపురం	వాసంశెట్టి సుభాష్
రాజమండ్రి	రాజమండ్రి రూరల్	గోరంట్ల బుచ్చయ్యచౌదరి
అరకు	రంపచోడవరం (ఎస్టీ)	మిర్యాల శిరీష
రాజమండ్రి	కొవ్వూరు (ఎస్సీ)	ముప్పిడి వెంకటేశ్వరరావు
ఏలూరు	దెందులూరు	చింతమనేని ప్రభాకర్
రాజమండ్రి	గోపాలపురం (ఎస్సీ)	మద్దిపాటి వెంకటరాజు
నరసరావుపేట	పెదకూరపాడు	భాష్యం ప్రవీణ్
గుంటూర	గుంటూరు వెస్ట్	పిడుగురాళ్ల మాధవి
గుంటూరు	గుంటూరు ఈస్ట్	మహమ్మద్ నజీర్
నరసరావుపేట	గురజాల	యరపతినేని శ్రీనివాసరావు
నెల్లూరు	కందుకూరు	ఇంటూరి నాగేశ్వరరావు
ఒంగోలు	మార్కాపురం	కందుల నారాయణరెడ్డి
ఒంగోలు	గిద్దలూరు	అశోక్‌రెడ్డి
నెల్లూరు	ఆత్మకూరు	ఆనం రాంనారాయణరెడ్డి
నెల్లూరు	కోవూరు	వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి
తిరుపతి	వెంకటగిరి	కురుగొండ్ల లక్ష్మీప్రియ
కడప	కమలాపురం	పుత్తా చైతన్యరెడ్డి
కడప	ప్రొద్దుటూరు	వరదరాజులరెడ్డి
నంద్యాల	నందికొట్కూరు (ఎస్సీ)	గిత్తా జయసూర్య
కర్నూలు	ఎమ్మిగనూరు	జయనాగేశ్వర్‌రెడ్డి
కర్నూలు	మంత్రాలయం	రాఘవేంద్రరెడ్డి
హిందూపురం	పుట్టపర్తి	పల్లె సింధూరారెడ్డి
హిందూపురం	కదిరి	కందికుంట యశోదాదేవి
రాజంపేట	మదనపల్లి	షాజహాన్ బాషా
రాజంపేట	పుంగనూరు	చల్లా రామచంద్రారెడ్డి (బాబు)
చిత్తూరు	చంద్రగిరి	పులివర్తి వెంకట మణి ప్రసాద్
తిరుపతి	శ్రీకాళహస్తి	బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి
తిరుపతి	సత్యవేడు (ఎస్సీ)	కోనేటి ఆదిమూలం
చిత్తూరు	పూతలపట్టు (ఎస్సీ)	డాక్టర్ కలికిరి మురళీమోహన్

క్లుప్తంగా...

పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయండి

- 'ప్రత్తిపాటి' ముందస్తు బెయిల్ పిటిషన్లపై సీఐడీకి హైకోర్టు ఆదేశం

సాక్షి, అమరావతి: జీఎస్టీ ఎగవేత, బోగస్ ఇన్వాయిస్‌లతో నిధుల మళ్లింపు ఆరోపణలపై నమోదైన కేసులో తమకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, ఆయన సతీమణి వెంకాయమ్మ, కుమార్తె స్వాతి, బీఎస్ఆర్ ఇన్‌ఫ్రాటెక్ ఎండీ బలుసు శ్రీనివాసరావు తదితరులు దాఖలు చేసిన పిటిషన్లపై విచారణను హైకోర్టు ఈ నెల 22వ తేదీకి వాయిదా వేసింది. ఈ వ్యాజ్యాల్లో పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని సీఐడీని ఆదేశించింది. ఈ కేసులో వీరిని అరెస్ట్ చేయబోమంటూ సీఐడీ ఇచ్చిన హామీని ఈ నెల 22 వరకు పొడిగించింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ తల్లాప్రగడ మల్లికార్జున రావు గురువారం ఉత్తర్వులు జారీచేశారు.

సహకార సంఘాలకు అవార్డుల ప్రదానం

సాక్షి, అమరావతి: రాష్ట్రంలోని వివిధ సహకార సంఘాలను జాతీయ సహకార అభివృద్ధి సంస్థ (ఎన్‌సీడీసీ) ఎక్స్‌లెన్స్, మెరిట్–2023 అవార్డులు వరించాయి. తూర్పు గోదావరి జిల్లాకు చెందిన కానూరు పీఏసీఎస్, పులుగుర్త హ్యాండ్లూమ్ వీవర్స్ కో–ఆపరేటివ్ ప్రొడక్షన్ అండ్ సేల్స్ సొసైటీ, వైఎస్సార్ జిల్లా జంగవారిపల్లె మహిళా డెయిరీ సహకార సంఘం, అన్నమయ్య జిల్లా కుప్పం మహిళా డెయిరీ సహకార సంఘాలు ఎక్స్‌లెన్స్ అవార్డులకు ఎంపికయ్యాయి. అన్నమయ్య జిల్లా తిమ్మ సముద్రం పీఏసీఎస్, అనకాపల్లి జిల్లా దిమిలి పీఏసీఎస్, ప్రకాశం జిల్లా రంగరాయ పాలెం, చిత్తూరు జిల్లా పెదభరణపల్లె మహిళా డెయిరీ సహకార సంఘాలకు మెరిట్ అవార్డులు పొందాయి. గురువారం మంగళగిరిలోని ఏపీ డెయిరీ డెవలప్‌మెంట్ కో–ఆపరేటివ్ ఫెడరేషన్ కార్యాలయంలో ఆయా సొసైటీలకు ఎన్‌సీడీసీ రీజినల్ డైరెక్టర్ వంశీ దుబాసి, రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ కార్యదర్శి అహ్మద్‌బాబు అవార్డులను ప్రదానం చేశారు.

ట్రోలింగ్స్ వల్లే మనస్తాపంతో

గీతాంజలి ఆత్మహత్య

- అసభ్య పదజాలంతో దూషిస్తుండటంతో తట్టుకోలేకపోయింది
- గుంటూరు ఎస్పీ తుషార్ దూడి

సాక్షి ప్రతినిధి, గుంటూరు/నగరంపాలెం : ఇంటి పట్టా రిజిస్టరై చేతికి వచ్చిన సందర్భంలో ఆనందంగా మీడియాకి ఇచ్చిన ఇంటర్వ్యూ గీతాంజలి పాలిట శాపంగా మారిందని గుంటూరు జిల్లా ఎస్పీ తుషార్ దూడీ తెలిపారు. ఈ వీడియోను ట్రోల్ చేయడంతో తట్టుకోలేక మనస్తాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడినట్లు తమ విచారణలో తేలిందన్నారు. ఆయన గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గీతాంజలి మృతికి బాధ్యులైన ఇద్దరిని అరెస్టు చేసినట్లు చెప్పారు. ఈ కేసు విచారణ కోసం ఐపీఎస్ అధికారి నచికేత్ షెల్కే నేతృత్వంలో జిల్లా ఏఎస్పీలు జీవీ రమణమూర్తి (పరిపాలన), శ్రీనివాసరావు (ఎల్/ఓ), తెనాలి సబ్ డివిజన్ డీఎస్పీ రమేష్‌తో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి దర్యాప్తు వేగవంతం చేశామన్నారు. ఈ క్రమంలో ఫేస్‌బుక్, ట్విటర్ ద్వారా వచ్చిన ట్రోలింగ్‌లను పరిశీలించామన్నారు. గీతాంజలి నాలుగో తేదీన లోకల్ ఛానెల్‌కు ఇంటర్వ్యూ ఇచ్చిందని, ఆమె మాట్లాడిన మాటలు అదే రోజు సోషల్ మీడియాలో వైరలయ్యాయని తెలిపారు. దీనికి అనేక వ్యూస్ వచ్చాయని, దీంతో ఆమెను కొందరు ట్రోల్ చేయడం మొదలుపెట్టినట్లు గుర్తించామన్నారు. వీటిని చూసి ఆమె మనస్తాపానికి గురైందని, రెండు రోజులు డీలాగా గడిపినట్లు తెలిసిందన్నారు. ఏడో తేదీ ఉదయం ఈ ట్రోలింగ్‌పై తన సన్నిహితులు, బంధువులతో చర్చించిందని, వాటిని ఎలా తొలగించాలని వారిని అడగ్గా, అది సాధ్యం కాదని వారు ఆమెకు చెప్పారని తెలిపారు. ఈనెల ఏడో తేదీన ఆమెకు విజయవాడలోని ఓ ప్రైవేటు పాఠశాలలో టీచర్ పోస్టుకు ఇంటర్వ్యూ ఉందని చెప్పి ఇంట్లో నుంచి వెళ్లిందని, ఆ తర్వాత కూడా బంధువులతో మాట్లాడిందని చెప్పారు. తనను, తన పిల్లలను, భర్తను కూడా అసభ్య పదజాలంతో తిడుతున్నారని వారి వద్ద ఆవేదన వ్యక్తం చేసిందన్నారు. ఆ తర్వాత



కొద్దిసేపటికే గీతాంజలి తెనాలి రైల్వే ట్రాక్‌పై ఎదురుగా వస్తున్న రైలు కింద పడి ఆత్మహత్యాయత్నం చేసిందని చెప్పారు. ఆమెను గమనించి లోకో పైలెట్ అప్రమత్తమై, బ్రేక్ వేసి రైలును నిలిపారని, అప్పటికే రైలు తగలడంతో ఆమె తలకు బలమైన గాయాలయ్యాయని చెప్పారు. ఆమెను మెరుగైన వైద్యం కోసం గుంటూరు జీజీహెచ్‌కు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందిందన్నారు. తెనాలి జీఆర్పీ పోలీసులు మృతురాలి కుటుంబ సభ్యులను విచారించగా, సోషల్ మీడియాలో అసభ్యకరమైన కామెంట్ల వల్ల ఆమె తీవ్ర మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నట్లు ఫిర్యాదు చేశారని అన్నారు. ఈ కేసు తీవ్రతను గుర్తించి క్రైమ్ నంబర్ 28/24/యు/ఎస్ 174 సీఆర్‌పీసీగా కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఆ తరువాత కేసును తెనాలి వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ కాగా, దానిని కేసు నంబర్ 65/24సెక్షన్ 509, 306 ఐపీసీ , సెక్షన్ 67 ఐటీ యాక్ట్‌గా తిరిగి నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు చెప్పారు. వెయ్యికిపైగా కామెంట్లు ఉన్నట్లు విచారణ బృందాలు గుర్తించాయన్నారు. సోషల్ మీడియాలో అటువంటి భాష ఉపయోగించడం బాధాకరమన్నారు. ట్రోలింగ్‌కు పాల్పడిన విజయవాడకు చెందిన పసుమర్తి రాంబాబు, పశ్చిమ గోదావరి జిల్లా ఉండికి చెందిన వెంకట దుర్గారావుని అరెస్టు చేసి మేజిస్ట్రేట్ ముందు హాజరుపరిచామని అన్నారు. మిగతా వారిని గుర్తించే పనిలో ఉన్నామని చెప్పారు.

ట్రోల్స్‌పై ఫిర్యాదు చేయండి

పిల్లలు, మహిళలు, ఎవరైనా ఇటువంటి దారుణమైన ట్రోల్స్‌కి గురైతే సచివాలయాల్లోని మహిళా పోలీసులకు, స్థానిక పోలీస్ స్టేషన్‌లో, దిశ పీఎస్‌లో, దిశ యాప్, డయల్ 100, స్టేట్ మహిళా హెల్ప్‌లైన్ నంబర్, సైబర్ మిత్ర వాట్సాప్ నంబర్ 9121211100కు ఫిర్యాదు చేయాలని ఎస్పీ చెప్పారు. నేరుగా తనను కూడా సంప్రదించవచ్చన్నారు.

గీతాంజలి కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా అందజేత

తెనాలి: టీడీపీ, జనసేన సోషల్ మీడియా మూకల అసభ్యకర పోస్టింగులకు మానసికంగా కుంగిపోయి ఆత్మహత్యకు పాల్పడిన గొల్తి గీతాంజలి కుటుంబానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించిన రూ. 20 లక్షల ఎక్స్‌గ్రేషియా ఆ కుటుంబానికి అందింది. గీతాంజలి కుమార్తెలు రిషిత, రిషికల పేరిట చెరొక రూ.10 లక్షలను ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ ఆ పత్రాలను గురువారం సాయంత్రం గీతాంజలి భర్త బాలచంద్ర సమక్షంలో చిన్నారులకు అందజేశారు. ముందుగా గీతాంజలి చిత్రపటానికి పార్టీ నియోజకవర్గ పరిశీలకులు మందపాటి శేషగిరిరావుతో కలిసి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం డిపాజిట్ పత్రాలను చిన్నారులకు అందజేశారు. ప్రభుత్వం ద్వారా తన కుటుంబానికి జరిగిన మేలును గీతాంజలి బహిరంగంగా మీడియాలో చెప్పటాన్ని జీర్ణించుకోలేని టీడీపీ, జనసేన సోషల్ మీడియా మూకలు వికృత పోస్టింగులతో ఆమె బలవన్మరణానికి కారకులయ్యారని ఎమ్మెల్యే శివకుమార్ ధ్వజమెత్తారు. తన చేత్తో ఇంటి స్థలం రిజిస్ట్రేషన్ పత్రాలను అందుకున్న గీతాంజలి భౌతికకాయానికి తానే పూలమాల వేయాల్సి రావటం ఎమ్మెల్యేగానే కాకుండా వ్యక్తిగతంగానూ ఎంతగానో కలచివేసిందన్నారు. అమాయక మహిళలపై ఇలాంటి వేధింపులకు పాల్పడేవారిని ఉపేక్షించేది లేదన్నారు.

కొనసాగిన నిరసనలు

గీతాంజలి ఆత్మహత్యకు కారణమైన టీడీపీ, జనసేన సోషల్ మీడియా మూకల తీరుపై ప్రజల ఆగ్రహం.. పలు చోట్ల కొవ్వొత్తులతో ర్యాలీలు



చంద్రగిరిలో కొవ్వొత్తుల ర్యాలీ



విజయవాడలో న్యాయవాదులు ర్యాలీ

సాక్షి, నెట్‌వర్క్: తెనాలికి చెందిన గొల్తి గీతాంజలిని అసభ్యకర మెసేజ్‌లతో వేధించి, ఆమె ఆత్మహత్యకు కారణమైన టీడీపీ, జనసేన పార్టీలపై రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గీతాంజలిపై ఈ రెండు పార్టీల సోషల్ మీడియా మూకలు అసభ్య సందేశాలతో దాడి చేయడాన్ని ఖండిస్తూ ప్రజలు చేస్తున్న నిరసనలు గురువారమూ కొనసాగాయి. పలు ప్రాంతాల్లో కొవ్వొత్తుల ర్యాలీలు జరిగాయి. ట్రోలింగ్ గూండాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ విజయవాడలో న్యాయవాదులు గురువారం రాత్రి కొవ్వొత్తుల ర్యాలీ చేశారు. వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ ఆధ్వర్యంలో విజయవాడ న్యాయస్థానాల సముదాయం నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు ఈ ర్యాలీ జరిగింది. టీడీపీ గూండాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ డీఆర్వో వి.శ్రీనివాసరావుకు న్యాయవాదులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ టీడీపీ చర్యలతో మహిళలు బయటకు రావాలంటేనే భయపడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు సుజాత, ఉషా జ్యోతి, సౌమ్య, జ్యోతి, సి.హెచ్.సాయిరామ్, పిళ్లా రవి, కె.జయరాజు, మన్మధరావు, కె.ప్రభాకర్, నిర్మల్ రాజేష్, సూర్యనారాయణరెడ్డి, పూర్ణ, భార్గవ్‌రెడ్డి తదితరులు మాట్లాడారు. తిరుపతి జిల్లా చంద్రగిరిలో విశ్వబ్రాహ్మణుల సంఘం ఆధ్వర్యంలో టవర్ క్లాక్ వద్ద గీతాంజలి చిత్రపటానికి నివాళులర్పించారు. కొవ్వొత్తులతో ర్యాలీ చేశారు. వైఎస్సార్‌సీపీ చంద్రగిరి నియోజకవర్గ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్ రెడ్డి వారికి సంఘీభావం తెలిపారు. చిత్తూరు జిల్లా పలమనేరులో ప్రజలు నిరసన ప్రదర్శన చేశారు. వైఎస్సార్‌సీపీ నేతల ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించి, గీతాంజలి జోహార్ అంటూ నినాదాలు చేశారు. చంద్రబాబు దిష్టిబొమ్మను దహనం చేశారు. అనకాపల్లి జిల్లా దేవరాపల్లిలో ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు గొంప్రుపోటు రమాదేవి తదితరుల ఆధ్వర్యంలో గురువారం రాత్రి కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ చేశారు.



చిత్తూరు జిల్లా పలమనేరులో చంద్రబాబు దిష్టిబొమ్మను దహనం చేస్తున్న స్థానికులు

స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ

ఏ దశలో ఉంది?

- పూర్తి వివరాలను మా ముందుంచండి
- కేంద్ర ప్రభుత్వం, విశాఖ స్టీల్ ప్లాంట్ యాజమాన్యానికి హైకోర్టు ఆదేశం
- స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు మేం వ్యతిరేకం.. దీనిపై కేంద్రానికి సీఎం లేఖ కూడా రాశారు
- హైకోర్టుకు నివేదించిన రాష్ట్ర ప్రభుత్వం

సాక్షి, అమరావతి: విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ వ్యవహారానికి సంబంధించిన పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు గురువారం కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. అసలు ప్రైవేటీకరణ ఏ దశలో ఉంది? స్టీల్ ప్లాంట్ భూములను ఏమైనా విక్రయించారా? విక్రయిస్తే ఎంత మేర విక్రయించారు? తదితర వివరాలను తమ ముందుంచాలని స్టీల్ ప్లాంట్ యాజమాన్యాన్ని ఆదేశించింది. అలాగే భూములను ఇతరులకు విక్రయించారని ఆరోపిస్తున్న నేపథ్యంలో అందుకు సంబంధించిన ఆధారాలను కోర్టు ముందుంచాలని పిటిషనర్ కేఏ పాల్‌ను ఆదేశించింది. ఏది పడితే అది ఆరోపిస్తే సరిపోదని.. ఆధారాలు లేకుండా మాట్లాడవద్దని పాల్‌కు స్పష్టం చేసింది. తదుపరి విచారణను ఈ నెల 22కు వాయిదా వేసింది. ఈ మేరకు న్యాయమూర్తులు జస్టిస్ గుహనాథన్ నరేందర్, జస్టిస్ న్యాపతి విజయ్ ధర్మాసనం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ నిమిత్తం కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని సవాల్ చేస్తూ కేఏ పాల్, మాజీ ఐపీఎస్ అధికారి లక్ష్మీనారాయణ తదితరులు హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యాలు దాఖలు చేశారు. వీటిని జస్టిస్ నరేందర్ ధర్మాసనం గురువారం విచారించింది. ఈ సందర్భంగా కేఏ పాల్ స్వయంగా వాదనలు వినిపిస్తూ.. విశాఖ స్టీల్ ప్లాంట్ లాభాల్లో ఉందా? నష్టాల్లో ఉందా? అన్న విషయాన్ని తేల్చేందుకు హైకోర్టు రిటైర్డ్ జడ్జి నేతృత్వంలో కమిటీ ఏర్పాటు చేయాలని కోరారు. వాస్తవానికి స్టీల్ ప్లాంట్ లాభాల్లోనే నడుస్తోందని చెప్పారు. ఒకవేళ నష్టాల్లో ఉంటే.. ఆ మొత్తాన్ని భరించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని తెలిపారు. స్టీల్ ప్లాంట్‌కు చెందిన 2 వేల ఎకరాల భూములను ఇప్పటికే విక్రయించారని ఆరోపించారు. ధర్మాసనం జోక్యం చేసుకుంటూ.. ఆరోపణలు చేస్తే సరిపోదని.. భూములు విక్రయించినట్లు ఆధారాలు చూపాలని పాల్‌కు స్పష్టం చేసింది.

ప్రైవేటీకరణకు మేం వ్యతిరేకం

అనంతరం రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఏజీ శ్రీరామ్ వాదనలు వినిపిస్తూ.. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు తాము వ్యతిరేకమని స్పష్టం చేశారు. దీనిపై కేంద్రానికి సీఎం జగన్ లేఖ కూడా రాశారని ధర్మాసనం దృష్టికి తెచ్చారు. స్టీల్ ప్లాంట్‌ను నష్టాల నుంచి బయటపడేసేందుకు ఏం చేయాలో కూడా కేంద్రానికి సూచనలు చేశామన్నారు. భూములిచ్చిన వారు నష్టపోకూడదన్నారు. ధర్మాసనం స్పందిస్తూ.. స్టీల్ ప్లాంట్‌ను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసే అవకాశం ఉందా? అని ప్రశ్నించింది. దీనిపై ప్రభుత్వం నుంచి వివరాలు తెప్పించుకోవాల్సి ఉందని శ్రీరామ్ తెలిపారు. కేంద్రం తరఫు న్యాయవాది స్పందిస్తూ, ప్లాంట్ భూములను విక్రయించామన్న ఆరోపణల్లో వాస్తవం లేదని చెప్పారు.

పెరిగిన రైతన్న 'పరపతి'

2024-25 స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ భారీగా పెంపు

గతేడాదితో పోలిస్తే 10-30 శాతం మేర పెరుగుదల

ఖరారు చేసిన రాష్ట్ర స్థాయి సాంకేతిక కమిటీ

ఏప్రిల్ నుంచి కొత్త స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం రుణాలు

సాక్షి, అమరావతి: వ్యవసాయ, ఉద్యాన, ఔషధ పంటలతో పాటు పాడి, ఆక్వా సాగు చేసే రైతన్నలకు రుణ పరపతి భారీగా పెరిగింది. 2024–25 పంట రుణాల స్కేల్ ఆఫ్ ఫైనాన్స్‌ను రాష్ట్ర స్థాయి సాంకేతిక కమిటీ ఖరారు చేసింది. గురువారం సచివాలయంలో వ్యవసాయ శాఖ స్పెషల్ సీఎస్ గోపాలకృష్ణ ద్వివేది అధ్యక్షతన కమిటీ సమావేశం జరిగింది. 120 పంటలకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్‌ను పెంచారు. పంటల వారీగా వివరాలను అన్ని ఆర్బీకేల్లో ప్రదర్శించి విస్తృత ప్రచారం నిర్వహించాలని నిర్ణయించారు. బ్యాంకర్లతో సమావేశాలు నిర్వహించి భూ యజమానులతో పాటు కౌలు రైతులకు కూడా నిర్దేశించిన స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం రుణాలు మంజూరయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో వ్యవసాయ మార్కెటింగ్ శాఖ కార్యదర్శి అహ్మద్ బాబు వ్యవసాయ శాఖ స్పెషల్ కమిషనర్ చేవూరు హరికిరణ్, ఉద్యాన శాఖ కమిషనర్ డాక్టర్ ఎస్ఎస్ శ్రీధర్, ఆప్కాబ్ ఎండీ డాక్టర్ ఆర్.శ్రీనాథ్‌రెడ్డి, ఎస్ఎల్‌బీసీ కన్వీనర్ తదితరులు పాల్గొన్నారు.

30 శాతం వరకు పెరుగుదల

2024–25లో వ్యవసాయ, ఉద్యానవన, పట్టు పరిశ్రమతో పాటు పాడి, పౌల్ట్రీ, ఆక్వా రైతులకు పంట రుణాల మంజూరు కోసం స్కేల్ ఆఫ్ ఫైనాన్స్‌ను ఖరారు చేశాం. గతేడాది పోలిస్తే 30 శాతం వరకు పెంచాం. కొత్త స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం ఏప్రిల్ 1వ తేదీ నుంచి బ్యాంకులు రుణాలు మంజూరు చేయనున్నాయి. వీటిపై ఆర్బీకే స్థాయిలో విస్తృత ప్రచారం చేయాలని ఆదేశాలిచ్చాం. –గోపాలకృష్ణ ద్వివేది, ముఖ్య కార్యదర్శి, వ్యవసాయ శాఖ

ప్రధాన పంటలు, రంగాలకు పెరిగిన స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ఇలా (ఎకరాకు రూ.ల్లో)

పంట	2023-24	2024-25
వరి	38,000-42,000	42,000-46,000(ఖరీఫ్)
	42,000-45,000	45,000-49,000(రబీ)
మొక్కజొన్న	38,000-42,000 24,000-26,000	42,000-45,000(నీటిపారుదల) 26,000-28,000(వర్షాధారం)
మిరప(గ్రీన్)	68,000-75,000	90,000-95,000
(రెడ్)	80,000-90,000	1,15,000-1,25,000
అరటి (మొక్క)	65,000-80,000	90,000-1,00,000
(టిష్యూకల్చర్)	1,05,000-1,20,000	1,15,000-1,30,000
ఆయిల్ పామ్	55,000-60,000	60,000-65,000
ఆయిల్ పామ్‌లో అంతరపంటలకు	65,000-70,000	70,000-75000
చెరకు	77,000-80,000	90,000-1,00,000
టమాటా (హైబ్రీడ్ విత్ ట్రెల్లీస్)	80,000-90,000	95,000-1,15,000
మల్బరీ	80,000-90,000	1,00,000-1,10,000
ఆక్వా రంగానికి...		
పాలీకల్చర్	1,90,000-2,20,000	2,50,000-3,00,000
తిలాపియా	3,30,000-3,80,000	4,20,000-5,00,000
సీబాస్(పండుగప్ప)	4,10,000-4,40,000	4,50,000-5,00,000
వెనామియా	5,00,000-5,50,000	6,00,000-7,00,000
వెనామియా ఇంటెన్సివ్	8,50,000-9,50,000	9,00,000-10,00,000
పాడి రంగానికి		
ఆవు	30,000-35,000	35,000-38,000
గేదె	40,000-45,000	45,000-49,000
మేక/గేదె(20ప్లస్1)	35,000-40,000	38,000-42,000
పౌల్ట్రీ (బాయిలర్) ఒక్కో బర్డ్‌పై	100-120	110-130
లేయర్ ఒక్కో బర్డ్‌పై	200-220	220-240

జగన్‌లాంటి అన్న మీ దేశాల్లో ఉన్నారా!

ఐక్యరాజ్య సమితి మహిళా దినోత్సవంలో జయశ్రీ, పద్మజ



సీఎం జగన్ చేపట్టిన కార్యక్రమాలపై పోస్టర్లు ఆవిష్కరించిన జయశ్రీ, పద్మజ

సాక్షి, అమరావతి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆంధ్రప్రదేశ్ మహిళలకు అసలైన అండదండ అని, సీఎం జగన్ వంటి అన్నలు మీ దేశాల్లోను, సమాజాల్లోను ఉన్నారా అని వివిధ దేశాల నుంచి హాజరైన మహిళలను ఏపీ మహిళా కమిషన్ సభ్యురాలు కె.జయశ్రీ, స్త్రీ శిశు సంక్షేమ సలహాదారు నారమల్లి పద్మజ అడిగారు. న్యూయార్క్‌లోని ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యాలయంలో నాలుగు రోజులుగా జరుగుతున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాల్లో రాష్ట్రం నుంచి వారిద్దరూ హాజరయ్యారు. గురువారం జరిగిన సదస్సులో ఏపీలో అమలవుతున్న మహిళాభివృద్ధి కార్యక్రమాల పోస్టర్లు ఆవిష్కరించి మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్‌లో ఆర్థిక, సామాజిక, రాజకీయ, విద్య, భద్రత అంశాల్లో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను 6 నిమిషాల వీడియో ద్వారా ప్రతినిధులకు వివరించారు. 'మహిళల కోసం ప్రభుత్వాలు చేసే ఖర్చు ద్వారానే ప్రగతిలో వేగం సాధ్యం' అనే అంశంపై వారు మాట్లాడుతూ 'ఇన్వెస్ట్ ఇన్ ఉమెన్. యాక్సిలరేట్ ప్రోగ్రెస్' అన్నది 2024లో ఐక్యరాజ్య సమితి నినాదమని, ఈ నినాదాన్ని ఆంధ్రప్రదేశ్‌లో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్లుగా ఆచరణలోకి తెచ్చారని వివరించారు. ఏపీలో అయిదేళ్ళుగా జెండర్ సమానత్వం పరంగా అక్కచెల్లెమ్మల సాధికారత కోసం సీఎం జగన్ అనేక విప్లవాత్మక కార్యక్రమాలు అమలు చేస్తున్నారని వివరించారు. జగనన్న అమ్మ ఒడి లాంటి స్కీమ్‌లు మీ దేశాల్లో, మీ సమాజాల్లో కూడా తల్లులు, పిల్లలకు ఎంతో మేలు చేస్తాయని అన్నారు. ఇక్కడి పథకాలను అధ్యయనం చేసి మీ సమాజాల్లో అమలు చేస్తే మంచి ఫలితాలు వస్తాయని సూచించారు. ఏపీలో అమలు చేస్తున్న సామాజిక పెన్షన్లు, వైఎస్సార్ ఆసరా, సున్నా వడ్డీ, వైఎస్సార్ చేయూత, ఇళ్ల పట్టాల పంపిణీ, ఇళ్ల నిర్మాణం వంటి పథకాల వల్ల మహిళల ఆర్థిక స్తోమతతోపాటు వారి ఆత్మగౌరవం పెరిగిందన్నారు.







Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Published at Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijaywada, NTR District - 520 007 (AP) and Printed at Jagati Publications Limited, Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijaywada, NTR District - 520 007 (AP)., Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) Phone No. 0866-2547436 Fax: No. 0866-2547433. RNI Reg No. APTEL/2008/23794. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.

సాక్షి ఫ్యామిలీ
విజయవాడ
శుక్రవారం ॥ 15-3-2024

ఫ్యాషన్



వసంతకాలం గులాల్

ప్రతి కుట్టు ఒక కథ చెబుతుంది
ప్రతి దారం పోగు మన దేశీయ సంప్రదాయపు సొగసును కళ్లకు కడుతుంది.
ప్రతి డిజైన్ సృష్టిలోనూ అసమానమైన నైపుణ్యం కనిపిస్తుంది.
కళా నైపుణ్యంతో రూపొందించిన ప్రతి డ్రెస్ ఓ కళాఖండమే అనిపిస్తుంది.
భారతీయ వస్త్రాలు, ఫ్యాషన్ వారసత్వం
ప్రపంచాన్ని అబ్బుర పరుస్తూ స్ఫూర్తిని కలిగించేలా
ఇండియన్ డిజైనర్ గౌరంగ్ షా
'గులాల్' పేరుతో ఈ వసంతకాలానికి అందమైన
కలెక్షన్‌ని మన ముందుకు తీసుకువచ్చారు.



ఫ్యాషన్ డిజైనర్
గౌరంగ్ షా

ముంబై వేదికగా జరిగిన లాక్మే ఫ్యాషన్ వీక్ స్ప్రింగ్/ఫెస్టివ్ కలెక్షన్ 2024 లో భాగంగా 'గులాల్' పేరుతో గులాబీ రంగులో మెరుస్తున్న డిజైన్స్‌ని ఇండియన్ డిజైనర్ గౌరంగ్ షా ప్రదర్శించారు. ఖాదీ, పట్టు మెటీరియల్‌తో రూపొందించిన డిజైన్స్‌తో అందరినీ విశేషంగా ఆకట్టుకున్నారు.

ఈ డిజైన్స్ గురించి గౌరంగ్ షా మాట్లాడుతూ – ''సాంస్కృతిక సొబగులతో పాటు ఆధునికత కూడా మేళవించి 40 డిజైన్స్ రూపొందించాం. వాటిలో 30 లెహంగాలు, 10 చీరలు ఉన్నాయి. ప్రతి డ్రెస్‌లో మన చేనేతల్లోని కళాత్మకత భాసిల్లుతుంది. 'గులాల్' స్వచ్ఛత, చిత్తశుద్ధి, శాంతిని సూచిస్తుంది. జమదానీ, జ్యాక్వర్, డోబీ అనేవి చరఖా ఖాదీ, మట్కా సిల్క్, ఇతర పట్టు వస్త్రాలను రూపొందించడానికి ఉపయోగించే డైనమిక్ నేత పద్ధతులు. ప్రతి వస్త్రాన్ని చేతితో నేసేటప్పుడు ఆ చేనేతకారుడి భావోద్వేగాలు, లక్షణాలు ప్రతి వరసలోనూ జోడించినట్టు అనిపిస్తాయి.

సంగీత నృత్యాలు

గుజరాతీ జానపద సంగీతం, కేరళ కథాకళీ నృత్య సమ్మేళనంతో కూడిన ఆకర్షణీయత ఈ దుస్తుల ద్వారా మన హృదయాలను చేరుతుంది. వీటితోపాటు ఉల్లాసభరితమైన రాధా కృష్ణుల హోలీ కథ, నృత్యం ప్రదర్శనలో అదనపు ఆకర్షణగా నిలిచాయి. .

సాధారణంగా హోలీ వేడుకలను తెలుపు రంగు డ్రెస్సులు ధరించి జరుపుకుంటారు. ఈ వసంతకాలం మన మానసిక స్థితిని ప్రతిబింబించేలా లేత, గాఢమైన గులాబీ రంగుల కాంబినేషన్‌లో ఈ డ్రెస్సులను రూపొందించాం. ఈ కలెక్షన్ ఇలా వేదికపైన మెరిసిపోవడానికి ఆరు నెలల కన్నా ఎక్కువ సమయమే పట్టింది. స్కెచ్ నుండి నేత వరకు, ఆ తర్వాత మరుగునపడిన ఎంబ్రాయిడరీలను హైలైట్ చేస్తూ లెహంగాలు, చీరలను డిజైన్ చేశాం. గులాల్ కలెక్షన్‌లో పటాన్ పటోలా, పార్సీ గారా ఎంబ్రాయిడరీతో అలంకరించిన లెహంగా, కర్నాటకలో చేతితో నేసే క్రేప్ సిల్క్ దుపట్టాలు ఉన్నాయి. పటాన్‌పటోలా దుపట్టాతో పాటు కోటా జమదానీ, బనారస్ సిల్క్ బార్డర్‌తో ఉన్న లెహంగాలు వినూత్నంగా మెరిసిపోయాయి.

అరుదైన ఎంబ్రాయిడరీ

ఈ కలెక్షన్లో మోచి, పార్సీగారా, కసుతి, కాశ్మీరీ, కచ్ వంటి క్లిష్టమైన ఎంబ్రాయిడరీ స్టైల్స్‌తో లెహంగాలు, చీరలు రూపొందించాం. ముఖ్యంగా అహ్మదాబాద్‌లోని మరోడి, కేరళలోని పెటిట్ పాయింట్ వంటి అరుదైన ఎంబ్రాయిడరీలు అందరి దృష్టిని ఆకర్షించాయి.

వస్త్ర శిల్పకళ

చేనేతలో జ్వార్డ్, డోబీ, జమదానీ టెక్నిక్స్ మాత్రమే కాదు ప్రతీ డిజైన్ వస్త్ర శిల్పకళగా కనిపిస్తుంది. మన దేశ కళా నైపుణ్యం ఈ డిజైన్స్‌లో కనువిందు చేస్తాయి. ప్రతి కుట్టు ఒక కథ చెబుతుంది' అని వివరించారు గౌరంగ్ షా.

కిచెన్ టిప్స్

గరం రుచి కోసం

- కూరల్లో గరం మసాలా పొడులు మోతాదు మించితే కూర రుచి మారిపోతుంది, చేదు వస్తుంది. అలా చేదు వచ్చినప్పుడు కూరల్లో అర కప్పు చిక్కటి పాలు లేదా టేబుల్ స్పూన్ మీగడ కలపాలి. పాలు, పాల ఉత్పత్తులు ఇష్టపడని వాళ్లు జీడిపప్పు పొడి లేదా వేరుశనగపప్పు పొడి కూడా కలుపుకోవచ్చు. ఇలా చేస్తే చేదు తగ్గడంతో పాటు కూర రుచి ఇనుమడిస్తుంది కూడా.
- మార్కెట్‌లో కొన్న మసాలా పొడుల్లో ప్యాకెట్ సీలు విప్పినప్పుడు ఉన్నంత సువాసన ఆ తర్వాత ఉండదు. కాబట్టి చిన్న చిన్న ప్యాకెట్‌లు కొనుక్కుని తెరిచిన వెంటనే మొత్తం వాడేయడం ఒక పద్ధతి. పెద్ద ప్యాకెట్ కొన్నప్పుడు కొద్దిగా వాడిన తర్వాత ప్యాకెట్‌లోకి గాలి దూరకుండా క్లిప్ పెట్టాలి.
- గరం మసాలా పొడులను ఇంట్లోనే ఎక్కువ మోతాదులో చేసి నిల్వ ఉంచుకోవాలంటే... పొడిని తేమలేని సీసాలో పోసి గాలి చొరకుండా మూతపెట్టి ఫ్రిజ్‌లో పెట్టాలి. ఇలా చేసిన పొడి ఏడాదంతా నిల్వ ఉంచినా తాజాదనం తగ్గదు.



బామ్మ మాట.... బిజినెస్ బాట

పెద్దల మాట పెరుగన్నం మూట
అని ఊరికే అనలేదు.
పెద్దల మాట నెలకు
లక్షలాది రూపాయల ఆదాయాన్ని ఆర్జించే
పెద్ద వ్యాపార సూత్రంగా మారింది.



ముంబైకి చెందిన రజని, నిధి 'గ్రాండ్‌మా సీక్రెట్' పేరుతో సరదాగా ప్రారంభించిన హోమ్ మేడ్ హెయిల్ ఆయిల్ బిజినెస్ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లకు ఉద్యోగంలో వచ్చే జీతం కన్నా ఎన్నో రెట్లు ఎక్కువ ఆదాయాన్ని చేకూర్చుతోంది. దీనిని బట్టి ఏదైనా పాతకాలం నాటి కబుర్లు చెప్పినా, పాతపద్ధతులు పాటించినా, అంతా పాత చింతకాయ పచ్చడిలే అని తేలిగ్గా తీసేసే వారు ఇకపై ఆచితూచి మాట్లాడాలేమో! ఎందుకంటే

అప్పటి పాత ఫార్ములానే కదా... ఇప్పుడు సక్సెస్ సూత్రంగా మారిపోయింది.

నిధి టుటేజాకి ఆదివారం సెలవును అమ్మమ్మ ఇంటిలో సరదాగా గడపటం అలవాటు. నిధి అమ్మమ్మ రకరకాల ఔషధ మూలికలను మేళవించి ఒక విధమైన తలనూనెను తయారు చేసేది. అలా ఆమె సొంతంగా తయారు చేసిన ఆయిల్‌తో నిధి తలకు మర్దనా చేసి కాసేపటి తర్వాత తలస్నానం చేయించేది. అమ్మమ్మ చేతి నూనె మహాత్మ్యం వల్ల నిధికి తోటి విద్యార్థినులందరూ కుళ్లుకునేంత నల్లటి ఒత్తైన కేశ నిధి ఉండేది. చదువు తర్వాత అమ్మమ్మ ఊరికి వెళ్లడం బాగా తగ్గిపోయింది. ఇంతలో దేశాన్నంతటినీ కుదిపేస్తున్న కోవిడ్ మహమ్మారి గురుగ్రామ్‌ను కూడా వదల్లేదు. అక్కడే ఉన్న నిధిని కూడా అసలు వదల్లేదు. ఫలితంగా నిధి జుట్టు కుచ్చులు కుచ్చులుగా ఊడటం మొదలు పెట్టింది. క్రమంగా ఆమెను ఇతరులెవరూ పోల్చుకోలేనట్లు తయారైంది. అది చూసిన నిధి తల్లికి చాలా బాధ వేసింది. తన అమ్మ నుంచి ఆ నూనె తయారీ ఫార్ములాను తెలుసుకుని, తన అత్తగారు ఈ విషయంలో ఏమైనా సాయం చేయగలరా అని అడిగింది. కోడలు చెప్పిన ఫార్ములాను ప్రయత్నించింది అత్తగారైన రజని. ఎట్టకేలకు తయారైన ఆ ఆయిల్‌ను నిధి తలకు రాసి మర్దనా చెయ్యడం మొదలు పెట్టారు ఆ అత్తాకోడళ్లు.

ఆశ్చర్యం! కొద్దిరోజుల్లోనే ఆ నూనె మంచి ఫలితాన్నిచ్చింది. పోయిన జుట్టు స్థానంలో కొత్త జుట్టు రావడం మొదలైంది. ఆమె ఉంటున్న అపార్ట్‌మెంట్‌లోని ఇతర ఫ్లాట్ల వాళ్లు అది గమనించి, ఎలా సాధ్యమైంది ఇదంతా అని అడిగి విషయాన్ని తెలుసుకున్నారు. తమకు కూడా అలాంటి ఆయిల్ తయారు చేసి ఇమ్మని అడగడమే కాదు, అడ్వాన్స్‌గా కొంత మొత్తాన్ని చేతిలో పెట్టడం మొదలు పెట్టారు. ఇదేదో బాగుంది అనిపించింది నిధికి. దాంతో తన నానమ్మ రజని సాయంతో, అమ్మ సహకారంతో ఆయిల్ తయారీ ఆరంభించింది. వీరి ఆయిల్ గురించి ఆ నోటా ఈ నోటా కాదు... కొన్ని డజన్ల వాట్సాప్ గ్రూపులలో పడి మొదట్లో కొద్ది లీటర్లకే పరిమితం అయిన ఆయిల్ తయారీ పెద్ద ఎత్తున తయారు చేయాలన్న నిర్ణయం తీసుకునేలా చేసింది. దాంతో గత సంవత్సరం మార్చిలో నిధి, రజని దువా కలిసి 'నిధిస్ గ్రాండ్ మా సీక్రెట్' పేరుతో ఒక సరికొత్త ఆయిల్ బ్రాండ్ ఉత్పత్తిని ప్రారంభించారు. ఫలితంగా అందరి జుట్టు పెరగడం మాట ఎలా ఉన్నా, వీరి ఆదాయం మాత్రం ఇబ్బడి ముబ్బడిగా పెరిగింది.

ఇప్పుడు నిధి, రజని తయారు చేస్తున్న ఈ ఆయిల్ 67,000 ఇళ్లకు చేరింది. నెలకు లక్ష బాటిళ్ల తయారీతో నెలకు సుమారు యాభై లక్షల రూపాయల ఆదాయాన్ని ఆర్జించి పెడుతోంది.

అమ్మమ్మ ఫార్ములా ప్రకారం ఇప్పుడు నిధి, ఆమెతో పాటు ఆమె నానమ్మగారు... స్వచ్ఛమైన కొబ్బరి నూనెలో 13 రకాల వనమూలికల కలగలుపుతో పెద్ద ఇనుప మూకుడులో కొన్ని గంటలపాటు మరగబెడుతూ, కలుపుతూ తయారు చేసిన ఈ హోమ్ మేడ్ ఆయిల్ ఇప్పుడు పెద్దపెద్ద యంత్రాలతో లక్షల బాటిళ్ల తయారీ లక్ష్యాన్ని చేరుకుంది.

పాత కాలం నాటి ఫార్ములాను తేలికగా చూసే వాళ్లు ఇకనైనా ఇలాంటి విద్యను అందిపుచ్చుకుంటే ఎవరి కాళ్ల మీద వాళ్లు నిలబడటం సాధ్యం అవుతుందేమో!

వంటిల్లు

చలికాలం...
సగ్గుబియ్యం హల్వా తింటే
జలుబు చేస్తోందా!
అయితే... ఇదే మంచి సమయం.
ఎండల్లో వండుకుందాం.
సగ్గుబియ్యం చలవ చేస్తుంది...
ఎండ తాపాన్ని తగ్గిస్తుంది.
దహీ... కేసర్... కోవాతోపాటు
పొటాటోతోనూ కలిసిపోతుంది.
ఈవెనింగ్ స్నాక్ అవుతుంది...
లంచ్‌లో మెయిన్ కోర్స్ అవుతుంది.
భోజనం తర్వాత డెజర్ట్ గానూ సర్దుకుపోతుంది.

సగ్గుబియ్యం వేసవిలో తిందాం



దహీ సాబుదానా

కావలసినవి: సగ్గుబియ్యం – అరకప్పు; పెరుగు – రెండున్నర కప్పులు; పచ్చిమిర్చి – 3; అల్లం తరుగు – టేబుల్ స్పూన్; క్యారట్ తురుము – 2 టేబుల్ స్పూన్‌లు; ఆవాలు – టీ స్పూన్; జీలకర్ర – టీ స్పూన్; పచ్చి శనగపప్పు – టీ స్పూన్; పసుపు – అర టీ స్పూన్; కొత్తిమీర తరుగు – టేబుల్ స్పూన్; ఉప్పు – అర టీ స్పూన్ లేదా రుచిని బట్టి; నూనె – 3 టీ స్పూన్‌లు; కరివేపాకు – 2 రెమ్మలు; ఇంగువ – చిటికెడు.

తయారీ: ● స్టవ్ మీద మందపాటి బాణలి పెట్టి వేడెక్కిన తర్వాత మంట తగ్గించి, బాణలిలో సగ్గుబియ్యం వేసి వేయించాలి. సగ్గుబియ్యం చిటపట పేలడం మొదలైన తర్వాత బాణలిని స్టవ్ మీద నుంచి దించి పక్కన పెట్టాలి ● పెరుగును పెద్ద పాత్రలో వేసి ఉప్పు కలిపి చిలకాలి. పెరుగు మరీ చిక్కగా ఉంటే చిలికేటప్పుడు కొద్దిగా నీటిని వేయవచ్చు. చల్లారిన సగ్గుబియ్యాన్ని పెరుగులో వేసి కలిపి నాలుగు గంటల సేపు కదిలించకుండా పక్కన పెట్టాలి. పెరుగును పీల్చుకుని సగ్గుబియ్యం మెత్తబడుతుంది. లోపల ఇంకా గట్టిగా ఉన్నట్లనిపిస్తే మరో గంట సేపు నాననివ్వాలి ● ఇప్పుడు బాణలిలో నూనె వేసి వేడి చేసి ఆవాలు, పచ్చి శనగ పప్పు, జీలకర్ర, పచ్చిమిర్చి, అల్లం, పసుపు, క్యారట్ వేసి అవి వేగిన తరవాత ఇంగువ, కరివేపాకు వేసి దించేయాలి. ఈ పోపును పెరుగులో నానిన సగ్గుబియ్యంలో వేసి కలపాలి. చివరగా కొత్తిమీరతో గార్నిష్ చేస్తే దహీ సాబుదానా... అదే సగ్గుబియ్యం పెరుగు పచ్చడి రెడీ. పెరుగన్నం తినడానికి ఇష్టపడని పిల్లలకు ఇది పెట్టండి. ఇష్టంగా తింటారు. ఎండకు వడదెబ్బ తలగకుండా హాయిగా ఆడుకుంటారు.



సాబుదానా కిచిడీ

కావలసినవి: సగ్గుబియ్యం – కప్పు; నీరు – ముప్పావు కప్పు; వేరుశనగపప్పు – అర కప్పు; చక్కెర – టీ స్పూన్ (ఇష్టమైతేనే); ఉప్పు – ముప్పావు టీ స్పూన్; నెయ్యి – 2 టేబుల్ స్పూన్‌లు; ఆవాలు – టీ స్పూన్; జీలకర్ర – టీ స్పూన్; కరివేపాకు – 2 రెమ్మలు; అల్లం – అంగుళం ముక్క (తరగాలి); పచ్చిమిర్చి– 2 (తరగాలి); బంగాళాదుంప– ఒకటి (ఉడికించి, తొక్కతీసి, తరగాలి); నిమ్మకాయ – ఒక ముక్క; కొత్తిమీర తరుగు – 2 టేబుల్ స్పూన్‌లు.

తయారీ: ● సగ్గుబియ్యాన్ని కడిగి మంచినీటిలో ఆరు గంటల సేపు నానబెట్టాలి. సగ్గుబియ్యాన్ని రెండు వేళ్లతో పట్టుకుని నొక్కినప్పుడు పూర్తిగా నానిందా లేక లోపల గట్టిగా ఉందా అనేది తెలుస్తుంది. గట్టిగా ఉంటే మరికొన్ని నీటిని పోసి పూర్తిగా నానే వరకు పక్కన ఉంచాలి ● మందపాటి బాణలి వేడి చేసి వేరుశనగపప్పు వేయించాలి. పప్పులు చల్లారిన తర్వాత మిక్సీలో మెత్తగా పొడి చేయాలి ● నానిన సగ్గుబియ్యంలో వేరుశనగపప్పు పొడి, ఉప్పు, చక్కెర వేసి కలపాలి ● బాణలి వేడి చేసి నెయ్యి వేసి, వేడెక్కిన తర్వాత ఆవాలు, జీలకర్ర, అల్లం, పచ్చిమిర్చి, కరివేపాకు, బంగాళాదుంప ముక్కలు వేసి దోరగా వచ్చే వరకు వేయించాలి. ఇప్పుడు సగ్గుబియ్యం మిశ్రమాన్ని వేసి పోపు మొత్తం సమంగా కలిసేటట్లు చెక్క అట్లకాడతో కలపాలి. చివరగా నిమ్మరసం, కొత్తిమీర కలిపి వడ్డించాలి. ఇది వేడిగా తినడానికి బాగుంటుంది. వేడి తగ్గిన తర్వాత కూడా రుచిగానే ఉంటుంది. కాబట్టి లంచ్‌బాక్సు కోసం కూడా చేసుకోవచ్చు.



కేసర్ సాబుదానా

కావలసినవి: సగ్గుబియ్యం– కప్పు; చక్కెర – కప్పు; ఏలకుల పొడి– టీ స్పూన్; కుంకుమ పువ్వు – ఆరు రేకలు; జీడిపప్పు – టేబుల్ స్పూన్; కిస్‌మిస్ – టేబుల్ స్పూన్; పసుపు – అర టీ స్పూన్; నెయ్యి – 3 టేబుల్ స్పూన్‌లు; వేడి పాలు – టేబుల్ స్పూన్.

తయారీ: ● సగ్గుబియ్యాన్ని కడిగి ఆరు గంటల సేపు నానబెట్టాలి. పట్టుకుని చూసి పూర్తిగా నానినట్లు నిర్ధారించుకుని మిగిలిన నీటిని వడపోసి సగ్గుబియ్యాన్ని ఒక వస్త్రంలో వేసి మూట గట్టాలి ● పాలలో కుంకుమ పువ్వు వేసి పక్కన పెట్టాలి ● పెనంలో నెయ్యి వేడి చేసి జీడిపప్పు, కిస్‌మిస్‌లను వేయించాలి. అందులో పసుపు, చక్కెర, కుంకుమ పువ్వు కలిపిన పాలు వేసి ఐదు నిమిషాల సేపు మరగనివ్వాలి. ఇప్పుడు సగ్గుబియ్యం వేసి కలిపితే కేసర్ సాబుదానా రెడీ.



సాబుదానా హల్వా

కావలసినవి: సగ్గుబియ్యం– కప్పు; చక్కెర – కప్పు; నెయ్యి – 3 టేబుల్ స్పూన్‌లు; ఫుడ్ కలర్– చిటికెడు; ఏలకుల పొడి– అర టీ స్పూన్; జీడిపప్పు – 2 టేబుల్ స్పూన్‌లు; కిస్‌మిస్ – టేబుల్ స్పూన్; పాల కోవా– 2 టేబుల్ స్పూన్‌లు లేదా చిక్కటి పాలు కప్పు; నీరు – 2 కప్పులు.

తయారీ: ● సగ్గుబియ్యాన్ని కడిగి నీరు పోసి ప్రెషర్ కుక్కర్‌లో రెండు విజిల్స్ వచ్చే వరకు ఉడికించాలి ● బాణలిలో నెయ్యి వేడి చేసి జీడిపప్పు, కిస్‌మిస్‌లను వేయించాలి. వేగిన జీడిపప్పు, కిస్‌మిస్‌ను తీసి పక్కన పెట్టి అదే బాణలిలో ఉడికిన సగ్గుబియ్యం, చక్కెర, ఫుడ్ కలర్ వేసి కలుపుతూ ఉడికించాలి. మిశ్రమం దగ్గరయ్యేటప్పుడు పాల కోవా వేసి కలపాలి. కోవా లేకపోతే పాలు పోసి, ఏలకుల పాడి వేసి దగ్గరయ్యే వరకు కలుపుతూ ఉడికించాలి. చివరగా వేయించిన జీడిపప్పు, కిస్‌మిస్‌లను వేసి కలిపితే సాబుదానా హల్వా రెడీ.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము - జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

ఆర్సీ.జి2.312/2024

కలెక్టరు వారి కార్యాలయము, నెల్లూరు,
తేది : 14-03-2024.

ఫారము -6(ఎ)

(2013 వ సంవత్సరము 30 వ చట్టం భూసేకరణ, పునరావాసము, పున:స్థాపనలో న్యాయపరమైన నష్టపరిహారము పొందే హక్కు పారదర్శకత చట్టం లో సెక్షన్1.1 (1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2018లో రూల్ -19 సబ్ రూల్ - (1) ననుసరించి

ప్రాథమిక ప్రకటన

ఈ దిగువ షెడ్యూల్ లో చూనబడిన శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరుజిల్లా, కావలి మండలము, ఆనెమడుగు గ్రామము నందలి భూమి ప్రజాహిత కార్యాలకు అనగా ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు, కాకినాడ వారు పారిశ్రామిక కూదలి/పరిశ్రమలు స్థాపించుట కొరకు భూములు అవసరమై వున్నవని, కోరినందున మరియు శ్రీయుత జిల్లా కలెక్టరు, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వారు అవసరమని భావంచినందున భూసేకరణ, పునరావాసము, పునఃస్థాపనలో పునరుపాధి కల్పన చట్టం-2013 నందలి 11వ భాగపు 1 వ ఉ.న విభాగములోని నిబంధనలనుసరించి ఈ విషయం గురించి ఇందుకు సంబంధించిన యావన్మందికి ఎరుక నిమిత్తం ఇందు మూలముగా నోటీసు జారీ చేయడమైనది.

2018 భూసేకరణ, పునరావాసము, పున:స్థాపనలోని ష్పాక్షిక నష్ట పరిహారము పొందే హక్కు పారదర్శకత చట్టం (2018లోని 22 చట్టం) ద్వారా సవరించబడిన విధముగా 2013 భూసేకరణ, పునరావాసము, పున:స్థాపనలో నిష్పాక్షిక నష్ట పరిహారము పొందే హక్కు పారదర్శకత చట్టం (2013లో30 వ చట్టం) సెక్షన్ 10 (ఎ) ప్రకారము "కావలి మండలము, ఆనెమడుగునందు పారిశ్రామిక కూదలి / పరిశ్రమలు స్థాపించుట" సామజిక ప్రభావ అంచనా ప్రకటనకు మినహాయంపు ఇవ్వడమైనది.

ఈ భూసేకరణ వలన నిర్వాసితులైన కుటుంబాలు ఏమియూ లేవు. శ్రీయుత జిల్లా కలెక్టరు, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, నెల్లూరు వారు చట్టంలోని విభాగము 12 కింద ఇవ్వబడిన అధికారములను వినియోగించుకునేందుకు శ్రీ స్పెషల్ డిప్యూటీ కలెక్టరు (యల్.ఎ. యూనిట్) ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డ్, కావలి వారికి, వారి సిబ్బంది, పని వార్లకు ఇందుమూలముగా అధికారము ఇవ్వబడినది.

పై చట్టం లోని సెక్షన్ 11 (4) ననుసరించి, ఈ ప్రాథమిక ప్రకటన వెలువడిన తేదీ నుంచి శ్రీయుత జిల్లా కలెక్టరు, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, మరియు శ్రీ స్పెషల్ డిప్యూటీ కలెక్టరు (యల్.ఎ. యూనిట్) ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డ్, కావలి వారి ముందస్తు అనుమతి లేనిదే ఏ వ్యక్తి ప్రకటనలో తెలిపిన భూమిని ఏ విధమైన అమ్మకము మరియు కొనుగోలు (క్రయ విక్రయాలు) ఏ విధమైన లావాదేవీలు జరుపరాదని తెలియజేయడమైనది.

పై చట్టం లోని సెక్షన్-15 ననుసరించి భూ సేకరణ పై ఏమైనా అభ్యంతరాలు, ఆక్షేపణలు ఉన్న యెడలసంభందించినవ్యక్తి/వ్యక్తులు ప్రకటన ప్రచురించబడిన తేదీ నుండి 60 (అరువది) దినములోగాశ్రీయుత జిల్లా కలెక్టరు , శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, మరియు శ్రీ స్పెషల్ డిప్యూటీ కలెక్టరు (యల్.ఎ. యూనిట్) ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డ్, కావలి వారి ఎదుట అభ్యంతరాలు దాఖలుచేసుకొనవచ్చును.

పై అవసర నిమిత్తమై కావలి మండలము, ఆనెమడుగు గ్రామము నందు గల ఈ క్రింద పొందుపరచిన విధముగా ఎ. 769.55 సెంట్ల భూమిని భూసేకరణ కొరకు నోటిఫికేషన్ జారీ చేయడమైనది

షెడ్యూల్

జిల్లా : శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా మండలము : కావలి గ్రామము : ఆనెమడుగు

క్రమ సం.	భూ కమతం నంబరు	పాత సర్వే నం. 8 సబ్ డివిజన్ నం.	పూర్తి విస్తీర్ణం	భూమి రకం	సేకరించిన విస్తీర్ణం ఎకరాలు	సంబంధిత ఆసామి పేరు మరియు పట్టాదారుని చిరునామా పట్టాదారు/ అనుభవదారు	సరిహద్దులు ఉత్తరం	దక్షిణం	తూర్పు	పడమర	చెట్లు, కట్టడములు మరియు ఇతర ముల వివరములు
1		2	3	4	5	6	7	8	9	10	11
1	4	71-10, 71-9	0.2	పట్టా	0.2	మన్నేపల్లి చెంచయ్య / రాఘవులు	5	38	25	3	
2	5	71-7	0.19	పట్టా	0.19	ఆదపాటి కొండయ్య / తిరుపతి	6	25	24	3	
3	6	71-6	0.49	పట్టా	0.49	మన్నెపల్లి నరసయ్య / చిన్నయ్య	7	24	23	3	
4	8	71-2	0.46	పట్టా	0.46	పోశిన శాంత కుమారి / శీనయ్య	7	10	30.2	19.8	
5	9	73-1	0.23	పట్టా	0.23	మల్లాల నాగేశ్వరరావు / వెంకయ్య	8	36.8	10	21.1	
6	10	73-1, 73-2, 73-3	0.09	పట్టా	0.09	కొమరావెంకటసుబ్బులు / వెంకటస్వామి, మల్లాల నాగేశ్వరరావు/వెంకటస్వామి, మల్లాల రమణయ్య / వెంకయ్య	8	7	12	9	
7	11	73-1	0.1	పట్టా	0.1	కోనంకి రమణమ్మ / మునలయ్య	12	7	18.1	10	
8	12	73-1	0.42	పట్టా	0.42	కొమరాటమ / వెంకయ్య	7	13	27.3	10	
9	13	73-1,73-3	0.56	పట్టా	0.56	కొమరాటమ / వెంకయ్య, మల్లాలలక్ష్మమ్మ / పోలయ్య	23.1	15	14	12	
10	14	73-1,73-4	0.35	పట్టా	0.35	కొమరాటమ / వెంకయ్య, మల్లాల నాగేశ్వరరావు / వెంకయ్య	7	15	29.1	13	
11	15	73-1	0.08	పట్టా	0.08	కొమరావెంకటసుబ్బులు / వెంకటస్వామి	246	17	16	13	
12	16	73-11	0.23	పట్టా	0.23	జంగాలపల్లిచిన్నమ్మ / వెంకయ్య	15	242	243	12.4	
13	17	72-3	0.15	పట్టా	0.15	కొమరావెంకటసుబ్బులు / వెంకటస్వామి	7	31	15	18	
14	18	72-2,72-3	0.14	పట్టా	0.14	మల్లాల వెంకయ్య / వెంకటయ్య	7	30	17	19	
15	19	72-1,72-3	0.16	పట్టా	0.16	కొమరా వెంకటసుబ్బులు / వెంకటస్వామి, మల్లాల వెంకయ్య / వెంకటయ్య	7	30	18	19	
16	20	71-2	0.46	పట్టా	0.46	గుడిపల్లి నరసింహం / నారయ్య	7	29	19	21	
17	21	71-2,71-3	0.45	పట్టా	0.45	గుడిపల్లి నరసింహం / నారయ్య, మన్నేపల్లి చిన్నయ్య / నరసయ్య	7	28	20	22	
18	22	71-4	0.29	పట్టా	0.29	మన్నేపల్లి చిన్నయ్య / నరసయ్య	7	26	21	23	
19	23	71-5	0.28	పట్టా	0.28	జయంపు వెంకటస్వామి / వెంకట సుబ్బయ్య	7	26	22	24	
20	24	71-7	0.19	పట్టా	0.19	ఆదపాటి కొండయ్య / తిరుపతి	8	25	23	5	
21	25	71-8,71-9	0.42	పట్టా	0.42	మన్నేపల్లి చెంచయ్య / రాఘవులు, మన్నేపల్లి చిన్నయ్య / నరసయ్య	24	38	26	4	
22	26	71-2	0.24	పట్టా	0.24	గుడిపల్లి నరసింహం / నారయ్య	23	27	21	25	
23	27	71-1	0.12	పట్టా	0.12	ఆదపాటి కొండయ్య / తిరుపతి	28	38	28	11.8	
24	28	71-1	0.15	పట్టా	0.15	ఆదపాటి కొండయ్య / తిరుపతి	21	38	29	27	
25	29	71-1	0.12	పట్టా	0.12	ఆదపాటి కొండయ్య / తిరుపతి	20	38	19	28	
26	30	72-3	0.06	పట్టా	0.06	మల్లాల వెంకయ్య / వెంకటయ్య	18	38	31	29	
27	31	72-3, 72-4, 72-5	0.14	పట్టా	0.14	కొమరా వెంకటసుబ్బులు / వెంకటస్వామి, మల్లాల వెంకయ్య / వెంకటయ్య	17	38	32	30	
28	32	73-1,73-5	0.36	పట్టా	0.36	మల్లాల వెంకయ్య / వెంకటయ్య, ముంతశివలీల /నాగేశ్వరరావు	242	34	241	31	
29	33	73-1,73-5	0.17	పట్టా	0.17	కోనంకియనధమ్మ /వెంకయ్య, కొమరావెంకట సుబ్బులు / వెంకటస్వామి	32	26	240	34	
30	34	73-1	0.15	పట్టా	0.15	కొమరావెంకటసుబ్బులు / వెంకటస్వామి	32	35	33	31	
31	35	73-6	0.05	పట్టా	0.05	మల్లాల రమణయ్య / వెంకయ్య	33	39	36	34	
32	36	73-1	0.06	పట్టా	0.06	మల్లాల వెంకయ్య / వెంకటయ్య	33	39	37	35	
33	37	73-1	0.27	పట్టా	0.27	కోనంకి రమణమ్మ / మునలయ్య	33	39	228	36	
34	40	75-2	0.04	పట్టా	0.04	కొమరా రమణయ్య / వెంకటస్వామి	39	81	82	41	
35	41	75-2	0.05	పట్టా	0.05	మల్లాల వెంకయ్య / వెంకటయ్య	39	81	40	42	
36	42	75-2	0.19	పట్టా	0.19	మల్లాల వెంకయ్య / వెంకటయ్య	39	80	41	43	
37	43	68-3	0.1	పట్టా	0.1	నంబూరు కల్లయ్య / సుబ్బయ్య	39	79	42	44	
38	44	68-3	0.11	పట్టా	0.11	గుడిపల్లిపోతయ్య/అంకయ్య	39	79	43	45	
39	45	66	0.17	పట్టా	0.17	ఉప్పాల వెంకట రమణయ్య / తిరుపాలు	39	79	44	46	
40	46	66	0.42	పట్టా	0.42	కోనంకి రమణయ్య / అచ్చియ్య	36	79	45	47	
41	47	66	0.18	పట్టా	0.18	కోనంకి రమణయ్య / అచ్చియ్య	38	78	48	48	
42	48	66	0.21	పట్టా	0.21	కోనంకి రమణయ్య / అచ్చియ్య	38	78	47	49	
43	49	66	0.14	పట్టా	0.14	కోనంకి రమణయ్య / అచ్చియ్య	38	72	48	50	
44	50	66	0.23	పట్టా	0.23	కోనంకి రమణయ్య / అచ్చియ్య	38	71	49	51	
45	51	65-1ఎ	0.07	పట్టా	0.07	ఉప్పాల వెంకట రమణయ్య / తిరుపాలు	38	67	68	52	
46	52	65-1ఎ	0.19	పట్టా	0.19	ఉప్పాల వెంకట రమణయ్య / తిరుపాలు	38	66	67	53	
47	54	64	0.25	పట్టా	0.25	ఉప్పాల వెంకట రమణయ్య / పోలయ్య	38	64	53	55	
48	55	64	0.31	పట్టా	0.31	ఉప్పాల వెంకట రమణయ్య / తిరుపాలు	38	63	54	56	
49	56	64	0.18	పట్టా	0.18	ఉప్పాల వెంకట రమణయ్య / తిరుపాలు	38	57	55	56	
50	61	62	0.11	పట్టా	0.11	గుడిపల్లి వెంకయ్య / కేశవులు	57	111	62	133	
51	62	62	0.53	పట్టా	0.53	ఉప్పాలపోలమ్మ/వెంకయ్య	63	110	108	61	
52	63	62	0.05	పట్టా	0.05	గుడిపల్లి తిరుపతి/కేశవులు	64	108	107	61	
53	64	64	0.26	పట్టా	0.26	ఉప్పాల వెంకట రమణయ్య / పోలయ్య	54	63	53	55	
54	65	65-1బి	0.1	పట్టా	0.1	గుడిపల్లి పోలయ్య / వెంకయ్య	56	63	69	53	
55	66	65-1బి	0.12	పట్టా	0.12	గుడిపల్లి పోలయ్య / వెంకయ్య	52	65	69	53	
56	67	65-1ఎ	0.11	పట్టా	0.11	గుడిపల్లిపోతయ్య / అంకయ్య	51	66	68	52	
57	68	65-2	0.31	పట్టా	0.31	గుడిపల్లి శీనయ్య / పోలయ్య	56	69	71	67	
58	69	65	0.22	పట్టా	0.22	ఉప్పాలయల్లయ్య / రామస్వామి	68	107	70	66	
59	70	67-2	0.23	పట్టా	0.23	ఉప్పాలతిరుపాలు /పుల్లయ్య	71	106	74	69	
60	71	65-2	0.3	పట్టా	0.3	ఉప్పాల ప్రభాకర్ / పోలయ్య	50	70	72	68	
61	72	65-2	0.33	పట్టా	0.33	గుడిపల్లి ఆదెమ్మ / పోలయ్య	50	70	73	71	
62	73	67-2	0.23	పట్టా	0.23	ఉప్పాలతిరుపాలు / పుల్లయ్య	48	74	78	72	
63	74	67-2	0.24	పట్టా	0.24	ఉప్పాలయల్లయ్య / రామస్వామి	73	75	77	72	
64	75	67-1	0.27	పట్టా	0.27	జమ్మున శేషయ్య / జాలయ్య	74	104	76	106	
65	76	67-1	0.28	పట్టా	0.28	జమ్మున శేషయ్య / జాలయ్య	77	104	79	75	
66	77	67-2	0.26	పట్టా	0.26	ఉప్పాలయల్లయ్య / రామస్వామి	78	76	79	74	
67	78	67-2	0.3	పట్టా	0.3	ఉప్పాలయల్లయ్య / రామస్వామి	48	77	79	73	
68	79	68-1,68-2	1.12	పట్టా	1.12	ఉప్పాల శ్రీనివాసులు / జాలరామయ్య	45	102	80	77	
69	80	75-1	0.35	పట్టా	0.35	గుడిపల్లి తిరుపతి / అంకయ్య	42	100	81	79	
70	81	75-1	0.72	పట్టా	0.72	జమ్మున వెంకమ్మ / సుబ్బరామయ్య	41	98	85	80	
71	82	77-1	0.08	పట్టా	0.08	ఉప్పాల పోలయ్య / వెంకయ్య	39	85	83	81	
72	83	77-2	0.1	పట్టా	0.1	ఉప్పాలపోలమ్మ / వెంకయ్య	39	85	84	82	
73	84	77-3	0.1	పట్టా	0.1	ఉప్పాల పోలయ్య / వెంకయ్య	39	85	87	83	
74	85	77-2	0.22	పట్టా	0.22	ఉప్పాలపోలమ్మ / వెంకయ్య	82	86	83	81	
75	86	77-2	0.16	పట్టా	0.16	ఉప్పాలయల్లయ్య / రామస్వామి	85	94	87	81	
76	87	77-2	0.16	పట్టా	0.16	గుడిపల్లిచెంచ / ఆదినారాయణ	84	92	91	86	
77	88	77-2	0.03	పట్టా	0.03	గుడిపల్లి చెన్నయ్య / పెద రాములు	84	91	39	87	
78	89	434-3	0.03	పట్టా	0.03	కోనంకి రవీంద్ర / యల్లయ్య	380	219	90	382	
79	90	434-1	0.09	పట్టా	0.09	చింతం క్రిష్ణయ్య / మునలయ్య	380	219	383	89	
80	91	77-2	0.14	పట్టా	0.14	ఉప్పాల పోలమ్మ/వెంకయ్య	88	92	218	87	
81	92	77-2	0.18	పట్టా	0.18	ఉప్పాల పోలమ్మ/వెంకయ్య	91	93	217	86	
82	93	78	0.2	పట్టా	0.2	జమ్మున రాములు / అంకయ్య	92	211	214	94	
83	94	78	0.1	పట్టా	0.1	దద్దాల వెంకటేశ్వర్లు / పోలయ్య	86	211	93	95	
84	95	77-2	0.07	పట్టా	0.07	ఉప్పాలపోలమ్మ/వెంకయ్య	86	120	94	96	
85	96	76-2	0.12	పట్టా	0.12	గుడిపల్లిఅంకయ్య / కేశవులు	81	120	95	97	
86	97	76-2,77-2	0.2	పట్టా	0.2	ఉప్పాల పొల్లమ్మ / వెంకయ్య, గుడిపల్లి వెంకయ్య / లక్ష్మయ్య	98	119	96	96	
87	98	76-3	0.24	పట్టా	0.24	ఉప్పాల రామయ్య / సుబ్బయ్య	81	97	96	100	
88	99	76-2,77-2	0.2	పట్టా	0.2	ఉప్పాల పోలమ్మ / వెంకయ్య, గుడిపల్లి వెంకయ్య / సోమయ్య	100	119	97	103	
89	100	76-3,77-3	0.15	పట్టా	0.15	ఉప్పాలపోలమ్మ / వెంకయ్య, కోనంకి అచ్చయ్య / సుబ్బయ్య	80	99	98	101	
90	101	76-1	0.14	పట్టా	0.14	ఉప్పాల వెంకట రమణయ్య / పోలయ్య	79	103	100	102	
91	102	76-1	0.21	పట్టా	0.21	జమ్ము వెంకమ్మ / వెంకయ్య	79	103	101	104	
92	103	76-1	0.35	పట్టా	0.35	ఉప్పాల పద్మావత / జాల రామయ్య	102	118	100	104	
93	104	67-1	0.72	పట్టా	0.72	జమ్మున శేషయ్య / జాలయ్య	76	116	103	106	
94	105	67-2	0.25	పట్టా	0.25	ఉప్పాలయల్లయ్య / రామస్వామి	106	116	104	107	
95	106	67-2	0.21	పట్టా	0.21	ఉప్పాలయల్లయ్య / రామస్వామి	70	105	104	69	
96	107	67-2	0.04	పట్టా	0.04	ఉప్పాలయల్లయ్య / రామస్వామి	69	116	106	115	
97	108	62	0.24	పట్టా	0.24	ఉప్పాలపోలమ్మ / వెంకయ్య	63	113	115	62	
98	109	62	0.16	పట్టా	0.16	ఉప్పాలపోలమ్మ / వెంకయ్య	108	112	113	110	
99	110	62-1	0.26	పట్టా	0.26	గుడిపల్లి రమణమ్మ / లేట్ సుబ్బా రావు	62	112	109	111	
100	111	62	0.26	పట్టా	0.26	గుడిపల్లి కేశవులు / పోలయ్య	61	112	110	133	
101	112	61,62	1.11	పట్టా	1.11	గుడిపల్లి శ్రీనివాసులు / పెదవెంకయ్య, గుడిపల్లి సుబ్బారావు /పోలయ్య	110	130	114	133	
102	113	62	0.28	పట్టా	0.28	గుడిపల్లి కేశవులు / పోలయ్య	108	112	115	109	
103	114	62	0.08	పట్టా	0.08	గుడిపల్లి సుబ్బారావు / పోలయ్య	113	116	115	112	
104	115	62	0.35	పట్టా	0.35	ఉప్పాలపోలమ్మ / వెంకయ్య	63	116	107	108	
105	116	61-1	1.1	పట్టా	1.1	గుడిపల్లి రమణమ్మ / లేట్ సుబ్బా రావు	107	127	117	112	
106	117	61	0.78	పట్టా	0.78	గుడిపల్లి శ్రీనివాసులు / పెదవెంకయ్య	107	126	118	112	
107	118	61	0.92	పట్టా	0.92	ఉప్పాల ప్రభాకర్/పోలయ్య	103	124	119	117	
108	119	61	0.42	పట్టా	0.42	గుడిపల్లి తిరుపతి/కేశవులు	99	121	120	118	
